




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY — నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 22 శనివారం | మార్చి2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 186

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur







# పుంజుకున్న రూపాయి



- రెండేళ్ల తర్వాత భారత ఆర్థిక వ్యవస్థకు గుడ్ న్యూస్
- పెరిగిన రూపాయి విలువ..డాలర్‌తో పోల్చుకుంటే రూ.85.98
- బ్లూమ్‌బెర్గ్ డేటా ప్రకారం 39 పైసలకు పెరిగిన రూపాయి
- వరుసగా 8రోజుల పాటు రూపాయి పెరుగుదల

2

**ముంబై-నవభూమిబ్యూరో**

దాదాపు రెండేళ్ల తర్వాత భారత ఆర్థిక వ్యవస్థకు ఉపశమనం కలిగించే వార్త వచ్చింది. ఈ క్రమంలోనే అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పెరిగింది. భారత ఆర్థిక వ్యవస్థకు గుడ్ న్యూస్ వచ్చిందని చెప్పవచ్చు. ఎందుకంటే గత రెండు సంవత్సరాల తర్వాత అమెరికన్ డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి తాజాగా బలపడింది. 2025 మార్చి నెలలో బ్లూమ్‌బెర్గ్ డేటా ప్రకారం, రూపాయి 86.37 వద్ద ముగిసిన తర్వాత, 39 పైసల పెరుగుదలతో 85.98 వద్ద ముగిసింది. వరుసగా ఎనిమిది రోజుల పాటు రూపాయి లాభపడుతూ, ఈ వారం ఉత్తమ స్థాయి లాభాలను నమోదు చేయడం విశేషం. జనవరి 2023 తర్వాత రూపాయి ఈ వారపు లాభాల్లో అత్యుత్తమంగా నమోదైంది. డాలర్ ఇండెక్స్ పతనం నేపథ్యంలో మార్చిలో ఇప్పటివరకు రూపాయి 1.78 శాతం పెరిగింది. అయితే, ఈ ఆర్థిక సంవత్సరం

# బెట్టింగ్ బాల?

- ◆ బెట్టింగ్ యాప్ వ్యవహారంలో టీడీపీ ఎమ్మెల్యే..?
- ◆ తాజాగా తెరపైకి ఎమ్మెల్యే బాలయ్య పేరు
- ◆ అన్‌స్టాపబుల్ షోకు హోస్ట్‌గా బాలకృష్ణ
- ◆ అన్ స్టాపబుల్ షోలో వచ్చిన ఓ బెట్టింగ్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుని రూ.80 లక్షలు పోగొట్టుకున్నానన్న నెల్లూరు వాసి
- ◆ ప్రభాస్ గెస్ట్‌గా వచ్చిన ఎపిసోడ్‌లో బెట్టింగ్ యాప్ ప్రమోషన్
- ◆ ప్రభాస్, గోపీచంద్‌కు ఇచ్చిన ప్రజెంటేషన్‌పై బెట్టింగ్ యాప్ పేరు
- ◆ బాలకృష్ణ హోస్ట్ మాత్రమే విచారణకు పిలిచే అవకాశం లేదు

2





**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

బెట్టింగ్స్ యాప్స్ వ్యవహారం సంచలనం సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ఈ బెట్టింగ్ యాప్స్ కారణంగా అనేక మంది అమాయకులు తమ ప్రాణాలు కోల్పోతున్నారు. దీని వల్ల యువత పూర్తిగా తప్పు దోవ పడుతున్నారు. ఈజీ మనీకి అలవాటు పడి నేరాలకు పాల్పడుతున్నారు. లేదంటే చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకుంటున్నారు. దీంతో తెలంగాణ పోలీసులు ఈ బెట్టింగ్స్ యాప్స్‌పై ప్రత్యేక దృష్టిని సారించారు. దీనిలో భాగంగానే బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లు, సెలబ్రిటీలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న 11 మంది తెలుగు సెలబ్రిటీలపై కేసులు నమోదు చేశారు. హర్షసాయి, పరేషాన్ బాయ్స్ ఇమ్రాన్ ఖాన్, టేస్టీ తేజ, కిరణ్ గౌడ్, విష్ణుప్రియ, యాంకర్ శ్యామల, రీతూ చౌదరి, బండారు షేషయాని సుప్రిత తదితరులపై పంజాగుట్ట పోలీసులు కేసులు నమోదు చేశారు. దీనిలో భాగంగానే విష్ణుప్రియ, రీతూ చౌదరి పోలీసుల ముందు విచారణకు

# ఎగుమతుల్లో టాప్ తెలంగాణ

- జిల్లాకో ఎక్స్ పోర్ట్ హబ్
- 2023-24లో ఐటీ ఎగుమతుల విలువ రూ. 2.68 లక్షల కోట్లు
- రాష్ట్ర ప్రభుత్వం రూ.1.16 లక్షల కోట్ల విలువైన పరికరాల ఎగుమతి
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ఐటీ సెక్టార్‌కు పెరిగిన ప్రాధాన్యత

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

ఏ రాష్ట్రంలోనైనా ఎగుమతులు అధికంగా ఉంటేనే రాష్ట్ర ఆదాయం మెరుగవుతుంది. ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఎగుమతుల్లో దూసుకెళ్తోంది. 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి అంచలంచెలుగా ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోంది. రాష్ట్ర ఐటీ వ్యవస్థ వృద్ధి పథంలో నడుస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఐటీ ఎగుమతుల విలువ రూ. 2.68 లక్షల కోట్లకు చేరింది. దీన్ని బట్టి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ఐటీ సెక్టార్‌కు ఎంత ప్రాధాన్యత ఉందో అర్థమవుతోంది. అంతేకాక అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.16 లక్షల కోట్ల విలువైన పరికరాలను ఎగుమతి చేయడంతో

# రాజ్యసభకు బీజేపీ అభ్యర్థి ఫైనల్

- ◆ మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి పేరు తెర మీదకు
- ◆ పార్టీలో బీసీ వాదం పెరగడంతో బీసీ అభ్యర్థి పేరు
- ◆ మళ్లీ జీవీఎల్ నరసింహారావు పేరు ఖరారయ్యే ఛాన్స్

2



**అమరావతి-నవభూమిబ్యూరో**

ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమిపై బీజేపీ పట్టు బిగిస్తోంది. భాగస్వామ్య పార్టీగా ఉంటూనే బలం పెంచుకోవటం పై వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక రాజ్యసభ.. ఒక ఎమ్మెల్సీ సీటు దక్కించుకున్న బీజేపీ.. ఇప్పుడు మరో రాజ్యసభ స్థానం పైన కన్నేసింది. వైసీపీలో కీలకంగా వ్యవహరించిన సాయిరెడ్డి రాజీనామా తో ఏపీ నుంచి రాజ్యసభ స్థానం ఖాళీ అయింది. ఈ సీటు కోసం టీడీపీ - బీజేపీ నుంచి ఆశావాహులు రేసులో ఉన్నారు. కాగా, ఈ సీటు ఎవరికి దక్కుతుందనేది దాదాపు స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. %ూణ% మారుతున్న సమీకరణాలు కూటమిలో ఆసక్తి కర లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. తాజాగా ఎమ్మెల్సీ సీట్ల ఖరారులోనూ బీజేపీ వ్యూహాత్మకంగా చివరి నిమిషంలో ఒక సీటు దక్కించుకుంది. రాజ్యసభ స్థానాల విషయంలో బీజేపీ కొత్త లెక్కలు తెర మీదకు తెస్తోంది. ఏపీలో కొద్ది నెలల క్రితం మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయితే.. తొలుత మూడు పార్టీలకు ఒక్కొక్కటి చొప్పున తీసుకోవాలని భావించినా.. చివరకు టీడీపీ నుంచి వచ్చిన అభ్యర్ధనతో పవన్ తన సోదరుడు సీటును త్యాగం చేసారు. ఫలితంగా టీడీపీ రెండు.. బీజేపీ కి ఒక సీటు దక్కాయి. ఇప్పుడు విజయ సాయిరెడ్డి రాజీనామాతో మరో రాజ్యసభ సీటు కూటమికి దక్కనుంది. అయితే, ఈ సీటు మూడు పార్టీల్లో ఎవరికి వారు తమకే అనే అంచనా తో ఉన్నారు. కానీ, సాయిరెడ్డి ఖాళీ చేసిన స్థానం బీజేపీకి దక్కనుంది. బీజేపీ కొత్త లెక్కలు ఇప్పటికే ఢిల్లీ బీజేపీ నాయకత్వం చంద్రబాబు, పవన్ కు స్పష్టం చేసి నట్లు సమాచారం. సామాజిక సమీకరణాల ఆధారంగా రాజ్యసభకు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి వస్తోంది. వైసీపీ నుంచి ముగ్గురు బీసీ రాజ్యసభ ఎంపీలు కూటమిలో చేరారు. తిరిగి మూడు సీట్లలో రెండు బీసీ వర్గాలకే కేటాయించారు. కొత్త అభ్యర్థి జూన్ 2028 వరకు ఎంపీగా కొనసాగే అవకాశం ఉంటుంది. సాయిరెడ్డి స్థానం రాయలసీమకు చెందిన రెడ్డి వర్గానికి కేటాయించాలని తొలుత భావించారు. ఈ క్రమంలో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి పేరు తెర మీదకు వచ్చింది. ఇప్పుడు అనూహ్యంగా బీజేపీ అధి నాయకత్వం మరో పేరు వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. బీజేపీ వాయిస్ జాతీయ స్థాయిలో బలంగా వినిపించే జీవీఎల్ నరసింహారావు

## మధ్యాహ్నం 12.30 వరకే
# ఒంటిపూట బడులు

- వేసవి తీవ్రత పెరుగుతుంతడటంతో పాఠశాలల టైమింగ్స్‌లో మార్పు
- ఏపీ,తెలంగాణ రాష్ట్రాల్లో 12:30 వరకు బడులు
- ఎస్సెస్సీ విద్యార్థులకు మాత్రం సాయంత్రం వరకు
- ఒడిశాలో అయితే ఉ.10:30కే బడులు బంద్

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

వేసవి తీవ్రత పెరుగుతోంది. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇప్పటికే ఒంటి పూట బడులు అమలు చేస్తున్నారు. పదో తరగతి పరీక్షలు పూర్తయ్యే వరకు ఒంటి పూట బడుల నిర్వహణలో పరీక్షా కేంద్రాలుగా ఉన్న పాఠశాలల్లో టైమింగ్స్‌లో మార్పు చేసారు.

## తెలంగాణ హైకోర్టుకు
# యాంకర్ శ్యామల

- ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని పిటిషన్
- బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేశారని పంజాగుట్ట పోలీసుస్టేషన్‌లో శ్యామలపై కేసు నమోదు

2




**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని కోరుతూ ప్రముఖ టెలివిజన్ యాంకర్, వైసీపీ నాయకు రాలు శ్యామల తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేశారని పంజాగుట్ట పోలీస్

# మార్కెట్ కళకళ

- సెన్సెక్స్, నిఫ్టీ దూకుడు! ఇన్వెస్టర్ల పండగ!!
- రూపాయి బలం పుంజుకోవడం,
- విదేశీ పెట్టుబడిదారులు అమ్మకాలు తగ్గించడం,
- మళ్లీ పుంజుకున్న సమాచార సాంకేతిక రంగం షేర్లు
- ఒక్కసారిగా మారిపోయిన మార్కెట్ సెంటిమెంట్

2



**ముంబై-నవభూమిబ్యూరో**

వరుసగా ఐదవ రోజు కూడా మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ , నిఫ్టీ సూచీలు రెండూ కూడా ఉత్సాహంగా ట్రేడింగ్ ముగించాయి. రూపాయి బలం పుంజుకోవడం, విదేశీ పెట్టుబడిదారులు అమ్మకాలు తగ్గించడం, ఇంకా సమాచార సాంకేతిక రంగం షేర్లు మళ్లీ పుంజుకోవడం వంటి కారణాల వల్ల మార్కెట్ సెంటిమెంట్ ఒక్కసారిగా మారిపోయింది. నిఫ్టీ 50 సూచీ అయితే ఏకంగా 23,400 మార్కును కూడా తాకింది! గత రెండు నెలల్లో ఈ స్థాయికి చేరుకోవడం ఇదే మొదటిసారి. గత వారం రోజులుగా భారతీయ స్టాక్ మార్కెట్లో కనిపిస్తున్న ఈ టర్న్‌అరౌండ్‌కు ప్రధాన కారణం విదేశీ ఇన్వెస్టర్ల సెంటిమెంట్ మారడమే. నెల రోజుల పాటు అమ్మకాలు చేసిన %ఖీ××%లు గత మూడు సెషన్లలో రెండు సార్లు కొనుగోలుదారులుగా మారారు. మార్కెట్‌లో కొనుగోళ్ల జోరు.. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 557.45 పాయింట్లు పెరిగి 76,905.51 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 159.75 పాయింట్లు లాభంతో 23,350.40 వద్ద ముగిసింది. మార్కెట్లో కొనుగోళ్ల జోరు స్పష్టంగా కనిపించింది. మొత్తం 2,684 స్టాక్‌లు లాభపడగా, 1,179 స్టాక్‌లు నష్టపోయాయి. 118 స్టాక్‌లలో మాత్రం ఎలాంటి మార్పు లేదు.

## కాంట్రాక్టుల్లో ముస్లింలకు
# 4% రిజర్వేషన్ బిల్లు ఆమోదం

- రిజర్వేషన్ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని బీజేపీ ఆందోళన
- బిల్లు ప్రతులను చింపి,స్పీకర్‌పైకి విసిరేసిన బీజేపీ సభ్యులు
- స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్లిన బీజేపీ ఎమ్మెల్యేలు
- 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలను 6నెలల సస్పెండ్ చేసిన స్పీకర్

2



**బెంగళూరు-నవభూమిబ్యూరో:** ప్రభుత్వ కాంట్రాక్టులతో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును కర్ణాటక ప్రభుత్వం శుక్రవారంనాడు ఆమోదించింది.

## పురందేశ్వరికీ ఢిల్లీలో
# కీలక పదవి?

- పార్టీ పదవా...మంత్రి పదవా..తేలని వ్యవహారం
- ఏపీ పార్టీ అధ్యక్ష పదవి నుంచి స్థాన చలనం
- కొత్త వారికి రాష్ట్ర అధ్యక్ష పదవి కట్టబెట్టే ఛాన్స్?

2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరికి స్థాన చలనం కలగనుందా? అంటే.. బీజేపీ వర్గాల నుంచి ఔననే సమాధానమే వస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న చర్చల్లో కేంద్రంలోని మంత్రివర్గంలోకి పురందేశ్వరికి అవకాశం

# చల్ల చల్లని కూల్!

- ఏపీలో పలు ప్రాంతాల్లో తేలిక పాటి వర్షాలు
- కోస్తా తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురుగాలులు
- వర్షాలు పడిన తర్వాత రెండు మూడు రోజుల్లో మళ్లీ ఎండలు
- తెలంగాణలో చాలా చోట్లా వడగండ్ల వానలు

2

**విశాఖపట్నం-నవభూమిబ్యూరో:** వేసవి కాలం ఇంకా ప్రారంభం కాలేదు. అప్పుడు ఎండలు దంచి కొడుతోన్నాయి. అలాంటి వేళ.. ఏపీ ప్రజలకు విశాఖపట్నంలోని తుఫాన్ హెచ్చరికల కేంద్రం కూల్ న్యూస్ చెప్పింది. ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రాంతాల్లో తేలకపాటి వర్షాలు కురుస్తాయని శుక్రవారం వెల్లడించింది. రేపు అంటే.. శనివారం ఈ వర్షాలు కురుస్తాయని వివరించింది. అయితే కోస్తా తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. మూడు రోజుల అనంతరం రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరగనున్నాయని పేర్కొంది. ఇప్పడే ఎండలు మండిపోతున్నాయి. వర్షాలు పడిన తర్వాత ఎండల మరింత తీవ్రం అవుతాయనే ఓ విధమైన ఆందోళన ఏపీ ప్రజల్లో వ్యక్తమవుతోంది.

మరోవైపు ఒడిశా మధ్య ప్రాంతాల నుంచి దక్షిణ విదర్భ వరకు దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఏర్పడిన ద్రోణి బలహీన పడింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో


# పోసానికి బెయిల్



**గుంటూరు-నవభూమిబ్యూరో:** వైసీపీ నేత, సినీ నటుడు పోసాని కృష్ణ మురళికి ఊరట లభించింది. పోసానికి గుంటూరు సీఐడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. చంద్రబాబు, పవన్, లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యల కేసులో పోసాని అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం గుంటూరు జిల్లా జైల్లో జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఈనెల 23 వరకు రిమాండ్ విధించారు. అలాగే ఈ కేసులో పోసానిని సీఐడీ అధికారులు ఒకరోజు పాటు కస్టడీలోకి తీసుకుని విచారించారు. కస్టడీ విచారణ అనంతరం కూడా మరోసారి కస్టడీకి తీసుకునేందుకు సీఐడీ అధికారులు ప్రయత్నించారు. అయితే ఈలోపే పోసానికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది.


గతంలో పోసానిపై రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు వైసీపీ నేత మూడు సార్లు అరెస్ట్ అయి రిమాండ్ విధించగా.. మూడు సార్లు కూడా ఆయనకు బెయిల్ లభించింది. జైలు నుంచి బయటకు వస్తారని అందరూ భావించినప్పటికీ అనూహ్యంగా సీఐడీ పీటీ వారెంట్ వేసి పోసానిని అదుపులోకి తీసుకుని గుంటూరు కోర్టులో హాజరుపర్చారు. అందులో భాగంగా గుంటూరు కోర్టు ఆయనకు ఈనెల 23 వరకు రిమాండ్ విధించింది. అంతే కాకుండా ఒకరోజు సీఐడీ కస్టడీకి కూడా కోర్టు అనుమతించింది.

ఇప్పుడు తాజాగా గుంటూరు సీఐడీ కోర్టు పోసానికి బెయిల్ మంజూరు చేసింది. అయితే రాష్ట్రంలో పోసానిపై ఇంకా అనేక చోట్ల కేసులు నమోదు అయిన నేపథ్యంలో ఏ జిల్లా నుంచి అయినా



## శ్యామలకు షాక్.. కోర్టు కీలక ఆదేశాలు..

హైదరాబాద్-నవభూమి: బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసు నేపథ్యంలో తెలంగాణ హైకోర్టులో యాంకర్ శ్యామలకు ఊరట లభించింది. శ్యామలను అరెస్ట్ చేయవద్దంటూ పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. అయితే నోటీసులు జారీ చేసి విచారణ కొనసాగించ వచ్చని పోలీసులను సూచించింది. సోమవారం నుంచి విచారణలో భాగంగా పోలీసుల ఎదుట హాజరు కావాలని.. వారికి సహకరించాలని శ్యామలను ఆదేశించింది.బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసులో యాంకర్ శ్యామలపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు కేసు నమోదు అయింది. ఈ కేసులో సుమారు 11 మందిపై కేసులు నమోదు అయితే..వారందరిని పోలీసులు విచారణకు పిలుస్తున్నారు. దీంతో శ్యామల సైతం విచారణకు హాజరుకావాల్సి ఉంది. కానీ ఈ విచారణకు యాంకర్ శ్యామల గైర్హాజరయ్యారు. ఈ నేపథ్యంలో యాంకర్ శ్యామల హైకోర్టును ఆశ్రయించారు. బెట్టింగ్ కేసులో తనపై నమోదైన %ఖీ×=%ను క్వాష్ చేయాలని శ్యామల ఆ పిటిషన్‌లో కోరారు. ఈ నేపథ్యంలో ఈ పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం విచారించింది. అనంతరం పైవిధంగా యాంకర్ శ్యామలకు తెలంగాణ హైకోర్టు కీలక సూచన చేసింది. మరోవైపు బెట్టింగ్ యాప్స్‌కు ప్రమోషన్ చేసిన చాలా మంది ప్రముఖులను పోలీసులు విచారణకు పిలుస్తున్న సంగతి తెలిసిందే. ఇంకోవైపు.. బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. బెట్టింగ్ యాప్ కేసులో ఆత్మహత్యకు పాల్పడిన కేసులపై పోలీసులు దృష్టి సారించారు. ఈ ఏడాదిలో 15 మంది బెట్టింగ్ ఊబిలో చిక్కుకుని ఆత్మహత్యలు చేసుకున్నట్లు గుర్తించారు. ఆ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 15 కేసులు నమోదయ్యాయి. దీంతో బెట్టింగ్‌లో చిక్కుకుని ఆత్మహత్యల కేసులను పోలీసులు వెలికితీస్తున్నారు. ఆత్మహత్యలకు కారణమైన బెట్టింగులపై ఆధారాలను సైతం పోలీసులు సేకరిస్తున్నారు.




## వాహనదారులకు అలర్ట్.. కొత్త ట్రాఫిక్ రూల్స్.. కచ్చితంగా తెలుసుకోండి..




హైదరాబాద్-నవభూమి: హైదరాబాద్‌లో వాహనాల సంఖ్య వేగంగా పెరుగుతోంది. దీంతో పాటు ట్రాఫిక్ సమస్యలు కూడా ఉత్పన్నం అవుతున్నాయి. ఎన్ని ఫ్లైవర్లు నిర్మించినా.. పూర్తిగా ట్రాఫిక్‌కు మాత్రం చెక్ పెట్టలేకపోతున్నారు. దీనికి కారణం.. పెరుగుతున్న జనాభాకు తోడు.. ప్రైవేట్ వాహనాలు కూడా విపరీతంగా కొనేస్తున్నారు. సిటీ బస్సులు, మెట్రో, ఎంఎంటీఎస్ రూపంలో ప్రజారవాణా అందుబాటులో ఉన్నప్పటికీ.. రద్దీ సమయాల్లో అవి కిక్కిరిసిపోతుండటం.. రోడ్లకు దూరంగా ఉండే కాలనీల నుంచి నడవాల్సి రావడం లాంటి కారణాలతో వ్యక్తిగత వాహనాలను వినియోగించే వారి సంఖ్య పెరుగుతోంది.దీంతో నగరంలో వాహనాలు పెరిగిపోవడమే కాదు.. వాయు కాలుష్యం కూడా అంతకంతకు పెరిగిపోతోంది. ఇలా వాహనాల సంఖ్య ప్రతి రోజూ పెరుగుతూ.. వాటి వల్ల కాలుష్యం కూడా అనేక రెట్లు అధికమైపోయింది. వృద్ధి చెందుతున్న కాలుష్యం నగర వాసులకు పెద్ద సమస్యగా మారింది. కాలుష్యం కారణంగా ఆరోగ్య సమస్యలు, వాతావరణ మార్పులు, జీవన ప్రమాణాలలో క్షీణత ఏర్పడుతున్నాయి. గడువు తీరిన వాహనాల వాడటం వల్ల కాలుష్యం తీవ్రత పెరుగుతోంది. పొల్యూషన్ సర్టిఫికెట్ లేకుండానే చాలా వాహనాలు రోడ్ల మీదకు వస్తున్నాయి.గడువు తీరిన వాహనాలు ఇంజిన్లు దెబ్బతిని అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అయినా సరే కొందరు వాహనదారులు వాటినే ఉపయోగిస్తున్నారు. పది సంవత్సరాలు గడువు తీరిన వాహనాలు.. వాటి ఇంజిన్లు పూర్తిగా దెబ్బతిని ఉంటాయి. ఈ వాహనాలు ఎక్కువగా కర్బన్ ఉద్గారాలను విడుదల చేస్తాయి. ఈ సమస్యపై దృష్టి పెట్టిన రవాణా శాఖ.. కఠినమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. ఈ సమస్యని పరిష్కరించడానికి రవాణా శాఖ ప్రస్తుతం కొత్త ఆధునిక సాంకేతికతను వినియోగించనుంది. తెలంగాణ పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌తో కలిసి.. రియల్ టైమ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. ఈ వ్యవస్థ ద్వారా.. నగరంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు వాహనాల నంబర్ ప్లేట్లను పరిశీలిస్తాయి. వాటి పీయూసీ సర్టిఫికెట్ స్థితిని ధ్రువీకరిస్తాయి. పీయూసీ సర్టిఫికెట్ లేని వాహనాలను గుర్తించి.. ముందుగా యజమానులకు అలర్ట్ సందేశాలు పంపుతాయి. తరువాత.. ఈ-చలాన్లు జారీ చేస్తాయి.పొల్యూషన్ నియంత్రణపై దృష్టి పెట్టిన ఈ చర్యలు.. కాలుష్యాన్ని నియంత్రించడంలో సహకరించనుంది. ఈ విధానం.. ట్రాఫిక్ ఉల్లంఘనల డిజిటల్ చలానా విధానం తరహాలో పనిచేస్తుంది. ప్రస్తుతం.. నగరంలో వెహికల్ పొల్యూషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా.. పీయూసీ సర్టిఫికెట్లు ఆన్‌లైన్‌లో రీ జనరేట్ చేయబడతాయి. ఈ విధానంలో.. ఈ-చలాన్లు త్వరలోనే ఆన్‌లైన్ ద్వారా వాహనదారులకు చేరుతాయి. ప్రతి వాహనం చరిత్ర ఆధారంగా.. చలాన్ల సంఖ్య పెరిగితే.. దానికి సంబంధించిన యజమాని మరింత జవాబుదారీ తీసుకోవాల్సి ఉంటుంది.ప్రత్యేకంగా.. పర్యావరణ రక్షణ కోసం కఠిన చర్యలు తీసుకోవడం చాలా అవసరం. ఈ పరిష్కారం ద్వారా నగరంలో కాలుష్యాన్ని నియంత్రించడంలో నూతన మార్గాలు ఏర్పడతాయి. నగరంలో ప్రజల ఆరోగ్య రక్షణకు.. వాతావరణ పరిస్థితుల పునరుద్ధరణకు ఇది ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ విధానం ద్వారా భవిష్యత్తులో కాలుష్యానికి సంబంధించిన సమస్యలు మరింత తగ్గిపోతాయని ఆశించవచ్చు. పర్యావరణ పరిరక్షణపై ప్రజలలో అవగాహన పెరిగితే.. భాగ్యనగరం ఒక పర్యావరణ అనుకూల నగరంగా మారవచ్చు.

## జాగ్రత్త.. చెత్త వేశారంటే ఈ చలాన్ కట్టాల్సిందే.. ఎలా అంటే..


హైదరాబాద్-నవభూమి: హైదరాబాద్‌లో చెత్త సమస్యకు జీహెచ్ఎంసీ ఈ-చలాన్ విధానం ప్రవేశపెట్టింది. ఇది బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడాన్ని నియంత్రించడమే కాకుండా.. వ్యర్థాల ఇబ్బందుల నుంచి కూడా ఉపశమనం కల్పించింది. అధికారులకు డిజిటల్ రూపంలో పెనాల్టీల వినియోగం ద్వారా ఆదాయ వివరాల్లో కచ్చితత్వం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. కొత్త సాంకేతికతతో ఈ చెత్త విధానానికి పరిష్కార మార్గాలను అధికారులు చూపెడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో చెత్త సమస్య అనేది ఒక పెద్ద సమస్యగా మారింది. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంలో గత కొన్ని సంవత్సరాలుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా.. చెత్త నివారణ మాత్రం విఫలం అవుతూ వస్తోంది. అయితే జీహెచ్ఎంసీ కొన్ని కొత్త మార్గాలను తీసుకువచ్చింది. అందులో 'ఈ-చలాన్' విధానం ఒక కొత్త పరిష్కారంగా తీసుకున్నారు. ఈ విధానం ద్వారా.. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేసే వారి భరతం పడుతున్నారు. వారిని సులభంగా గుర్తించడమే కాకుండా.. తగిన జరిమానాలు కూడా విధిస్తున్నారు. ఈ విధానంలో జీహెచ్ఎంసీ ఖజానాకు మరింత ఆదాయం వచ్చేలా జాగ్రత్తలు తీసుకున్నారు అధికారులు. చెత్త వేయడం వంటి అలవాట్లను మాన్పించేస్తున్నారు. ప్రస్తుతం జీహెచ్ఎంసీ అధికారులు మూడు రకాల పెనాల్టీలు విధిస్తున్నారు. దీని కోసం వారు ప్రత్యేక "యాప్"ను అందుబాటులోకి తీసుకువచ్చారు. జీహెచ్ఎంసీ అధికారులు వీటిలోనే సమగ్ర సమాచారాన్ని నిక్షిప్తం చేస్తున్నారు.యాప్ ఎలా పనిచేస్తుందంటే..బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసిన వారెవరో గుర్తించేందుకు ఆయా ప్రాంతాల్లోని సాంకేతికతను జోడించారు. మొదట దుకాణాల ముందు చెత్త వేయానికి ప్రత్యేకంగా చెత్త డబ్బాలను ఏర్పాటు చేయని వారిని గుర్తించి వారికి ఈ చలాన్లు వేస్తున్నారు. వీటితో పాటు.. ఎక్కడపితే అక్కడ నిర్మాణ, కూల్చివేతల వ్యర్థాలు వేసినట్లు గుర్తించిన వారికి కూడా ఈ%-%చలాన్లు విధిస్తున్నారు. గతంలో పెనాల్టీలు విధించేవారు. దీంతో చాలా వరకు ఎంత పెనాల్టీ విధించారు.. ఎంత రశీదు ఇచ్చారు.. ఆ సొమ్మును జీహెచ్ఎంసీకి చెల్లించారా లేదా అనేది తెలిసేది కాదు. కానీ ప్రస్తుతం మొత్తం డిజిటల్ రూపంలోనే చెల్లించాల్సి ఉండటంతో పెనాల్టీల సొమ్ము పక్కదారి పట్టకుండా జీహెచ్ఎంసీ అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. యాప్‌లోనే ఉన్నత అధికారులు సైతం పెనాల్టీ వివరాలను చూసుకోవడానికి అవకాశం ఉంటుందని శానిటేషన్ అడిషనల్ కమిషనర్ సీఎన్ రఘుప్రసాద్ తెలిపారు.%ఈ విధానంలో కొంతమంది వ్యాపారులు తమ దుకాణాల ముందు చెత్త డబ్బాలను ఉంచుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. మునుపటి కాలంలో ఈ విధానం అమలు చేయడం చాలా కష్టంగా ఉండేది. కానీ ఇప్పుడు అతి తక్కువ సమయం లోనే.. వీలైనంత వరకు అన్ని రకాల ఉల్లంఘనలు గుర్తించడం ప్రారంభమైంది. గత వారం రోజులలో.. జీహెచ్ఎంసీ దుకాణాల ముందు చెత్త డబ్బాలు ఉంచని వ్యాపారులకు పెనాల్టీలు విధించింది. ఈ విధంగా 189 మంది వ్యాపారులకు మొత్తం రూ. 4,10,300 పెనాల్టీ విధించబడింది. ఇందులో మంగళవారం 19 మందికి రూ. 55,400 పెనాల్టీ విధించబడింది. యూసుఫ్‌గూడ సర్కిల్‌లో అత్యధికంగా 33 మందికి రూ. 1,36,000 పెనాల్టీ విధించారు.

## తెలంగాణలో భారీ వర్షాలు.. ఆ జిల్లాల్లో వడగండ్లు



హైదరాబాద్-నవభూమి:తెలంగాణలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. భగభగ మండే సూర్యుడు ఒక్కసారిగా చల్లబడిపోయాయి. మధ్యాహ్నం వరకూ నిప్పుల వర్షం కురిస్తే.. ఉన్నట్టుండి నిప్పులు కాస్త వడగండ్లలా మారి కురిశాయి. వాతావరణ శాఖ ముందు నుంచి హెచ్చరిస్తున్నట్టుగానే.. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఈరోజు (మార్చి 21న) ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. కొన్ని ప్రాంతాల్లో వండగండ్లు కూడా పడ్డాయి. ముఖ్యంగా.. అధిక ఉష్ణోగ్రతలు నమోదైన ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలోనే ఈ అకాల వర్షాలు కురవటం గమనార్హం. ఈ రెండు ఉమ్మడి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగండ్లు కురిశాయి.మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల్లో వడగండ్లు కురిశాయి. ధర్మపురి మండలంలో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసింది నేరెళ్ల, తుమ్మేనాల, ధర్మపురి, తిమ్మాపూర్‌తో పాటు పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలంలోనూ భారీ వర్షం కురిసింది. గత కొన్ని రోజులుగా వాతావరణ శాఖ, వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నట్టుగానే వడగండ్ల వాన ఎంట్రీ ఇచ్చింది. అయితే.. ఈ వర్షంతో సామాన్యులకు ఎండ నుంచి, ఉక్కపోత నుంచి కాస్త ఉపశమనం దొరికనప్పటికీ.. రైతులకు మాత్రం తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉంది.
చాలా ప్రాంతాల్లో పంటలు పొట్ట పగిలే దశలో, మరికొన్ని చోట్ల కోతకు వచ్చే దశలో ఉండగా.. ఉన్నట్టుండి ఈ వడగండ్లు కురవటం వల్ల చేతికొచ్చే పంట నేలపాలయ్యే పరిస్థితి ఉంటుంది. మరోవైపు.. ఈ అకాల వర్షాలతో కోతకొచ్చిన మామిడి తోటలు, పిందె దశలో ఉన్న మామిడి తోటలు తీవ్ర స్థాయిలో దెబ్బతినే అవకాశం ఉంది. మరి ఈ వడగండ్లతో ఆయా ప్రాంతాల్లో ఎలాంటి నష్టం వాటిల్లిందన్నది తెలియాల్సి ఉంది.ఇదిలా ఉంటే.. మరో రెండు రోజుల పాటు రాష్ట్రంలో ఇదే పరిస్థితి ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు చెప్తున్నారు. రానున్న 2 రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా వడగండ్ల వానలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆదిలాబాద్, కుమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వడగండ్లు కురిసే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు వాతావారణ శాఖ అధికారులు

## మా జిల్లాలో అబ్బాయిలకు పిల్లనిచ్చే పరిస్థితి లేదు: స్పీకర్



హైదరాబాద్- నవభూమి: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చట్లేదంటూ ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తుంటే.. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్లే ఈ పరిస్థితి వచ్చిందంటూ ప్రభుత్వ పక్షం ఆరోపిస్తోంది. ఈ క్రమంలో.. అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా సాగుతున్నాయి. ఈ క్రమంలో.. స్పీకర్ గడ్డం ప్రసాద్ ఓ కొత్త సమస్యను తెరపైకి తీసుకొచ్చారు. తమ జిల్లాల్లో అబ్బాయిలకు పిల్లనిచ్చే పరిస్థితి లేదంటూ వ్యాఖ్యానించారు. స్పీకర్ చెప్పిన సమస్యతో అప్పటివరకు హాట్ హాట్‌గా సాగిన సమావేశాల్లో ఒక్కసారిగా నవ్వులు పూశాయి. మరి ఇంతకూ స్పీకర్ జిల్లాల్లో అబ్బాయిలకు ఎందకు పిల్లనివ్వట్లేదంటే..!అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేసిన రోడ్ల నిర్మాణంపై చర్చ నడిచింది. ఈ క్రమంలో మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. బీఆర్ఎస్ హయాంలో రహదారులు దారుణంగా ఉన్నాయని విమర్శలు చేశారు. హరీశ్ రావు మంచి నాయకుడని ప్రస్తావించిన కోమటిరెడ్డి.. ఆయన కూడా ఇంతలా అబద్ధాలు ఆడటం బాగలేదన్నారు. ఎన్నికల ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం.. ఔటర్ రింగ్ రోడ్డును అప్పనంగా అమ్మేసిందని ఆరోపించారు. ఓఆర్ఆర్ విలువ లక్ష కోట్లకు పైనే ఉంటుందని.. కానీ కమీషన్లకు కక్కుర్తి పడి కేవలం రూ.7,300 కోట్లకే కట్టబెట్టారని ఆరోపించారు.ఈ సందర్భంగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కలుగజేసుకుని.. తమ వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక అబ్బాయిలకు పిల్లనిచ్చే పరిస్థితి కూడా లేదని చెప్పుకొచ్చారు.

## కాంట్రాక్టుల్లో ముస్లింలకు 4% రిజర్వేషన్

(1వపేజీ తరువాయి)అధికార-ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం, ఉద్రిక్తతల మధ్య ప్రభుత్వం ఈ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించిన బీజేపీ ఎమ్మెల్యేలు బిల్లు ప్రతులను చించేసి స్పీకర్‌పై విసిరారు. బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, చట్టబద్ధంగానే దీన్ని ఎదుర్కొంటామని హెచ్చరించారు.తొలుత ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును రాష్ట్ర న్యాయ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ సభలో ప్రవేశపెట్టారు. దీనిపై బీజేపీ ఎమ్మెల్యేలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ స్పీకర్ పోడియం వైపు దుసుకెళ్లారు. బిల్లు ప్రతులను చించి స్పీకర్ యూటీ ఖడెర్ సీటుపైకి విసిరారు. దీంతీ స్పీకర్ తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించిన 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలను ఆరు నెలల పాటు సస్పెండ్ చేశారు.

# బెట్టింగ్ బాల?

(1వపేజీ తరువాయి) హాజరయ్యారు.రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రకాష్ రాజ్, హీరోయిన్ ప్రణీత, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల, సిరి హన్మంతు, శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, వాసంతి కృష్ణన్, శోభా షెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పాండు మొదలగు సినీ సెలబ్రిటీలపై కూడా పోలీసులు కేసులు నమోదు చేసినట్టు తెలుస్తోంది. తాజాగా ఈ లిస్ట్‌లో టీడీపీ ఎమ్మెల్యే , టాలీవుడ్ సీనియర్ హీరో బాలకృష్ణ పేరు కూడా తెర మీదకు వచ్చింది. అన్‌స్టాపబుల్ షోకు బాలకృష్ణ హోస్ట్‌గా చేస్తున్నారనే సంగతి అందరికి తెలిసిందే. బాలకృష్ణ హోస్టింగ్ స్టైల్, మాటలు జనాలకు విపరీతంగా ఆకట్టుకున్నాయి. బాలకృష్ణ ఏ ముహూర్తానా అన్‌స్టాపబుల్ మొదలుపెట్టారో కానీ, ఆయనకున్న క్రేజ్ మొత్తం ఒక్కసారిగా మారిపోయింది. స్టార్ హీరోలకు సాధ్యం కాని విధంగా ఈ షోను ముందుకు నడిపిస్తున్నారాయన. ఇంకా చెప్పాలంటే ఆయన్ను వ్యతిరేకించే వారు కూడా ఈ షో చూసిన తర్వాత బాలయ్యపై తమ అభిప్రాయాన్ని మార్చుకున్నారు. అయితే ఇప్పుడు ఈ షో కారణంగా బాలకృష్ణ బెట్టింగ్ యాప్ వివాదంలో ఇరుకున్నారనే మాటలు వినిపిస్తున్నాయి. అన్ స్టాపబుల్ షోలో వచ్చిన ఓ బెట్టింగ్ యాప్‌ను చూసి దాన్ని డౌన్ లోడ్ చేసుకుని రూ.80 లక్షలు పోగొట్టుకున్నానని నెల్లూరుకు రాంబాబు అనే వ్యక్తి మీడియా ముందుకొచ్చాడు.ఈ షోలో బెట్టింగ్ యాప్ ప్రమోషన్ నిజమే అని నిరూపించేందుకు ప్రభాస్ గెస్ట్‌గా వచ్చిన ఎపిసోడ్‌లో బెట్టింగ్ యాప్‌ను ప్రమోషన్ చేశారని ఇది నిజమే అనడానికి ప్రభాస్, గోపీచంద్ కు బాలయ్య ఇచ్చిన ప్రజెంటేషన్‌పై ఫన్ 88 బెట్టింగ్ యాప్ పేరు ఉందని నెటిజన్లు అందుకు సంబంధించిన ఫొటోలను వైరల్ చేస్తున్నారు. అయితే బాలకృష్ణ ఈ షోకు కేవలం హోస్ట్ మాత్రమే. దీంతో ఆయన్ను విచారణకు పిలిచే అవకాశం లేదని తెలుస్తోంది. షో నిర్వాహుకులపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

# పురందేశ్వరికీ ఢిల్లీలో కీలక పదవి?

(1వపేజీ తరువాయి)కల్పించనున్నట్టు సమాచారం. ప్రస్తుతం మోడీ మంత్రి వర్గంలో కమ్మలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న చర్చ గత కొన్నాళ్లుగా ఉంది. తద్వారా.. ఆసామాజిక వర్గాన్ని ఆకర్షించాలన్నది కమల నాథుల ప్రయత్నంగా ఉంది. ఈ నేపథ్యంలోనే పురందేశ్వరికి ఢిల్లీలో పదవి ఖాయమన్నది రాష్ట్ర పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. దీంతో ప్రస్తుతం ఆమె చూస్తున్న ఏపీ బీజేపీ చీఫ్ పదవి ఖాళీ కానుంది. వాస్తవానికి రెండేళ్లపైగానే పురందేశ్వరి ఈ పదవిలో ఉన్నారు. నిబంధనల మేరకు.. ఇప్పుడు ఆ పదవిని మార్చే దిశగా అడుగులు పడుతు న్నాయి. దీంతో ఏపీ చీఫ్ పదవి కోసం సామాజిక వర్గాల వారీగా నాయకులు కర్చీఫ్‌లు వేసేందుకు రెడీ అవుతున్నారు. ఇప్పటికి వరకు ప్రాతినిధ్యం వహించిన కోస్తా జిల్లాల నుంచి కాకుండా.. రాయలసీమ లేక ఉత్తరాంధ్ర నాయకులకు అవకాశం ఇవ్వాలని పార్టీలో బలంగా వినిపిస్తున్న డిమాండ్. ఇదేసమయంలో సామాజిక వర్గాల వారీగా కూడా బలమైన కసరత్తే జరుగుతోంది. రాయలసీమలో బలిజ సామాజిక వర్గం నుంచి కోలా ఆనంద్, రెడ్డి సామాజిక వర్గం నుంచి చదిపిరాళ్ళ ఆదినారాయణ రెడ్డి(జమ్మలమడుగు ఎమ్మెల్యే)లు బలంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే సమయంలో ఉత్తరాంధ్ర బీసీ నేత, మాజీ ఎమ్మెల్సీ మాధవ్ పేరుకూడా పరిశీలనలో ఉన్నట్టు పార్టీ అంతర్గత సమాచారం. ఇవన్నీ కాదని... ఆర్థిక పరిపుష్టి ఉన్న విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే కమ్మ వర్గానికి చెందిన సుజనా చౌదరి, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ లలో ఒకరికి ఈసారి అవకాశం రావచ్చని మరో వాదన కూడా హల్చల్ చేస్తోంది. మరోవైపు.. ఆర్ ఎస్ ఎస్ నేపథ్యం ఉండడంతోపాటు రాష్ట్ర, కేంద్ర స్థాయి బీజేపీలో అత్యంత ప్రభావశీలి అయిన సోము వీర్రాజు కూడా.. తన ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గతంలో ఈయన ఒకసారి ఏపీ బీజేపీకి చీఫ్‌గా వ్యవహరించిన విషయం తెలిసిందే.

# మధ్యాహ్నం 12.30 వరకే ఒంటిపూట బడులు

(1వపేజీ తరువాయి)యితే, వేడి పెరుగుతున్న వేళ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా సమయాల్లోనూ మార్పుల అవసరనే సూచనలు అందుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఒంటి పూట బడుల పైన కీలక నిర్ణయాలు వెలువడుతున్నాయి. ఒంటి పూట బడులు పెరుగుతున్న ఉష్ణోగ్రతల వేళ ఒడిశా ప్రభుత్వం తాజాగా ఒంటి పూట బడుల వేళల్లో మార్పులు చేసింది. ఒకటో తరగతి నుంచి 12 తరగతుల వరకు స్కూళ్లు ఇక నుంచి ఉదయం 6.30 నుంచి 10.30 వరకు మాత్రమే ఉంటాయని వెల్లడించింది. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. వేసవి ముగిసేవరకు ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది. అదే విధంగా వేసవి తీవ్రత వేళ విద్యార్థులకు నీరు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని ఆదేశించింది. ఇక, ఇటు తెలుగు రాష్ట్రాల్లోనూ ఒంటి పూట బడులు ఇప్పటికే అన్ని స్కూళ్లల్లోనూ అమలు చేస్తున్నారు. మారిన వేళలు ఏపీలో ఒంటిపూట బడుల్లో తాజాగా స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. తొలుత పదో తరగతి పరీక్షా కేంద్రాల్లో 1.15 గంటలకే పాఠశాలలు ప్రారంభమయ్యేవి. మిగిలిన స్కూళ్లకు ఉదయం 7:45 గంటల నుంచి 12:30 గంటల వరకు విద్యాసంస్థలు పని చేసాయి. అయితే, తాజాగా చేసి న మార్పులతో పదోతరగతి పరీక్ష కేంద్రాలున్న బడుల్లో మధ్యాహ్నం 1:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగనున్నాయి. మరోవైపు తెలంగాణలో ఈనెల 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభమయ్యాయి. పెరుగుతున్న ఎండలతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ విద్యా సంవత్సరం ముగిసే వరకు ఒంటిపూట బడులు కొనసాగుతా యని అధికారులు వెల్లడించారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పాఠశాలలు పని చేయనున్నాయి. అయితే, పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో ఒంటి గంట నుంచి సాయంత్రం 5 వరకు తరగతులు జరగనున్నట్లు అధికారులు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 12.30 గంటలకు మధ్యాహ్న భోజనం అందించి విద్యార్థులను ఇంటికి పంపనున్నట్లు వెల్లడించారు. ఇక, వేసవి తీవ్రత ఎక్కువగా ఉండటంతో.. మధ్నాహ్న వేళ ఇంటికి వెళ్లే సమయంలో విద్యార్థుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## రాజ్యసభకు బీజేపీ అభ్యర్థి ఫైనల్

(1వపేజీ తరువాయి)పేరు ఫైనల్ అవుతుందని ప్రచారం సాగుతోంది. బీజేపీ అభ్యర్థిగా..! జీవీఎల్ నరసింహారావు గతంలో యూపీ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. 2024 ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా విశాఖ నుంచి పోటీ చేసేందుకు చివరి వరకు ప్రయత్నించారు. కాగా, టీడీపీ విశాఖ సీటు ఇవ్వటానికి నిరాకరించింది. ఫలితంగా అనకాపల్లి సీటు దక్కగా.. అక్కడ నుంచి సీఎం రమేశ్ పోటీ చేసి గెలుపొందారు. ఇప్పుడు జీవీఎల్ కు రాజ్యసభ సీటు ఇవ్వాలని పార్టీ అధి నాయకత్వం భావిస్తున్నట్లు ఢిల్లీ బీజేపీ ముఖ్య నేతల సమాచారం. కిరణ్ కుమార్ రెడ్డి ఈ పదవి కోసం ఇప్పటికే సీఎం చంద్రబాబుతో పాటుగా బీజేపీ ముఖ్య నేతలతోనూ సంప్రదింపులు చేసారు. కాగా, ఈ సీటు బీజేపీకే వెళ్లుందని టీడీపీ నేతలు సైతం చెబుతున్నారు. ఇక.. జీవీఎల్ తో పాటుగా మరో ఇద్దరు నేతలు సైతం రాజ్యసభ కోసం పోటీ పడుతున్నారు. దీంతో.. చివరి నిమిషంలో అనూహ్య మార్పులు జరిగితే మినహా.. ఈ సీటు బీజేపీకి దక్కటం ఖాయంగా కనిపిస్తోంది.

## చల్ల చల్లని కూల్!

(1వపేజీ తరువాయి)రాగల మూడు రోజుల్లో వాతావరణం మారనుంది. ఉత్తర కోస్తాలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది.ఇక దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. అలాగే రాయలసీమలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముందని తుఫాన్ హెచ్చరికల కేంద్రం వెల్లడించింది.ఇంకోవైపు తెలంగాణలో సైతం వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. మార్చి 21 నుంచి 23వ తేదీ వరకు మూడు రోజుల పాటు హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాని సూచించింది. ఇక వర్షాల కారణంగా.. వేడి తీవ్రతే కాదు.. వడగాలులు సైతం తగ్గుతాయి. దీంతో రెండు రోజుల పాటు ప్రజలకు వడగాలుల నుంచి ఉపశమనం పొందనున్నారు.

## మార్కెట్ కళకళ

(1వపేజీ తరువాయి)ఇక వారం మొత్తం చూసుకుంటే, నిఫ్టీ 50, సెన్సెక్స్ రెండూ కూడా 4 శాతానికి పైగా పెరిగాయి. గత నాలుగేళ్లలో ఇదే అత్యుత్తమ వారం అని విశ్లేషకులు వెల్లడించారు. లాభపడ్డ %c% నష్టపోయిన స్టాక్స్ ఇవే! సెక్టార్ల వారీగా చూస్తే, 13 ప్రధాన రంగాల సూచీలలో 11 లాభాల్లో ముగిశాయి. నిఫ్టీలో ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఎన్‌టీపీసీ, ఓఎన్‌జీసీ, బజాజ్ ఫైనాన్స్ , బీపీసీఎల్ వంటి స్టాక్‌లు టాప్ గెయినర్లుగా నిలిచాయి. ఒక్కో స్టాక్ దాదాపు 3 శాతం వరకు పెరిగింది. మరోవైపు ఎంఎమ్, విప్రో, హిందాల్కో ,ఇన్ఫోసిస్ స్టాక్‌లు 1-2 శాతం వరకు పడిపోయి నష్టపోయిన స్టాక్‌లుగా నిలిచాయి. ఒక్కసారిగా పసిడి ధరలు పతనం.. కొనుగోలుదారుల్లో ఆనందం! మార్కెట్ జోష్‌కు రూపాయి విలువ వరుసగా ఎనిమిదవ సెషన్‌లో కూడా పెరగడం సానుకూల సెంటిమెంట్‌ను మరింత పెంచింది. ఇది ఈక్విటీ మార్కెట్లోకి పెట్టుబడులు పెరగడానికి దోహదపడింది. అంతేకాకుండా, మార్కెట్ పడిపోయిన తర్వాత లార్జ్-క్యాప్ స్టాక్‌ల వాల్యుయేషన్లు ఆకర్షణీయంగా ఉండటం కూడా ఇన్వెస్టర్లను ఆకర్షించింది. ప్రస్తుతం మనం చూస్తున్నది ఒక తాత్కాలిక ర్యాలీ మాత్రమే. ఇది 23,300-23,500 స్థాయిల వరకు కొనసాగవచ్చు మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## పోసానికి బెయిల్

(1వపేజీ తరువాయి)పోలీసులు వచ్చి పీటీ వారెంట్‌తో పోసానిని మరోసారి అదుపులోకి తీసుకుంటారా లేక బెయిల్‌పై విడుదల అవుతారా అనేది దానిపై ఉత్కంఠ నెలకొంది. రేపు (శనివారం) ఉదయం పోసాని విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## పుంజుకున్న రూపాయి

(1వపేజీ తరువాయి)పరంగా చూస్తే మాత్రం, రూపాయి విలువ 2.8 శాతం తగ్గింది.
దేశీయ ఈక్విటీ మార్కెట్లో ఈ వారంలో (విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల) నికర కొనుగోళ్లు పెరగడం కూడా ఓ కారణమని నిపుణులు చెబుతున్నారు. దీంతోపాటు ఫెడ్ రేట్ల విషయంలో కూడా ఎలాంటి పెరుగుదల లేకపోవడం, డాలర్ తగ్గడంతో రూపాయి విలువ పెరిగింది. భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ముడి చమురు ధరలు కూడా రెండో రోజు వరుసగా పెరిగాయి.
డబ్ల్యూటీఐ ముడి చమురు ధర 0.19 శాతం పెరిగి 67.94 డాలర్ల వద్ద నమోదైంది. ఈ సమయంలో ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, స్థిరమైన ఇన్‌ఫ్లోల కారణంగా రూపాయి బలపడింది. డాలర్ బలహీనత నేపథ్యంలో మార్కెట్ లో రూపాయి మదుపరులకు ఆశాజనకమైన పరిణామాలను అందించింది. ఈ క్రమంలో రూపాయి వచ్చే కొన్ని వారాలలో 86.00-86.80 శ్రేణి మధ్య ట్రేడవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ఎగుమతుల్లో టాప్ తెలంగాణ

(1వపేజీ తరువాయి)ప్రపంచ మార్కెట్లో తెలంగాణ సుస్థిర స్థానం ఏర్పరుచుకుంది.
**జిల్లాకో ఎక్స్ పోర్ట్ హబ్..**ఎగుమతులను కొనసాగించి ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ సర్కార్ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో ప్రతి జిల్లాలో ఎక్స్ పోర్ట్ హబ్ ఏర్పాటు చేసి.. స్థానికంగా లభ్యమయ్యే ఉత్పత్తులను ఎగుమతి చేయాలని ప్రణాళికలు రచిస్తోంది. ఈ విధానం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని భావిస్తోంది. అంతేకాక ఆర్థిక ప్రగతిలో గ్రామీణ ప్రాంతాలూ బలోపేతం అవుతాయని ఆశిస్తోంది.

## తెలంగాణ హైకోర్టుకు యాంకర్

(1వపేజీ తరువాయి)స్టేషన్‌లో యాంకర్ శ్యామలపై కేసు నమోదైన విషయం తెలిసిందే. హైకోర్టు ఆమె పిటిషన్ పై విచారణ జరపనుంది. గేమింగ్, ఐటీ చట్టాలను ఉల్లంఘించే బెట్టింగ్ యాప్ లను ప్రోత్సహించినందుకు పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు ఇచేసిన 11 మంది ప్రముఖులలో శ్యామల కూడా ఉన్నారు. నే ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ కు శ్యామల ప్రమోషన్ చేసినట్లు తెలిసింది. విజయ్ దేవరకొండ, రానా మాట ఇదే ఈ కేసులో ఉన్నవారి టీవీ యాంకర్ విష్ణుప్రియ, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ రీతూ చౌదరిలను గురువారం పంజాగుట్ట పోలీసులు సుదీర్ఘంగా విచారించిన సంగతి తెలిసిందే. భారతీయ న్యాయ సంహిత, తెలంగాణ రాష్ట్ర గేమింగ్ చట్టం, ఐటీ చట్టం కింద సెక్షన్లను ఉదహరించిన ఎఫ్ఐఆర్.. వినియోగదారులలో ఆర్థిక ఇబ్బందులకు దారితీసే జూదం కార్యకలాపాలను ఈ వ్యక్తులు ప్రోత్సహిస్తున్నారని ఆరోపించింది. బెట్టింగ్ యాప్ ప్రమోషన్లకు సంబంధించి మనీలాండరింగ్ కోణాలను అన్వేషిస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తులోకి ప్రవేశించింది.



## త్రిపురలో భాషా వివాదం.. రోమన్ స్క్రిప్ట్ కోసం విద్యార్థులు డిమాండ్




**అగర్తలా:-నవభూమి:** ఈశాన్య రాష్ట్రమైన త్రిపురలో భాషా వివాదం చెలరేగింది. ఆ రాష్ట్ర అధికార భాషల్లో ఒకటైన కోక్‌బోరోక్‌కు రోమన్ లిపిని ఆమోదించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. శుక్రవారం అసెంబ్లీ ప్రారంభమైన తొలి రోజున రాజధాని అగర్తలాలో ట్విప్రా స్టూడెంట్స్ ఫెడరేషన్ (టీఎస్‌ఎఫ్) ఆధ్వర్యంలో భారీగా నిరసన చేపట్టారు. అసెంబ్లీ, హైకోర్టు, విమానాశ్రానికి వెళ్లే ముఖ్య రహదారులను బ్లాక్ చేశారు. దశాబ్దాల నాటి తమ డిమాండ్‌ను నెరవేర్చాలని గిరిజన విద్యార్థుల సంస్థ టీఎస్‌ఎఫ్ డిమాండ్ చేసింది.కాగా, వందలాది మంది టీఎస్‌ఎఫ్, యూత్ టిప్రా ఫెడరేషన్ (వైటీఎఫ్) కార్యకర్తలు రహదారుల్లోని కీలక కూడళ్ల వద్ద గుమిగూడారు. కోక్‌బోరోక్‌కు రోమన్ స్క్రిప్ట్‌ను అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ మేరకు ప్లకార్డులు ప్రదర్శించారు.మరోవైపు అధికారిక రికార్డులు, విద్యలో ప్రస్తుతం వినియోగిస్తున్న బెంగాలీ లిపి స్థానంలో రోమన్ లిపిని అమలు చేయాలని గిరిజన విద్యార్థి సంఘం నేత డిమాండ్ చేశారు. స్థానికంగా పెద్దదైన గిరిజన వర్గానికి చెందిన ఈ లిపి ప్రాధాన్యతను గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.కాగా, విద్యార్థుల నిరసన వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో అసెంబ్లీకి వెళ్లేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు నిరసన విరమించాలని పోలీసులు, భద్రతా సిబ్బంది సూచించారు. లేకపోతే చట్టపరంగా చర్యలు

## టీసీ ట్రైన్‌లో టికెట్లు చెక్ చేయరని మీకు తెలుసా



**న్యూఢిల్లీ-నవభూమి:** రైలు ప్రయాణంలో ఎక్కువగా వినిపించే పదం టీసీ.. టికెట్లు తనిఖీ చేసేందుకు టీసీ వస్తున్నారంటూ చాలామంది మాట్లాడుతూ ఉంటారు. రైలులో ఎవరికైనా ఇబ్బంది తలెత్తినా, మన సీట్లో వేరే వ్యక్తులు కూర్చొన్నా టీసీ ఎక్కడంటూ వెతకడం ప్రారంభిస్తారు. జనరల్ టికెట్‌తో రిజర్వేషన్ బోగి ఎక్కితే టీసీ కనిపిస్తే భయపడుతుంటారు. అంతేకాదు కొందరైతే దాక్కుంటారు. కానీ టీసీ ట్రైన్‌లో ఉండరనే విషయం చాలామందికి తెలియదు. కేవలం రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫామ్స్‌పై మాత్రమే టీసీ ఉంటారు.రైలులో టికెట్లు తనిఖీ చేసే వారిలోనూ రెండు రకాలు ఉంటారు. ఒకరు ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్ (%ుజు%) మరొకరు స్క్వాడ్. టీటీఈ సాధారణంగా రైలు ప్రారంభ స్టేషన్ నుంచి ముగింపు స్టేషన్ వరకు ఉంటారు. లాంగ్ డిస్టేన్స్ రైళ్లలో అయితే టీటీఈలు ఆరు లేదా ఎనిమిది గంటలకు ఒకరు మారుతుంటారు. స్క్వాడ్ ఏ స్టేషన్‌లో ఎక్కుతారో.. ఎక్కడ దిగుతారో ఎవరికి తెలియదు.వారికి కేటాయించిన విధుల ప్రకారం బాధ్యతలు నిర్వర్తిస్తుంటారు. స్క్వాడ్‌కు టికెట్ లేకుండా దొరికినా, జనరల్ టికెట్‌తో రిజర్వేషన్ బోగిలో దొరికినా వెంటనే జరిమానా విధిస్తారు. ఉదాహరణకు ఒక పరీక్ష జరుగుతున్నప్పుడు కాపీ కొడుతూ స్క్వాడ్‌కు దొరికితే వెంటనే డిబార్ చేస్తారు. అదే ఎగ్జామ్ హాల్ ఇన్విజిలేటర్‌కు దొరికితే మొదటి తప్పుగా మందలించే అవకాశం ఉంటుంది. టీటీఈ అయితే జరిమానా చెల్లిస్తారా లేదంటే జనరల్ బోగిలోకి వెళ్లిపోతారా అని అడుగుతారు. మనం ఏదో ఒక ఆప్షన్ ఎంచుకోవచ్చు. స్క్వాడ్‌కు దొరికితే అలాంటి అవకాశం ఉండదు.

టికెట్ కలెక్టర్‌ను టీసీ అంటారు. రైలు దిగిన తర్వాత ప్లాట్‌ఫామ్‌పై లేదా రైల్వే స్టేషన్ ఎగ్జిట్ గేట్ వద్ద టికెట్లను తనిఖీ చేసే అధికారిని టీసీ అంటారు. ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్ (టీటీఈ) రైలులోని రిజర్వేషన్ కోచ్‌లో టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికుడు రైలు ఎక్కారా లేదా అని నిర్ధారించుకుంటారు. ప్రయాణికుడు బోర్డింగ్ స్టేషన్‌లో రైలు ఎక్కారా.. ప్రయాణికుడు అతడి టికెట్‌పై ప్రయాణిస్తున్నారా.. లేదంటే ఇతరుల టికెట్‌పై ప్రయాణిస్తున్నారా అనే విషయాన్ని నిర్ధారిస్తారు. టికెట్ కలెక్టర్ రైలులో టికెట్లు తనిఖీ చేయరు. సిబ్బంది కొరత కారణంగా రైల్వే ఉన్నతాధికారులు ప్రత్యేక విధులు కేటాయిస్తే మాత్రమే టీసీలు టీటీఈలుగా వెళ్లే అవకాశం ఉంటుంది.ఎవరు పెద్ద..సాధారణంగా టికెట్ కలెక్టర్, ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్‌లో ఎవరి పోస్ట్ పెద్దదనే సందేహం రావొచ్చు. కానీ ఇద్దరి విధులు ఒకే తరహాలో ఉన్నప్పటికీ రెండింటిని విభిన్న కోణాలుగా చూడాల్సి ఉంటుంది. వీరిద్దరూ కమర్షియల్ విభాగానికి చెందినవారే. రైల్వేశాఖ నియమాల ప్రకారం టీసీ కంటే టీటీఈ పోస్టు పెద్దదిగా చెప్పుకోవచ్చు.

## ఖాళీగా ఉంటూ మనోవర్తి కోరలేరు




**న్యూఢిల్లీ-నవభూమి:** అన్ని విద్యార్హతలు కలిగి, సంపాదించే సామర్థ్యం ఉండే మహిళ ఖాళీగా ఉంటూ భర్త నుంచి మధ్యంతర భృతి కోరలేదని ఢిల్లీ హైకోర్టు తెలిపింది. మనోవర్తి అన్నది భద్రత, సమానత్వం కలిగించడానికి ఉద్దేశించిందే తప్ప ఖాళీగా కూర్చోమని చెప్పేదికాదని పేర్కొంది. ఓ జంటకు 2019 డిసెంబరులో వివాహం జరిగింది. అనంతరం సింగపూర్‌లో నివసించడం ప్రారంభించింది. కుటుంబ కలహాల నేపథ్యంలో భార్య 2021 ఫిబ్రవరిలో తిరిగి వచ్చేసింది. 2021 జూన్ నుంచి మేనమామ ఇంట్లో ఉంటోంది. పోషణ నిమిత్తం భర్త నుంచి మధ్యంతర మనోవర్తి ఇచ్చేలా ఆదేశించాలని కోరుతూ ఆమె హైకోర్టును ఆశ్రయించింది. అయితే, ఆమె ఉన్నత విద్యావంతురాలని, సంపాదించే సామర్థ్యం ఉందని భర్త తెలిపాడు. నిరుద్యోగిగా ఉన్నానన్న కారణం చూపి మనోవర్తి కోరలేదని పేర్కొన్నాడు. ఆమె ఆస్ట్రేలియాలో మాస్టర్ డిగ్రీ చేసిందని, పెళ్లికి ముందు దుబాయ్‌లో ఉద్యోగం కూడా చేసినట్టు కోర్టు దృష్టికి తెచ్చారు. భర్త వాదనతో ఏకీభవించిన కోర్టు మనోవర్తి మంజూరు చేసేందుకు నిరాకరించింది. తాను ఖాళీగా ఏమీ లేనని, ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేస్తున్నానని అమె కోర్టుకు చెప్పగా, అందుకుతగ్గ ఆధారాలు చూపలేదని కోర్టు అభ్యంతరం తెలిపింది.

## సైన్యం మరింత శక్తిమంతం!



**ముంబై- నవభూమి:** భారత సైన్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు, యుద్ధ సామర్థ్యాన్ని ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా రూ.54 వేల కోట్లతో భారీఎత్తున మిలటరీ హార్డ్‌వేర్ పరికరాలను కొనుగోలు చేసేందుకు గురువారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (డీఏసీ) సమావేశం ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా 'ఎయిర్‌బోర్న్ ఎర్లీ వార్నింగ్ అండ్ కంట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్' వ్యవస్థలు, టార్పెడోలు, టీ-90 ట్యాంకుల కోసం ఇంజన్లు వంటివి కొనుగోలు చేయనున్నారు. మరోవైపు భారీఎత్తున దేశీయంగా తయారు చేసిన ఆర్టిలరీ శతఘ్నుల కొనుగోలుకు కేంద్రం పచ్చజెండా ఊపింది. ఆర్మీ కోసం అడ్వాన్స్‌డ్ టోవ్డ్ ఆర్టిలరీ గన్ సిస్టమ్స్ (ఏటీఏజీఎస్) కొనుగోలుకు సంబంధించి రూ.7 వేల కోట్ల ఒప్పందానికి ప్రధాని మోదీ నేతృత్వంలోని క్యాబినెట్ కమిటీ (భద్రత) ఆమోదం తెలిపింది. ఈ ఒప్పందంలో భాగంగా 307 హొవిట్జర్లను కొనుగోలు చేయనున్నారు. అదేవిధంగా సైన్యంలోని 15 ఆర్టిలరీ రెజిమెంట్లకు ఆయుధాలు సమకూర్చేందుకు 327 శతఘ్నులను తీసుకెళ్లే వాహనాలు (గన్ టోయింగ్ వెహికల్స్) కొనుగోలు చేస్తారు. 155ఎంఎం/52 క్యాలిబర్ 'ఏటీఏజీఎస్'ను డీఆర్‌డీవో అభివృద్ధి చేయగా.. భారత్ ఫోర్జ్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సంస్థలు ఉత్పత్తి చేయనున్నాయి. బిడ్డింగ్‌లో భారత్ ఫోర్జ్ ఎల్-1గా నిలిచిన నేపథ్యంలో.. ఆ సంస్థ 60 శాతం శతఘ్నులను, టాటా సంస్థ మిగతా 40 శాతం తయారు చేయనుంది.

## జాతీయ గీతాన్ని అగౌరవపరిచిన బిహార్ సీఎం.. ఏం చేస్తూ దొరికిపోయారంటే?



**బిహార్-నవభూమి:** బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జాతీయ గీతాన్ని అగౌరవ పరిచారు. తాను వెళ్లిన కార్యక్రమంలో అందరూ జాతీయం గీతాన్ని ఆలపిస్తుండగా.. పక్కవారితో మాట్లాడే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా నవ్వుతూ, వారిని చేతులతో కొడుతూ జోకులు చేశారు. అయితే ఆసమయంలో పక్క వాళ్లు వద్దని చెబుతున్నా వినకుండా నమస్కారం పెడుతూ.. కెమెరాల వంక చూశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఆ పూర్తి వివరాలు మీకోసం.బిహార్ సీఎం నితీష్ కుమార్ జాతీయ గీతాన్ని అగౌరవ పరిచిన వీడియో సోషల్ మీడియా వేదికగా వైరల్ కాగా.. అంతా షాక్ అవుతున్నారు. కొందరు ఆయనకు మద్దతు తెలుపుతూ కామెంట్లు చేస్తుంటే మరికొందరు మాత్రం తీవ్రంగా విమర్శిస్తున్నారు. ముఖ్యంగా ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్.. సీఎం నితీష్ కుమార్ తీరుపై మండిపడ్డారు. జాతీయ గీతాన్ని అగౌరవ పరచడంపై వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టి మరీ దీని గురించి రచ్చ చేశారు.%సీఎం మానసిక పరిస్థితి బాగాలేదు.. ఆయన కుమారుడిని ముఖ్యమంత్రిని చేయాలి బిహార్ సీఎం నితీష్ కుమార్ నిన్న జాతీయ గీతాన్ని అగౌరవ పరిచారని రాసుకొచ్చి మరీ.. బిహారీగా ఈ విషయంపై తాను సిగ్గు పడుతున్నట్లు వెల్లడించారు. ఈ సంఘటన చాలా దురదృష్టకరం అంటూనే.. ముఖ్యమంత్రి వెంటనే పదవీ విరమణ చేయాలని కోరారు. మరోవైపు బిహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ నాయకురాలు రబ్రీ దేవి సైతం దీనిపై స్పందించారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ మానసిక స్థితి సరిగ్గా లేదని.. ఆయన మనసు పని చేయకపోతే తన కుమారుడిని ముఖ్యమంత్రిని చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు వివరించారు.వీరు మాత్రమే కాకుండా సీఎం నితీష్ కుమార్ ఆరోగ్య, మానసిక పరిస్థితిపై ఆర్జేడీ ఎంపీ మిశా భారతి పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రతీరోజూ ముఖ్యమంత్రి మహిళలు, పిల్లలను అవమానిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి నేత చేతుల్లో రాష్ట్రాన్ని పెట్టడం సరికాదంటూనే.. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ ఈ విషయం గురించి ఆలోంచుకోవాలన్నారు. వీలయినంత త్వరగా సీఎ పదవిని వేరే వాళ్లకు అప్పగిస్తే బాగుంటుందని సూచించారు.


## కర్ణాటక సర్కారు సంచలన నిర్ణయం..
## సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేల జీతాలు 100% పెంపు



**బెంగళూరు - నవభూమి:** కర్ణాటక సర్కారు సంచలన నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా అక్కడి శాసన సభ్యుల జీతాల పెంపును ప్రతిపాదిస్తూ.. కర్ణాటక శాసనసభ జీతాలు, పెన్షన్లు మరియు భత్యాలు సవరణ బిల్లును కర్ణాటక శాసన సభ ఆమోదించింది. దీంతో కర్ణాటక ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేల జీతాలు 100 శాతం పెరగబోతున్నాయి. అంటే రెట్టింపు కాబోతున్నాయి. ఈ జీతాల పెంపుతో ప్రభుత్వ వార్షిక వ్యయం రూ.10 కోట్లు పెరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు. సమావేశానికి అంతరాయం కల్గించిన హనీట్రాప్ వివాదంపై అసెంబ్లీలో గందరగోళం ఉన్నప్పటికీ ఈ బిల్లును ఆమోదించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.కర్ణాటక శాసన సభ్యుల జీతాలు, భత్యాలు సవరణ బిల్లుతో పాటు కర్ణాటక శాసనసభ జీతాలు, పెన్షన్లు మరియు భత్యాల బిల్లలు ఎలాంటి చర్చ లేకుండానే అసెంబ్లీలో ఆమోదించబడ్డాయి. దీంతో ప్రతిపక్ష బీజేపీ నేతలు సభలోనే నిరసన వ్యక్తం చేశారు. కానీ దీన్ని సమర్థించుకుంటూ.. అధికార కాంగ్రెస్ పార్టీ అనేక విషయాలను వివరించింది. జీవన వ్యయంలో గణనీయమైన పెరుగుదల ఉందని.. ముఖ్యమంత్రి, మంత్రులు, సహాయ మంత్రులు, డిప్యూటీ మంత్రుల జీతాలు, భత్యాలు చాలా కాలంగా సవరించలేమని వెల్లడించారు.

ఈ బిల్లు ఆమోదించడంతో.. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య జీతం నెలకు రూ.75,000 నుంచి రూ.1.5 లక్షలకు చేరుకుంది. అలాగే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా శాసన సభ్యుల జీతాలు నెలకు రూ.40,000 నుంచి రూ.80,000కి రెట్టింపు అవుతాయి. ఇవి మాత్రమే కాకుండా శాసన సభ్యుల నియోజకవర్గ భత్యం నెలకు రూ.60,000 నుంచి లక్ష రూపాయలకు పెరగబోతుంది. మంత్రుల ఇంటి అద్దె భత్యం నెలకు రూ.1.2 లక్షల నుంచి రూ.2 లక్షలకు పెరుగుతుంది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చాలా కాలంగా చెల్లించాల్సిన జీతా సవరణ కోసం డిమాండ్ చేయగా.. ఈ బిల్లును రూపొందించినట్లు వర్గాల చెబుతున్నాయి. 2022 సవరణ ప్రకారం ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జీతాల పెంపుదల తప్పనిసరి. కానీ అది ఎప్పుడూ అమలు కాలేదు. ఇదంతా ఇలా ఉండగా.. ఈ జీతాల పెంపును కర్ణాటక హోంమంత్రి జి. పరమేశ్వర సమర్థించారు. చాలీ చాలని జీతాల వల్ల సామాన్యులు బాధ పడుతున్నారని.. ఎమ్మెల్యేలు కూడా జీతాల కోసం బాధ పడుతున్నారని చెప్పారు. దీని ఆధారంగానే బిల్లు ప్రతిపాదించినట్లు వివరించారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండే వ్యక్తి.. సహజంగానే కాస్త ఎక్కువ డబ్బులు ఖర్చు చేయాల్సి ఉంటుందని.. ఈ జీతం పెంపు వల్ల అది సాధ్యం అవుతుందని చెప్పుకొచ్చారు.

## కర్ణాటకలో ఏప్రిల్ నుంచి కరెంట్ చార్జీల పెంపు



**బెంగళూరు-నవభూమి:** కర్ణాటకలో కరెంట్ చార్జీలను యూనిట్‌కు 36 పైసలు చొప్పున పెంచనున్నారు. కర్ణాటక ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (కేఈఆర్‌సీ) నుంచి రెండువారాల కిందటే ప్రభుత్వానికి చార్జీల పెంపు ప్రతిపాదనలు వచ్చాయి. ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేయడంతో ఏప్రిల్ ఆరంభం నుంచి చార్జీలు పెంచేందుకు కేఈఆర్‌సీ సిద్ధమైంది. శాసనసభ సమావేశాలు శుక్రవారం దాకా కొనసాగుతున్నందున, ఈ అంశంపై అధికారికంగా ప్రకటించకుండా జాప్యం చేస్తున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర వైద్యవిద్యాశాఖ మంత్రి శరణుప్రకాష్ పాటిల్ గురువారం విధానసౌధలో మీడియాతో మాట్లాడుతూ, విద్యుత్ చార్జీలు పెరిగినా సామాన్యులపై ఎటువంటి ప్రభావం ఉండదన్నారు. గృహజ్యోతి గ్యారెంటీ ద్వారా అందిస్తున్న ఇంటికి 200 యూనిట్‌ల ఉచితం కొనసాగుతుందని పేర్కొన్నారు.

## ఆదిత్య ఠాక్రేపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి




**ముంబై- నవభూమి:** బాలీవుడ్ దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజపుత్ మాజీ మేనేజర్ దిశా సాలియన్ ఆత్మహత్య కేసు కొత్త మలుపు తిరిగింది. దిశ మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆమె తండ్రి సతీశ్ సాలియన్ బాంబే హైకోర్టును ఆశ్రయించడం మహారాష్ట్రలో మరోసారి రాజకీయ దుమారం రేపింది. ఈ వ్యవహారంలో శివసేన (యూబీటీ) నాయకుడు ఆదిత్య ఠాక్రేపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశించాలని, స్వతంత్ర దర్యాప్తు కోసం కేసును సీబీఐకి అప్పగించాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. తన కుమార్తెపై అత్యాచారానికి పాల్పడి, హత్య చేశారని, ఫోరెన్సిక్ ఆధారాలు, ప్రత్యక్ష సాక్షుల కథనాలను పరిగణనలోకి తీసుకోకుండా ఆత్మహత్య లేదా ప్రమాదవశాత్తూ జరిగిన మరణంగా నిర్ధారిస్తూ ముంబై పోలీసులు హడావుడిగా దర్యాప్తును ముగించారని, పలుకుబడి ఉన్న వ్యక్తులను కాపాడేందుకు కేసును నీరుగార్చారని ఆరోపించారు. కాగా, దిశ మృతిచెందిన ఐదేళ్ల తర్వాత ఆమె తండ్రి కోర్టులో పిటిషన్ దాఖలు చేయడాన్ని ఒక రాజకీయ ఎత్తుగడగా శివసేన(యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ అభివర్ణించారు.

## ఇండోనేషియాలో ముగ్గురు భారతీయులకు మరణ శిక్ష.. ఏ నేరం చేశారు?



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇండోనేషియాలో ముగ్గురు భారత పౌరులకు మరణ శిక్షవిధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా గతేడాది జులైపలో సింగపూర్ జెండా ఉన్న ఓడలో వీరు అక్రమంగా మాదక ద్రవ్యాలను తరలిస్తున్నట్లు.. ఇండోనేషియా పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో వాళ్లు ఓడను పట్టుకుని సోదాలు చేయగా.. వంద కిలోలకు పైగా డ్రగ్స్ దొరికాయి. దీంతో దాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు.. ముగ్గురు భారతీయులను అరెస్ట్ చేశారు. ప్రస్తుతం వీరు అక్కడి జైల్లోనే ఉండగా.. వీరికి మరణ శిక్ష పడే అవకాశం ఉందంటూ అంతా భావిస్తున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో అరెస్టైన ముగ్గురు భారతీయులకు ఇండోనేషియా కోర్టు మరణశిక్ష విధించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా వర్గాలు కథనాలు ప్రసారం చేస్తున్నాయి. 2024 జులైలో సింగపూర్ జెండా ఉన్న ఓడలో డ్రగ్స్ తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో ఇండోనేషియా పోలీసులు సోదాలు నిర్వహించారు. ఆ తనిఖీల్లో ఏకంగా 106 కిలోల మాదక ద్రవ్యాలు పట్టుబడినట్లు నాడు ఇండోనేషియా పోలీసులు తెలిపారు. వీటిని అక్రమంగా తరలిస్తున్న భారతీయులు రాజు ముత్తుకుమారన్, సెల్వదురై దినకరన్, గోవిందసామి విమలకంధన్‌ను అరెస్టు చేసి నిర్బంధంలో ఉంచారు.ఈ కేసులో ఓడ కెప్టెన్ విచారణకు హాజరు కావాలని ఆదేశించగా.. అతడు విచారణకు రాలేనట్లు తెలుస్తోంది. దీంతో త్వరలో ముగ్గురు నిందితులతో పాటు.. ఈ కేసులో విచారణకు హాజరుకాని ఓడ కెప్టెన్‌కు మరణ శిక్ష పడే అవకాశాలు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కేసుపై ఏప్రిల్ 15వ తేదీన తీర్పు వెలువడనున్నట్లు తెలుస్తోంది. నిందితులు ముగ్గురు తమిళనాడుకు చెందిన వారిగా తెలుస్తోంది. అరెస్టైన ముగ్గురు భారతీయుల తరఫున భారతీయ న్యాయవాది జాన్ పాల్ కేసును వాదిస్తున్నారు. ఈయన కూడా తమిళనాడుకు చెందిన వ్యక్తే కావడం గమనార్హం.అయితే ఓడ కెప్టెన్‌కు తెలియకుండా ఓడలో భారీ మొత్తంలో డ్రగ్స్‌ను తరలించడం సాధ్యం కాదని, కుట్రలో భాగంగానే ముగ్గురు భారతీయులను ఈ కేసులో ఇరికించారని న్యాయవాది ఇండోనేషియా కోర్టు ముందు వాదనలు వినిపించారు. వీరిని అమాయకులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అసలైన నేరస్థులు తప్పించుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోర్టును కోరినట్లు మీడియా వర్గాలు తమ కథనాల్లో పేర్కొన్నాయి. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. ఇదే విధంగా గతంలో పలుమార్లు డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో ఇండోనేషియా ప్రభుత్వం భారతీయులకు ఉరిశిక్ష వేసిన విషయంలో తెలిసిందే.

## ఛావాతో మత ఉద్రిక్తతలు.. నిషేధించండి




**నాగ్‌పూర్-నవభూమి:** ఛావా సినిమా మత విద్వేషాలు పెంచేలా ఉందని, అందువల్ల ఆ సినిమాను నిషేధించాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను ఆలిండియా ముస్లిం జమాత్, దర్గా ఆలా హజ్రత్ జాతీయ అధ్యక్షుడు మౌలానా షాహబుద్దీన్ రజ్వీ కోరారు. నాగ్‌పూర్‌లో గొడవలకు ఈ సినిమానే కారణమని పేర్కొన్నారు. ఈ మేరకు అమిత్‌షాకు లేఖ రాశారు. ఆ సినిమా విడుదల అయినప్పటి నుంచి దేశంలోని పరిస్థితులు దిగజారిపోతున్నాయని అన్నారు. భారతీయ ముస్లింలు ఎవరూ ఔరంగజేబును ఆదర్శ నేతగా భావించరని, కేవలం ఓ పాలకుడిగా మాత్రమే చూస్తారని చెప్పారు. ఇదిలా ఉండగా, నాగ్‌పూర్ హింసలో ప్రధాన నిందితుడు, మైనారిటీ డెమొక్రాటిక్ పార్టీ సిటీ చీఫ్ ఫాహిం ఖాన్‌తో పాటు మరో ఐదుగురిపై పోలీసులు దేశద్రోహం, సోషల్ మీడియాలో అసత్య ప్రచారం నేరాల కింద గురువారం కేసు నమోదు చేశారు.

## మీరట్ మర్డర్ కేసు.. వెలుగులోకి వెన్నులో వణుకు పుట్టించే విషయాలు..



**న్యూఢిల్లీ-నవభూమి:** మీరట్‌కు చెందిన మర్చంట్ నేవీ ఆఫీసర్ సౌరభ్ రాజ్‌పుత్ మర్డర్ కేసులో వెన్నులో వణుకు పుట్టించే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సౌరభ్ శవానికి పోస్టుమార్టం పూర్తయింది. డ్రమ్ములో సిమెంట్‌తో కప్పబడిన శరీరభాగాలను డాక్టర్లు అతి కష్టం మీద బయటకు తీశారు. వాటికి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం రిపోర్టు ప్రకారం.. నిద్రమాత్రల కారణంగా సౌరభ్ గాఢ నిద్రలోకి జారుకున్న తర్వాత ముస్కాన్ తన రాక్షసత్వాన్ని బయటపెట్టింది. సౌరభ్ గుండెల్లో కత్తితో మూడు సార్లు పొడిచింది. కత్తి లోతుగా అతడి గుండెల్లో దిగబడింది. ముస్కాన్ అతి దారుణంగా సౌరభ్ గుండెను చీల్చి పడేసింది. తర్వాత తలను శరీరంనుంచి వేరు చేసింది. శరీరాన్ని ముక్కలుముక్కలుగా కొసి పడేసింది. ముక్కల్ని డ్రమ్‌లో పడేసింది. ముస్కాన్ చేసిన దారుణం తెలిసి డాక్టర్లే షాక్ అయిపోయారు. ఇక, పోలీసులు కేసు దర్యాప్తులో భాగంగా హిమాచల్ ప్రదేశ్ వెళ్లారు. ముస్కాన్ పినతల్లిని కలిశారు. ఆమె ముస్కాన్‌పై ఫైర్ అయింది. చేసిన ఘోరానికి తన కూతురికి ఉరి శిక్ష వేయాలని డిమాండ్ చేసింది. ఈ దారుణంలో ముస్కాన్ హస్తంతో పాటు ఆమె ప్రియుడు సాహిల్ హస్తం కూడా ఉంది. ఇద్దరూ కలిసి, పక్కా ప్లాన్ ప్రకారం సౌరభ్‌ను చంపేశారు. మృతదేహాన్ని కనిపించకుండా చేసి తప్పించుకుందామనుకున్నారు. చాలా నాటకాలు ఆడారు. అవేవీ ఫలించలేదు. సౌరభ్ తల్లిదండ్రులకు అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సౌరభ్ గురించి ఎంక్వైరీ చేయగా.. మర్డర్ విషయం బయటపడింది.

**ప్రేమ పెళ్లి.. ప్రియుడి కోసం..**

ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌కు చెందిన సౌరభ్ రాజ్‌పుత్ అదే ప్రాంతానికి చెందిన ముస్కాన్ రస్తోగి ప్రేమించుకున్నారు. 2016లో పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకున్నారు. పెళ్లి తర్వాత భార్యతో గడపడానికి టైం దొరకటం లేదని నేవీలో ఉద్యోగం మానేశాడు. ఇంట్లో గొడవలు అవ్వటంతో భార్యతో కలిసి వేరుకాపురం పెట్టాడు. 2019లో వీరికి ఓ ఆడపిల్ల పుట్టింది. బిడ్డపుట్టిన తర్వాత సౌరభ్‌కు ఓ దారుణమైన విషయం తెలిసింది. ముస్కాన్.. ఆమె స్నేహితుడు సాహిల్‌తో అక్రమ సంబంధం పెట్టుకుందని తెలిసింది. ఈ విషయమై సౌరభ్, ముస్కాన్‌ల మధ్య గొడవలు అయ్యాయి. పరిస్థితి విడాకుల వరకు వెళ్లింది. కూతురు కోసం సౌరభ్ వెనక్కు తగ్గాడు. మళ్లీ జాబ్‌లో జాయిన్ అయ్యాడు. 2023లో విదేశానికి వెళ్లిపోయాడు. 2025 ఫిబ్రవరి నెలలో కూతురి పుట్టిన రోజు ఉండటంతో ఇండియా వచ్చాడు. ఇది నచ్చని ముస్కాన్, సాహిల్ .. అతడ్ని చంపేశారు.


## క్రికెట్ మ్యాచ్ వివాదం నేపథ్యంలో ఘర్షణ.. ఇద్దరు మహిళలతో సహా ఎనిమిది మందికి గాయాలు

**ముంబై- నవభూమి:** స్థానికంగా జరిగిన క్రికెట్ మ్యాచ్‌పై వివాదం తలెత్తింది. ఈ నేపథ్యంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. దాడుల్లో ఇద్దరు మహిళలతో సహా ఎనిమిది మంది గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్‌లో ఈ సంఘటన జరిగింది. మార్చి 16న సాస్ని గేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాజీ పాడా ప్రాంతంలో క్రికెట్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా ఇరుగుపొరుగు వ్యక్తులైన అనాస్, మొహ్సిన్ మధ్య గొడవ జరిగింది. స్థానిక పెద్దల జోక్యంతో అది సద్దుమణిగింది.కాగా, గురువారం రాత్రి ఈ వివాదంపై మళ్లీ ఘర్షణ జరిగింది. ఇది హింసాత్మకంగా మారింది. రెండు వర్గాల వారు రూఫ్ పైనుంచి ఇటుకలు, రాళ్లతో దాడులు చేసుకున్నారు. కాల్పులు జరిపారు. కత్తిపోట్లలో పలువురు గాయపడ్డారు.మరోవైపు ఘర్షణ గురించి తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని అదుపుచేశారు. ఇద్దరు మహిళలతో సహా గాయపడిన ఎనిమిది మంది వ్యక్తులను జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## ట్యాంకర్లను ఢీకొట్టిన మరో ట్యాంకర్.. మంటలు చెలరేగడంతో ఒకరు మృతి



జైపూర్-నవభూమి: వేగంతో వెళ్లిన ట్యాంకర్ అదుపుతప్పింది. మలుపు పక్కన ఆగి ఉన్న ట్యాంకర్లపైకి దూసుకెళ్లి ఢీకొట్టింది. దీంతో భారీగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ట్యాంకర్ డ్రైవర్ మంటల్లో కాలి సజీవదహనమయ్యాడు. రాజస్థాన్‌లోని కోటా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం భిల్వారా-కోటా హైవేపై థర్మల్ బూడిద రవాణా చేస్తున్న ట్యాంకర్ హైస్పీడ్‌తో వెళ్లింది. లాడ్‌పురా కూడలి సమీపంలో అదుపుతప్పింది. అక్కడ ఆగి ఉన్న మూడు ట్యాంకర్లను ఢీకొట్టింది.కాగా, ఈ ప్రమాదం ధాటికి ఆ ట్యాంకర్‌లో భారీగా మంటలు చెలరేగాయి. మిగతా ట్యాంకర్లకు మంటలు వ్యాపించాయి. ఈ సమాచారం తెలిసిన వెంటనే ఫైర్ ఇంజిన్లు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ఒక ట్యాంకర్ డ్రైవర్ మంటల్లో కాలి మరణించినట్లు అధికారులు తెలిపారు.మరోవైపు ఈ ప్రమాదం నేపథ్యంలో ఆ హైవేపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ జామ్‌ను సరి చేశారు. కాగా, ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



## వర్గీకరణలో 'వాటా'లు సరిచేయాలి!

వర్గీకరణ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం ముందడుగు వేయడం హర్షించదగ్గ విషయమే అయినప్పటికి జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ నివేదికలో ఉన్న అంశాల మీద ప్రభుత్వం లోతుగా అధ్యయనం చేయకపోవడం, అమలు చేయాల్సిన అంశాల మీద చర్చించి నిర్దిష్ట నిర్ణయాలను తీసుకోకపోవడం విచారకరం.ఏకసభ్య కమిషన్ నాలుగు ప్రధానమైన సిఫారసులలో క్రిమిలేయర్ ప్రతిపాదనను తిరస్కరించి మిగతా మూడు ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. దీని ప్రకారం గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3గా ఎస్సీ వర్గీకరణ జరిగింది. 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లను మూడు గ్రూపులుగా వర్గీకరించి వాటాలు కేటాయించారు. మొదటి గ్రూప్‌కు అత్యంత వెనుకబడిన షెడ్యూల్డు కులాలుగా, రెండవ గ్రూప్‌కు మధ్యస్థంగా లబ్ధి పొందిన షెడ్యూల్డు కులాలుగా, మూడవ గ్రూప్‌కు మెరుగైన ప్రయోజనాలు పొందిన షెడ్యూల్డు కులాలుగా కమిషన్ పేరు పెట్టింది. ఈ మూడు గ్రూపుల్లో గ్రూప్-1 కేటగిరీలో 15 కులాలను గుర్తించి వారికి 1శాతం (జనాభా 1,71,625), గ్రూప్%-%2లో మధ్యస్థంగా లబ్ధి పొందిన 18 కులాలను గుర్తించి వారికి 9 శాతం (జనాభా 32,74,377), మెరుగైన ప్రయోజనాలు పొందిన కులాలుగా 26 కులాలను గుర్తించి వారితో గ్రూప్%-%3 ఏర్పాటు చేసి 5శాతం (జనాభా 17,71,682) రిజర్వేషన్లు కల్పించారు. ఈ నివేదికలో ఒక గ్రూప్‌కు వెనుకబాటుతనం ఆధారంగా, మరొక గ్రూప్‌కు జనాభా ఆధారంగా, మరొక గ్రూప్‌కు ఏ ఆధారం లేకుండా వర్గీకరణ చేశారు. అందువల్ల ఈ మొత్తం వర్గీకరణ ప్రక్రియలో కమిషన్ నిష్పక్షపాత కొలమానాన్ని, సూత్రబద్ధతను ఎంచుకోలేదనేది స్పష్టం.ఎస్సీ వర్గీకరణలో గ్రూప్-1లో చేర్చబడ్డ 15 కులాలలో ప్రధానంగా మాదిగ అనుబంధ కులాల్కెన బేడ బుడగ జంగం, డక్కలి, మాతంగిలతో పాటు మరికొన్ని కులాలను తీసుకున్నారు. అయితే ఇదే గ్రూపులో మాల అనుబంధ కులాల్కెన మన్నే, పంబాల కులాలను కూడా చేర్చారు. దీనివల్ల గ్రూప్%-%1కు కేటాయించబడిన 1శాతం రిజర్వేషన్ కూడా మాల అనుబంధ కులాల్కెన పంబాల, మన్నె కులాలకు చెందేలా కుట్రపూరితమైన వ్యూహ రచన జరిగింది. 1998లోనే మూడవ శ్రేణి అయిన 'సి' గ్రూపులో చేర్చబడ్డ మాల, పంబాల కులాలను నేడు 2025లో అత్యంత వెనుకబడ్డ కులాలుగా గుర్తించి గ్రూప్-1లో చేర్చడం అతిపెద్ద తప్పిదం.ఇక రెండో విషయానికొస్తే రిజర్వేషన్లలో మధ్యస్థంగా లబ్ధి పొందిన 18 కులాలను గుర్తించారు. గ్రూప్-2లో ఉన్న ఈ కులాలకు రిజర్వేషన్లు కేటాయించడంలో మధ్యస్థమైన సూత్రబద్ధతను ఎంచుకోలేదు. అత్యంత వెనుకబడిన వారికి, అత్యంత అభివృద్ధి చెందినవారికి మధ్యగా ఉన్న ఈ మధ్యస్థ కులాల గ్రూప్‌కు రిజర్వేషన్లు కేటాయింపులు కూడా సగటు మధ్యస్థంగానే ఉండడం ఏ కోణంలో చూసినా న్యాయబద్ధం. కానీ ఆ సగటు మధ్యస్థమైన విధానాన్ని రిజర్వేషన్ల కేటాయింపుల్లో పాటించలేదు. గ్రూప్-2లో ఉన్న మధ్యస్థ కులాలకు 1శాతం రిజర్వేషన్ కేటాయించడానికి 3,63,819 జనాభాను ఆధారంగా తీసుకున్నారు. అదే మెరుగైన ప్రయోజనాలు పొందిన గ్రూప్%-%3లో ఉన్న కులాలకు 1శాతం రిజర్వేషన్ కేటాయించడానికి 3,54,336 జనాభాను ఆధారంగా తీసుకున్నారు. ఇక్కడ రెండింటికి మధ్య వ్యత్యాసం దాదాపు 10 వేల జనాభా. న్యాయబద్ధంగా అయితే మెరుగైన కులాలకు రిజర్వేషన్ కేటాయించడానికి ఎక్కువ జనాభాను, మధ్యస్థంగా లబ్ధి పొందిన కులాలకు రిజర్వేషన్ కేటాయించడానికి తక్కువ జనాభాను పరిగణనలోకి తీసుకోవాలి. దీనికి విరుద్ధంగా మెరుగైన ప్రయోజనాలు పొందిన కులాలకు తక్కువ జనాభాను (3,54,336), మధ్యస్థంగా ప్రయోజనాలు పొందిన కులాలకు (3,63,819) జనాభాను ఎక్కువగా పరిగణలోకి తీసుకున్నారు. ఇది సహజ న్యాయ సూత్రాలను పూర్తి విరుద్ధచర్య.గ్రూప్%-%3 కేటగిరిలో మాలలతో పాటు మిగతా 25 కులాలను చేర్చి 5శాతం రిజర్వేషన్లు కేటాయించారు. ఇక్కడ ఎస్సీలలో జనాభా ప్రకారం మూడవ అత్యంత జనాభా కలిగి ఉన్న నేతకాని కులానికి మరికొన్ని కులాలను కలిపి ఒక ప్రత్యేకమైన గ్రూపును ఏర్పాటు చేయడానికి అవకాశం, ఆస్కారం ఉన్నాయి. మాల సామాజిక వర్గంతో పోల్చితే ఈ గ్రూపులోని నేతకాని, మహర్, హొలియదాసరి, మాల దాసరి, మితయల్వార్ మొదలగు కులాలు తీవ్ర వెనుకబాటుతనంతో ఉన్నాయి. కానీ కమిషన్ వీరి ఆకాంక్షను పట్టించుకోలేదు. గతంలో మాదిగలతో కలిసి ఉన్న బుడగ జంగం కులానికి 1,11,710 జనాభా ఉందనే కారణంతో ప్రత్యేకంగా వేరు చేసి వారికి తోడుగా మరికొన్ని వెనుకబడిన కులాలను చేర్చి గ్రూప్-1 ఏర్పాటు చేసి ఒక శాతం రిజర్వేషన్ కల్పించినప్పుడు బుడగజంగం కులం కన్నా ఎక్కువ జనాభా 1,33,072 ఉన్న నేతకాని కులాన్ని మాలల నుండి వేరు చేసి వారికి మరికొన్ని వెనుకబడ్డ కులాలను కలిపి ఒక ప్రత్యేకమైన గ్రూపు చేసి వారికి కూడా ఒక శాతం రిజర్వేషన్ ఎందుకు ఇవ్వలేదు?మాలల్ని ఇంకొన్ని మెరుగైన కులాలను గ్రూప్%-%4గా ఏర్పాటు చేసి వారికి ఎంత శాతం రిజర్వేషన్లు న్యాయబద్ధంగా చెందుతాయో ఆ ప్రకారం కేటాయింపులు చేయాలి. ఈ ప్రకారం గతంలో మాదిరిగా ఎస్సీ వర్గీకరణను నాలుగు గ్రూపులుగా అమలు చేయవచ్చు. మాలల జనాభా, మాల అయ్యవార్లతో కలిపి 15,27,143 మాత్రమే. కానీ వీరి రిజర్వేషన్ శాతాన్ని పెంచడం కోసం పక్షపాత దృష్టితో ఆలోచించి నేతకానితో పాటు మరికొన్ని కులాలను కలిపి గ్రూపులు ఏర్పాటు చేశారని నివేదికను బట్టి అర్థమవుతుంది.కమిషన్ సిఫారసుల ప్రకారం ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణలో అనేక లోపాలు ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాలలకు 6శాతం రిజర్వేషన్లు ఎస్సీ వర్గీకరణలో కేటాయించబడ్డాయి. ఇప్పుడు తెలంగాణలోనూ 6శాతం రిజర్వేషన్లు (గ్రూప్-3లో 5శాతం, పంబాల, మన్నె కులాలు ఉన్న గ్రూప్-1లో 1శాతం మొత్తం 6శాతం) కేటాయించబడ్డాయి. అంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జనాభా యూనిట్‌గా తీసుకుంటే 6శాతం రిజర్వేషన్లు లభించాయి. కానీ తెలంగాణ జనాభాను యూనిట్‌గా తీసుకుంటే యథావిధిగా 6శాతం ఎలా కేటాయించబడ్డాయనేది అర్థం కాని అంశం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాలల జనాభాతో పోల్చితే తెలంగాణలో మాలల జనాభా చాలా తక్కువ. అందువల్ల రిజర్వేషన్ల వర్గీకరణ కేటాయింపుల్లో 6శాతం కన్నా తక్కువ వాటా రావాలి.ఎవరికి సంతృప్తి మిగల్చని పద్ధతిలో ఎస్సీ వర్గీకరణ చేయడం వల్ల రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సాధించేది ఏమి ఉన్నదో ఆలోచన చేసుకోవాలి. ఈ మొత్తం నివేదికను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్టమైన అంచనాకు వచ్చిన ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ వివిధ కులాల నేతలతో ముఖ్యమంత్రిని స్వయంగా కలిశారు. కమిషన్ నివేదికలో లోపాలను ముఖ్యమంత్రికి సవివరంగా వివరించారు. ముఖ్యమంత్రి సానుకూల దృక్పథంతో ఏకసభ్య కమిషన్ గడువును పొడగించి మంచి నిర్ణయం తీసుకున్నారు. అయితే అంతిమంగా లోపాలు సవరించబడాలి.

మార్పులు లేకుండా మళ్లీ పాత నివేదికనే అమలు చేస్తే ఆపరేషన్

# మన నిశ్శబ్ద విప్లవం తీరే వేరు!

ఉత్తర భారతదేశంలో నిశ్శబ్ద విప్లవం ఒకటి జరిగి తీవ్ర సామాజిక మార్పులకు దారితీసిందంటే ఒకపట్టాన నమ్మలేం! ఒకనాటి ఉత్తరాది గురించి అంబేద్కర్ 1955లో అన్న మాటలను గుర్తుచేసుకుంటే ఆ విప్లవం ఇంకా విచిత్రంగా కనపడుతుంది. "ఉత్తర, దక్షిణాది మధ్య తేడా చాలా ఉంది. ఉత్తరాది సంప్రదాయశీల మైంది. దక్షిణాది పురోగమనభరితమైంది. ఉత్తరాది మూఢనమ్మకాలతో ఉంటే దక్షిణాది హేతుబద్ధంగా ఉంటుంది. విద్యలో దక్షిణాది ముందడుగు వేసింది. ఉత్తరాది వెనుకబడింది. దక్షిణాది సంస్కృతి ఆధునికమైంది. ఉత్తరాది సంస్కృతి ప్రాచీనమైంది" అంటూ ఎన్నో తేడాలను ప్రస్తావించిన అంబేద్కర్ ఉత్తరాది పాలనను దక్షిణాది ఎలా సహించగలదు? అన్న ప్రశ్నను కూడా లేవనెత్తారు. ఉత్తర%-%దక్షిణాదుల మధ్య తేడాల గురించి అంబేద్కర్‌కే గాక ఇప్పటికీ చాలా మంది మేధావులకు ఇలాంటి అభిప్రాయాలే ఉన్నాయి. దక్షిణాది నేతలు సైతం మూఢనమ్మకాలను పోత్సహిస్తున్నా రాజకీయ విమర్శలు చేసేటప్పుడు మాత్రం 'ప్రగతిశీల దక్షిణాది' అంటూ మాట్లాడుతూనే ఉన్నారు. రాజకీయ అంశంగా దక్షిణాది ప్రగతిశీలత మారినంత మాత్రాన ఆ భావనకు ఎంతోకొంత వాస్తవిక పునాది లేదని చెప్పలేం.రాజకీయాలపరంగా 1980ల నుంచి ఉత్తరాదిలో పెనుమార్పులు చోటుచేసుకున్నాయి. అగ్రకులాల రాజకీయ ఆధిపత్యాన్ని తోసిపుచ్చే జైత్రయాత్రను అక్కడి బీసీలు ఆరంభించారని పేర్కొంటూ దాన్నొక నిశ్శబ్ద విప్లవంగా సూత్రీకరిస్తూ ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు క్రిస్టఫ్ జఫలాట్ 2003లో 500 పేజీల పుస్తకాన్నే రాశారు. దాని పేరు భారతీయ నిశ్శబ్ద విప్లవం. జఫలాట్ విశ్లేషణంతా ప్రధానంగా ఉత్తరాదికే పరిమితమైంది. బీసీలకు రిజర్వేషన్ల కల్పనలో దక్షిణాది ఎలా ముందుందో తగినంత లోతుగానే వివరించినా ఉత్తరాదిలో రాజకీయ మార్పులను వెల్లడించటమే ప్రధానంగా అందులో కనపడుతుంది.


దక్షిణాదిలో రిజర్వేషన్లకు వందేళ్లకు పైగా చరిత్ర ఉంది. దేశంలో రిజర్వేషన్లు విస్తృతస్థాయిలో అమలవ్వటానికి దక్షిణాది ప్రయోగాలే ప్రేరణ. ఎగుడుదిగుడులు ఎదుర్కొన్నప్పటికీ ఉత్తరాదితో పోల్చితే చాలా ముందుగా దక్షిణాదిలో బీసీ రిజర్వేషన్లు అమలయ్యాయి. అవెన్నో మార్పులనూ తీసుకొచ్చాయి. దక్షిణాదిన ఉద్యోగాల్లో బీసీల శాతం నిర్దేశించిన కోటాలను దాటటమూ ఆ మార్పుల్లో భాగమే. ఉమ్మడి



ఆంధ్రప్రదేశ్‌లో 1985 నాటికే ఉద్యోగుల్లో బీసీలు 28 శాతం ఉన్నారన్న విషయాన్ని జఫలాట్ ప్రస్తావించారు. ఓపెన్ కేటగిరీ పోస్టులకు సంబంధించి అగ్రకులాలతో పోటీపడటం బీసీలకు సాధారణమైంది. యాభైశాతానికి కాస్త అటూఇటూగా ఉద్యోగాలనూ విద్యారంగంలో సీట్లనూ దక్కించుకునే ప్రక్రియా మొదలైంది. మెడికల్, ఇంజనీరింగ్ సీట్ల విషయంలో ఇది స్పష్టంగా కనపడుతోంది. ఇటీవల తెలంగాణ గ్రూప్%-%1 ఉద్యోగాల మెయిన్ పరీక్ష ఫలితాలను చూసినా ఇదే అర్థమవుతుంది. అత్యధిక మార్కులు సాధించిన 500 మందిలో 228 మంది బీసీ అభ్యర్థులే ఉన్నారు. అంటే 45.6శాతం మంది. ఇక ఎస్సీ (50), ఎస్టీ (38) అభ్యర్థులను కూడా కలుపుకొంటే మూడు వర్గాల వారు 63.2శాతం మంది అవుతారు. అధిక మార్కులు సాధించిన వందమంది జాబితానే తీసుకుంటే బీసీ అభ్యర్థులు 48శాతం ఉన్నారు. ఇక్కడే మరో విషయాన్ని కూడా స్పష్టంగా చూడొచ్చు. జనాభా శాతానికి అనుగుణంగా బీసీలు లక్ష్యానికి చేరువవుతుంటే ఎస్సీ, ఎస్టీల్లో ఇంకా దూరంలోనే ఉన్నట్లుగా గ్రూప్%-%1 ఫలితాలను చూస్తే అర్థం అవుతుంది. అధిక మార్కులు పొందిన 100 మందిలో ఎస్సీలు ముగ్గురు, ఎస్టీలు అయిదుగురు ఉండటమే దీనికి నిదర్శనం. అధిక మార్కులు వచ్చిన 500 ర్యాంకులను పరిగణనలోకి తీసుకుంటే ఎస్సీ, ఎస్టీ శాతాలు కొంత పెరిగినా నిర్దేశించిన వాటా కంటే తక్కువే ఉన్నారు.రిజర్వేషన్ల కోటాకు మించి బీసీలు ప్రగతి సాధిస్తున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ సోమవారం శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టింది. ఇదో విచిత్రమైన సన్నివేశం. అందుబాటులోని కొన్ని గణాంకాలను చూస్తే ఇప్పటికే 42 శాతం దరిదాపుల దాకా బీసీల ప్రాతినిధ్యం చేరినట్లు కనపడుతుంది! పోటీ పరీక్షల ఫలితాల విశ్లేషణా దీన్నే సూచిస్తోంది. ఇది పక్కాగా నిర్ధారణ కావాలంటే అధికారిక సమాచారం ఉండాలి. అటువంటి సమాచారాన్ని ప్రభుత్వం మాత్రమే వెల్లడించాలి. కులగణన సర్వేలో లభ్యమైన సమాచారాన్నీ ఇంతవరకూ బహిరంగపర్చలేదు. బిహార్ ప్రభుత్వం తాను చేపట్టిన కులగణన సమాచారాన్ని ధైర్యంగానే వెల్లడించింది. ఉద్యోగాల్లో ఏ కులం వారు ఎంతమంది ఉన్నారో తెలిపింది. తెలంగాణలో పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నం. బిల్లు లక్ష్యాలను వివరించే అనుబంధంలో స్థూలంగా కూడా అటువంటి సమాచారాన్ని పొందుపరచలేదు. బీసీలకు తగిన ప్రాతినిధ్యం లేదని బుసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఏర్పాటైన ఏకసభ్య కమిషన్ తేల్చిందని ప్రభుత్వం పేర్కొందే తప్ప సమగ్ర సమాచారాన్ని త్వరలో సభ ముందు ఉంచుతామనీ కూడా ప్రకటించలేదు. స్థానిక సంస్థలతో పాటు విద్యా, ఉద్యోగ విషయాల్లో రిజర్వేషన్లను పెంచేందుకు సిఫార్సులను చేసే పనినీ బుసాని కమిషన్‌కే అప్పగించారు. ఒకే వ్యక్తితో రెండు కమిషన్లు ఏర్పాటయ్యా యన్న మాట!విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యంలేదని గణాంకాలతో నిరూపిస్తేనే న్యాయ సమీక్షముందు చట్టం నిలబడే అవకాశం ఉంటుంది. ఉద్యోగులకు సంబంధించి కులాల లెక్కలను తీయటం ప్రభుత్వానికి పెద్ద కష్టం కాదు. కులం వెనుకుబాటు ఆధారంగా కల్పించే రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని ఎందుకు దాటాల్సి వస్తోందో వాదించటానికి గణాంకాలే ఆధారం. న్యాయస్థానాలకు వాటిని సమర్పిస్తేనే 50 శాతం పరిధిని పునఃపరిశీలించే అవకాశం కొంతైనా ఉంటుంది. మండల్ కమిషన్ నివేదికలో బీసీలకు సంబంధించి అటువంటి సమాచారాన్ని పొందుపరచారు కాబట్టే 27 శాతం రిజర్వేషన్లు గట్టెక్కగలిగాయి. 1980ల నాటికి కేంద్రప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీల ప్రాతినిధ్యం ఎస్సీల కంటే తక్కువగా ఉందనే విషయాన్ని మండల్ కమిషన్ పేర్కొంది. ఆ అంశమే అప్పుడు కీలకంగా మారింది. ఏకసభ్య కమిషన్ అలా చేసి ఉంటే కులాలవారీ ఉద్యోగుల, విద్యార్థుల సమాచారాన్ని సేకరించి మదింపుచేసి ఉండాలి.జఫలాట్ విశ్లేషించినట్లుగా నిశ్శబ్ద విప్లవం ఉత్తరాది రాజకీయ రంగంలో కులాల బలబలాలను మార్చివేస్తున్నా కేంద్ర ఉద్యోగాల్లో బీసీల ప్రాతినిధ్యం ఇంకా ఆశించినంతగా పెరగటం లేదు. 27 శాతం రిజర్వేషన్లను ఇప్పటికీ బీసీలు ఉపయోగించుకోలేకపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రచురించిన సామాజిక సంక్షేమ గణాంకాల నివేదిక కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంది. 2022 జనవరి 1 నాటికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 21.98శాతం మాత్రమే బీసీలు ఉన్నారు. అదే ఎస్సీ (16.82శాతం), ఎస్టీ (7.33 శాతం)లైతే వారికి నిర్దేశించిన రిజర్వేషన్లకు సమానంగానే ఉద్యోగాల్లో ప్రాతినిధ్యం లభించింది.రాష్ట్రపతి ఆమోదాన్ని పొంది, కేసులేమైనా పడితే వాటినీ ఎదుర్కొని అనుకున్నట్లుగా 42శాతం రిజర్వేషన్లు తెలంగాణలో అమలైన పక్షంలో ఉద్యోగ, విద్యాముఖ చిత్రం బాగా మారుతుంది. విద్య, ఉద్యోగాల్లో జనాభాని మించి ప్రాతినిధ్యం బీసీలకు భవిష్యత్తులో లభించే అవకాశాన్నీ కొట్టేయలేం. ఆ పరిణామం ఎలాంటి మార్పులకు, ప్రతిస్పందనలకు దారితీస్తుందో ఇప్పుడే చెప్పలేం. కులాల వర్గీకరణను మరింత విస్తృతపరచాలనే డిమాండ్లు తలెత్తవచ్చు. సంపన్నశ్రేణిపై వివాదాలూ పెరగొచ్చు.

విద్యా, ఉద్యోగ విషయాల్లో పరిణామాలన్నీ దక్షిణాదిన ఒకే రీతిలో జరుగుతూ బీసీల ప్రాతినిధ్యం జనాభా శాతానికి మించి పెరిగితే దాన్నొక నిశ్శబ్ద విప్లవంగానూ భావించొచ్చు! తమిళనాడులో లాగా రాజకీయాధికారం కూడా అగ్రకులాల చేజారితే సామాజిక పరివర్తన సంపూర్ణమవుతుంది! ఈ సామాజిక పరిణామంతో సమస్యలన్నీ తీరతాయా? దాన్నొక నిజమైన సామాజిక విప్లవంగా భావించొచ్చా? అన్నది అప్పటికీ పెద్ద ప్రశ్నగానే ఉంటుంది. ఉద్యోగాల్లో ప్రాతినిధ్యాన్ని, రాజకీయ అధికారంలో మార్పులను కులదృష్టితో చూస్తే తమిళ సమాజమే ఆదర్శం అవుతుంది. కానీ ఆర్థిక అసమానతలతో పాటు అనేక సామాజిక సమస్యలు అక్కడ ఇంకా ప్రబలంగానే ఉన్నాయి. కొన్ని కులాలకు అనుచిత ఆధిపత్యమూ ఉంది. సత్తనాథన్ బీసీ కమిషన్ ఆ విషయాన్ని 1970ల్లోనే స్పష్టంచేసింది. మానవాభివృద్ధి సూచికలో కొంత మెరుగుగానే ఉన్నా మొత్తంగా తమిళనాడును అద్భుత ఆదర్శ నమూనాగా భావించే పరిస్థితి లేదు. ఆర్థిక అసమానతల వల్ల ఒకే కులంలో అనేక వర్గాలు పుట్టుకొచ్చాయి. అందుకే ఒక కులం మొత్తాన్ని ఒక వర్గంగా భావించే పరిస్థితి వేగంగా కనుమరుగైపోతోంది.ఉత్తర%-%దక్షిణాది తేడాలకు సంబంధించి మరొక విషయాన్ని కూడా ప్రస్తావించుకోవచ్చు. ఉత్తరాదిన రాజకీయాల్లో వచ్చిన నిశ్శబ్ద విప్లవం ఉద్యోగాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెద్దగా పెంచలేదు.

# కార్పొరేట్లకు ఘనస్వాగతంగా 'ఆపరేషన్ కగార్'!



కశ్మీర్‌లో 370 ఆర్టికల్‌ను రద్దు చేసినా, మణిపూర్‌లో జాతుల మధ్య ఘర్షణలకు ఆజ్యం పోసినా, మావోయిస్టుల ఏరివేత కోసం ఇప్పుడు కేంద్రం 'ఆపరేషన్ కగార్' అంటూ పిలుపునిచ్చినా దీనంతటికీ ఒక్కటే కారణం%-% అక్కడి ప్రజలకు జీవనాధారమైన ఆవరణల నుంచి వారిని తరిమేయడం, అక్కడ నిక్షిప్తమైన సకల సంపదల్ని కార్పొరేట్లకు దోచిపెట్టడం. 2000వ దశకం నుంచి మధ్య భారతంలోని వివిధ రాష్ట్రాల్లో అడవులపై అక్కడ నిక్షిప్తమైన వివిధ రకాల్కెన సంపదలపై కార్పొరేట్ శక్తుల కన్ను పడింది. అప్పటికే దేశంలో పాలకులు ప్రవేశపెట్టిన ప్రైవేటీకరణ విధానాల రూపంలో వారికి ఆ సంపదల్ని సులభంగా కొల్లగొట్టుకుపోయే అవకాశాలు ఏర్పడ్డాయి. ఇదే అదనుగా ఆదివాసీలకు రక్షణగా నిలుస్తున్న అనేక చట్టాలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ వచ్చింది. ఇది చాలదన్నట్టు ఇప్పుడు మోదీ ప్రభుత్వం తలపెట్టిన 'ఆపరేషన్ కగార్' దండకారణ్యంలో నెత్తుటేర్లు పారిస్తోంది.


మావోయిస్టుల ఏరివేత అంటూ ప్రారంభించిన ఈ ఆపరేషన్ కగార్ వెనుక అటవీ సంపదల్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడమే ప్రధాన లక్ష్యంగా ఉన్నది. కార్పొరేట్ శక్తుల కనుసన్నల్లోకి చేరిన కేంద్ర ప్రభుత్వాలు వారి అడుగులకు మడుగులొత్తే క్రమంలో 2005లోనే సల్వాజుడం, 2009లో ఆపరేషన్ గ్రీన్ హంట్ చేపట్టాయి. దానికి కొనసాగింపుగానే ఇప్పుడు ఆపరేషన్ కగార్ మొదలైంది. ఈ పేరుతో దండకారణ్యంలో బహుళ జాతి కార్పొరేట్ కంపెనీల రాజ్యం ఏర్పాటుకు రంగం సిద్ధమైంది.

ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, జార?ండ్, మధ్యప్రదేశ్, ఒరిస్సాల్లో విస్తరించిన దండకారణ్యంలో వజ్రాలు, ఇనుము, సున్నపురాయి, బాక్సైట్, డోలమైట్ సహా 28 రకాల విలువైన ఖనిజాలున్నాయి. ఇండియన్ మినరల్స్ ఇయర్ బుక్%-%2021 అందించిన వివరాల మేరకు దేశంలోని మొత్తం తగరం నిల్వల్లో సుమారు 36 శాతం ఇక్కడే ఉన్నది. 20 శాతం ఇనుము, 20 శాతం బాక్సైట్, 18 శాతం బొగ్గు, 11 శాతం డోలమైట్, 4 శాతం వజ్రాలు, 4 శాతం సున్నపు రాయి ఉన్నట్టు తేలింది. దండకారణ్యంలోని ఈ ఖనిజ సంపదల్ని మొత్తం తవ్వుకునేందుకు కార్పొరేట్ శక్తులు చాలా కాలం నుంచి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. కార్పొరేట్ శక్తుల అండదండల కోసం పరితపిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ సంపదల తరలింపునకు అక్కడి ప్రజలు అడ్డం తగులుతున్నారనే బాధతో మావోయిస్టులను అంతం చేస్తామన్న పేరుతో ఆపరేషన్ కగార్ ప్రారంభించారనే వాదన బలం పుంజుకున్నది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దండకారణ్యంలో చేస్తున్న అభివృద్ధి పని ఏదయినా ఉన్నదంటే అది రోడ్లు వేయడం తప్ప మరొకటి కనిపించదు. పాఠశాలల నిర్మాణం, ఆరోగ్య కేంద్రాలు, అడవి బిడ్డలకు నివాసాలు... ఇతర కనీస వసతుల ఏర్పాటు వంటివి అస్సలు ప్రభుత్వాల దృష్టిలోనే లేవు. ఆదివాసీల ఆర్థిక, సామాజిక వెనుకబాటును రూపుమాపే ఏ చర్యలూ తీసుకోవడం లేదు. ఆకలి తీర్చడం, కనీస అక్షరాస్యత, పోషకాహార లోపానికి సంబంధించిన అనేక తీవ్రమైన సమస్యలు ఉన్నా అవేవీ పాలకులకు పట్టడం లేదు. కానీ జన సంచారం పెద్దగా లేని మారుమూల ప్రాంతాలకు కూడా ఆరు ల్కెన్ల రహదారులు వేస్తుండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ఇంత పెద్ద ఎత్తున రోడ్లు వేయడం, దీన్ని అభివృద్ధి కార్యక్రమం కింద చూపడం వెనుక పర్యావరణ విధ్వంసంతో పాటు అటవీ సందలను సులభంగా వేగంగా తరలించుకుపోవడమనే ఎజెండా ఉన్నదని సులభంగానే అర్థమవుతున్నది.ఇదే తరుణంలో దండకారణ్యంలో వందలకొద్దీ పోలీసు క్యాంపులు ఏర్పాటవడంతో ఆదివాసుల్లో భయోత్పాతం ఏర్పడింది. పారామిలటరీ దళాలు, కేంద్ర రిజర్వ్ పోలీసు దళం (సిఆర్‌పిఎఫ్), జిల్లా రిజర్వ్ గార్డులు (డిఆర్‌జి), సిఆర్‌పిఎఫ్‌కి చెందిన కోబ్రా (సిఒబిఆర్‌ఎ) వంటి వివిధ దళాలు అడవిలో తిష్టవేసి ఆదివాసీలకు భారత రాజ్యాంగం కల్పించిన రక్షణను దూరం చేస్తున్నాయి. దండకారణ్యాన్ని మావోయిస్టుల బారి నుండి విముక్తి చేయడం, అక్కడి ప్రజల్లో విశ్వాసాన్ని నింపడం, ఆ ప్రాంతాలకు భద్రత కల్పించడం కోసమే పోలీసు క్యాంపుల ఏర్పాటు అని ప్రభుత్వ పెద్దలు అంటున్నా అందులోని నిజం నేతి బీరకాయలోని నెయ్యి తీరునే ఉంది. భద్రత కల్పిస్తామంటూ ఏర్పాటైన క్యాంపులలోని సాయుధ బలగాలు ఆదివాసులను మావోయిస్టుల పేరుతో, వారి సానుభూతిపరులన్న పేరుతో నిత్యం వేధిస్తున్నారు. ఇన్ఫార్మర్లు పేరిట సామాన్యులను ఎన్‌కౌంటర్ చేస్తున్న, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దండకారణ్యంలో ప్రతి తొమ్మిది మంది ఆదివాసులకు ఒక సైనికుడి నిష్పత్తిలో మోహరింపు ఉన్నట్టు తెలుస్తోంది. కార్పొరేట్ వర్గాల దోపిడీకి రెడ్ కార్పెట్ వేయడం ఆపరేషన్ ముసుగులో జరుగుతున్న ఈ తతంగాన్ని మొత్తం పౌర సమాజంలో చర్చనీయాంశంగా మార్చి ఆదివాసీల హక్కులను పరిరక్షించే ఉద్యమాలకు ప్రజల నుంచి

## ఏది అసలైన ధ్యానం?

భక్తి



'ధ్యానం' అంటే రోజూ ఒక భంగిమలో కాసేపు కళ్ళు మూసుకొని, శ్వాస లాంటి ఏదో ఒక విషయం మీద దృష్టి నిలపడం అనే అభిప్రాయం చాలా బలంగా ఉంది. ఈ ప్రక్రియ వల్ల తాత్కాలికమైన ప్రశాంతత కలుగుతుందేమో కానీ... మనసులోని సంఘర్షణలు, జీవితంలో దుఃఖం మాత్రం తొలగిపోవడం లేదు. ఈ వాస్తవం మనందరికీ తెలుస్తూనే ఉంది. మరి ఏది అసలైన ధ్యానం? మనం ఏ విషయాన్నైనా మనసుతోనే గ్రహిస్తాం. అందుకే జీవితం గురించి స్పష్టత రావాలంటే... మనసు గురించి లోతుగా తెలియాలి. శరీరాన్ని అద్దంలో చూసుకోవడం మనకు అలవాటే. ఆ సమయంలో మన ఆకార వికారాలు మన అవగాహనలోకి వస్తాయి. అలాగే, మన మనసును మనమే అద్దంలో చూసుకోగలమా? దాని తీరుతెన్నులను సాక్షిలా గమనించగలమా? అవును. అటువంటి నిశితమైన, నిరంతరమైన పరిశీలనే ధ్యానం. మనసు మాయలు కనిపెట్టడమే ధ్యానం

**అరువు తెచ్చుకున్న జ్ఞానం**

దేవుడు, మత విశ్వాసాలు, జీవితం పట్ల దృక్పథం... ఇలా మన జీవితాన్ని నడిపే ముఖ్యమైన విషయాల పట్ల మనకున్న అభిప్రాయాల్లో ఎక్కువ శాతం మన అనుభవం లోంచి వచ్చినవి కావు. ఇది ఇతరుల నుంచి వచ్చిన 'సెకెండ్ హ్యాండ్' జ్ఞానం. అలా అనేకానేక ప్రభావాలు, నమ్మకాలు, అరువు తెచ్చుకున్న జ్ఞానంతో మన మనసు కండిషన్ (నిబద్ధీకరణ) అయిపోయింది. అలాంటి మనసు... దుమ్ము పట్టిన కళ్ళద్దాలలాంటిది. కళ్ళద్దాల మీద మురికి పేరుకుపోతే వాటి ద్వారా చుట్టూ ఉన్న ప్రపంచాన్ని సరిగ్గా చూడలేం. అలాగే, రకరకాల నిబద్ధీకరణలతో నిండిన మనసు వాస్తవాన్ని ఉన్నది ఉన్నట్టుగా చూడలేదు. సరైన నిర్ణయాలు తీసుకోవడంలో మనకు సహకరించలేదు. అలాంటి మనసు ఉన్నంతవరకూ... దుఃఖం, సంఘర్షణల నుంచి మనకు విముక్తి లేదు. సత్యం వైపు మనం ప్రయాణించే అవకాశమే లేదు. శరీరం మీద ఆచ్ఛాదనలు తొలగినప్పుడు అసలు రూపం బయటపడినట్టే... మనసు మీద ఏర్పడిన ప్రభావాల గురించి, నిబద్ధీకరణ పొరల గురించి స్పృహ కలిగినట్టైతే... అవి వాటంతట అవే తొలగిపోతాయి. అలాంటి అవగాహనతో మానసికంగా అనాచ్ఛాదితం కావడమే నిజమైన ధ్యాన సాధన. జీవితం అంటే వర్తమాన క్షణాల దొంతర అని మనకు తెలుసు. అయితే గతం తాలూకు జ్ఞాపకాలు-గాయాలు, భవిష్యత్తు గురించిన ఊహలు-భయాలు నిరంతరం వర్తమాన క్షణంలోకి చొచ్చుకువస్తూ ఉంటాయి. అంటే గడచిపోయిన కాలం, ఇంకా రాని భవిష్యత్తు అనేవి అత్యంత విలువైన, తాజాది అయిన ప్రస్తుత క్షణాన్ని కలుషితం చేస్తున్నాయన్నమాట. ఈ అవగాహనతో... ప్రతిక్షణంపై నిత్యం ఎరుక (అవేర్‌నెస్‌తో) కలిగి ఉండడం కూడా ధ్యానంలో భాగమే.

**స్వీయాన్వేషణ... సత్యాన్వేషణ**

"మనసు వేసే మోసపు వేషాలను కనిపెట్టడం, దాని తాలూకు కపటాన్ని కడిగి వేయడమే ధ్యానం" అంటారు ప్రఖ్యాత తత్త్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి. ప్రతి విషయాన్నీ ప్రశ్నించి, లోతుగా ఆలోచించి, సత్యాసత్యాలను బేరీజు వేసి తేల్చుకొనే సమయం, ఓపిక మనలో చాలామందికి ఉండవు. అందుకే ఎవరో ఇతరులు చెప్పిన జవాబులను ఇట్టే నమ్మేసి సమాధానపడమంటూ మనసు మభ్యపెడుతుంది. ఈ మాయకు లొంగకుండా అప్రమత్తంగా ఉండడం, దేనినైనా సొంత అన్వేషణ, స్వీయ అనుభవం ద్వారా తెలుసుకోవడం, తేల్చుకోవడం... ఇవన్నీ ధ్యానంలో భాగమే. నిజమైన ధ్యానం అంటే స్వీయాన్వేషణ... సత్యాన్వేషణ. తనను తాను తెలుసుకొనే ప్రయాణంలో భాగంగా మనసును నిశితంగా పరిశీలన చేయడమే నిజమైన ధ్యాన సాధన. వాహనం నడిపేవారి కళ్ళు, కళ్ళద్దాలు సరిగ్గా పని చేస్తేనే ప్రయాణం భద్రంగా సాగుతుంది. అలాగే జీవిత ప్రయాణం సవ్యంగా సాగాలంటే... స్పష్టంగా చూడగలిగే మనసు ద్వారానే కుదురుతుంది. నమ్మకాలు, గత జ్ఞానం తాలూకు దుమ్ము వదిలించుకోవడం ద్వారా తేటపడిన మనసు... ఉన్నదాన్ని ఉన్నట్టుగా చూడగలుగుతుంది. అంతర్గత సంఘర్షణలన్నిటినీ అంతం చేస్తుంది. అసత్యమైన వాటిని గుర్తించి, తొలగించుకొనే తీక్షణతను సంతరించుకుంటుంది. అలాంటి ధ్యానాత్మకమైన మనసే సత్యానికి ద్వారాలు తెరుస్తుంది.

## బొప్పాయి గింజలను ఇలా ఉపయోగిస్తే.. మరింత అందంగా ప్రకాశిస్తారు..

బొప్పాయి ఏ సీజన్‌లోనైనా లభించే పండ్లలో ఒకటి. తీపి రుచిగల బొప్పాయిలో అనేక పోషకాలు ఉన్నాయి. ఇందులో విటమిన్ ఎ, సి, ఇ, ఫోలేట్, మెగ్నీషియం, పొటాషియం, రాగి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి మన శరీరానికి మేలు చేస్తాయి. బొప్పాయి ఆరోగ్యానికి మంచిదని మనందరికీ తెలుసు. కానీ, బొప్పాయి గింజలు కూడా పండు లాగే చాలా ప్రయోజనకరంగా ఉంటాయని చాలా కొద్ది మందికి మాత్రమే



తెలుసు. నిజానికి, చాలా మంది బొప్పాయి తిని దాని గింజలను పారేస్తారు. కానీ పండు లాగే, దాని విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా మంచివి.

చర్మ సంరక్షణకు ఉపయోగం..బొప్పాయి గింజల్లో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది . ఇది చనిపోయిన చర్మ కణాలను తొలగిస్తుంది. అదనంగా, ఇది చనిపోయిన చర్మాన్ని క్లియర్ చేయడంలో, చర్మ తేమను కాపాడుకోవడంలో కూడా సహాయపడుతుంది. దీనితో పాటు, విత్తనాలలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు సి, ఎ కూడా ఉంటాయి. ఇవి చర్మాన్ని మెరిసేలా చేయడంలో, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. చర్మ సంరక్షణకు బొప్పాయి గింజలను ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం..

# అధ్యయనం చేయకుండానే రాసేస్తున్నారు!





నా అనుభవంలో అనువాదమే కష్టమనిపిస్తుంది. ఎందుకంటే – కొన్ని ఆలోచనలు, భావోద్వేగాలు, అనుభవాల సమాహారమే స్వతంత్ర రచన. వీటికి అనుగుణంగానే మన రచన సాగుతుంది. కానీ అనువాదంలో ఇంకో రచయిత ఆలోచనలు, భావోద్వేగాలు, అనుభవాలను ఆవాహన చేసుకోవాలి. వాటిని మన భాషలోకి తీసుకురావాలి. మూల రచన భావం చెడకూడదు. ఒక్క మాటలో చెప్పాలంటే మూల రచనలో పూర్తిగా నిమగ్నమైపోవాలి. మూల రచయిత భావనలలోనే బతకాలి. చాలా సందర్భాలలో అనువాద రచన పూర్తయినా... ఆ పాత్రలు ఇంకా వెంటాడుతూ ఉంటాయి.



ఇప్పుడు నాకు అవార్డు వచ్చిన 'ఈతచెట్టు దేవుడు'నే తీసుకుందాం. ఈ నవలలోని పాత్రలు చాలా లోతుగా ఉంటాయి. దీని రచన పూర్తయిన కాలం ఆ పాత్రలు నన్ను వెంటాడుతూనే ఉన్నాయి. అందుకే మూల రచన ఒడియా పాఠకులకు అంత దగ్గరయింది.

తెలుగు, ఒడియాలు మాత్రమే కాదు. ఇతర భారతీయ భాషా సాహిత్యంలో కూడా చాలా పోలికలు ఉంటాయి. భాషపరంగా ఎటువంటి సంబంధం ఉండకపోవచ్చు. కానీ సామాజికంగా అనేక విషయాలు ఒకే విధంగా ఉంటాయి. ఉదాహరణకు మనం తెలుగు ఆధునిక సాహితీ యుగానికి గురజాడను యుగకర్తగా చెప్పుకుంటాం కదా! గురజాడ జీవించిన సమయంలో ఒడియాలో ఫకీర్ మోహన్ సేనాపతి అని ఒక రచయిత ఉండేవారు. ఆయనను ఒడియా సాహితీ దిగ్గజంగా చెప్పుకోవచ్చు. ఆయన 'రేవతి' అనే ఒక కథ రాశారు. ఈ కథలో చిన్న చిన్న అమ్మాయిలను ముసలివాళ్లకు ఇచ్చి పెళ్లిచేయటం, డబ్బుల కోసం అమ్మాయిలను అమ్ముకోవటం ప్రధానమైన అంశాలు. గురజాడ 'కన్యాశుల్కం'లోని పాత్రల లాంటివే దీనిలో కూడా ఉంటాయి. వాస్తవానికి భాషాపరంగా తెలుగుకు, ఒడియాకు ఎటువంటి సంబంధం లేదు. కానీ ఒకే సమయంలో రెండు ప్రాంతాల్లో ఒకే రకమైన దురాచారాలు ఉన్నాయి. వాటిపై రచయితలు స్పందించారు. కేవలం ఈ రెండు భాషల్లోనే కాదు. ఇతర భాషాల్లో రచయితలు కూడా ఈ తరహా దురాచారాలపై స్పందించే ఉంటారు.

మంచి కృషి జరుగుతోంది. జరగటం లేదని చెప్పలేం. కానీ ఈ తరం వాళ్లు తెలుగు భాషకు, తెలుగు సాహిత్యానికి దూరం అవుతున్నారనేది నా అభిప్రాయం. గత మూడు దశాబ్దాలుగా తెలుగు చదివేవారి సంఖ్య తగ్గుతోంది. చిన్నప్పటి నుంచి ఇంగ్లీషు కాన్వెంట్స్‌లో చదువుతున్నారు. దీని వల్ల తెలుగు చదివేవారి సంఖ్య, రాసేవారి సంఖ్య తగ్గిపోతోంది. నా ఉద్దేశంలో ప్రస్తుతం ఎక్కువగా తెలుగు చదివేవారు 50లు దాటినవారే! ఎక్కువ మంది చదవకపోవటం వల్ల మంచి సాహిత్యం రావటం లేదు. అదే సమయంలో సాహితీపరంగా లోతైన అధ్యయనం చేసేవారి సంఖ్య తగ్గుతూ వస్తోంది. కొద్దిమంది చేస్తున్నారు. కానీ అది ప్రభావవంతంగా, సంతృప్తికరంగా ఉండటం లేదు. నా ఉద్దేశంలో పాతను ఎప్పుడూ మనం గౌరవించాలి. పాత మన భవిష్యత్తుకు పునాదిలాంటి. అందుకే తెలుగు సాహిత్యంలో ఉన్న రామాయణ, భారత, భాగవత గ్రంథాలతో పాటు ఇతర సాహిత్యాన్ని కూడా చదవాలి. ఆ గ్రంథాలలో ఉన్న మంచిని గ్రహించాలి. మంచిని గ్రహించాలంటే ముందు అధ్యయనం చేయాలి. అధ్యయనం చేయటానికి బాగా చదవాలి. ఇప్పుడు కొందరు అధ్యయనం చేయకుండా రాసేస్తున్నారు. ఈ విషయం తలుచుకున్నప్పుడు బాధగా అనిపిస్తుంది.

# నిద్రాభంగంతో పార్కిన్సన్స్



నిద్రలో గొంతులోని కండరాలు రిలాక్స్ అవుతూ, శ్వాస మార్గానికి అడ్డుపడి, శ్వాస పీల్చుకోడానికి వీలుగా తరచూ నిద్ర మెలకువ అవుతూ ఉండే సమస్యే, అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ ఆప్నియా. ఈ అంతరాయం శరీరంలో ఆక్సిజన్ మోతాదులను తగ్గించి, మెదడు పనితీరును ప్రభావితం చేస్తుంది. అయితే ఈ సమస్యకు పరిష్కారంగా సిపాప్ థెరపీ అందుబాటులోకొచ్చింది. మాస్క్ ద్వారా గాలి శ్వాసమార్గంలోకి ప్రవహిస్తూ, శ్వాసమార్గాన్ని తెరిచి ఉండే ఈ పరికరం వల్ల నిద్రాభంగం కలగకుండా కంటి నిండా నిద్రపోయే వీలుంటుంది. అయితే స్లీప్ ఆప్నియా సమస్యతో బాధపడేవారు, ఈ సమస్యను సకాలంలో గుర్తించలేక చికిత్సను ఆలస్యం చేస్తూ ఉంటారు. ఫలితంగా దీర్ఘ కాలంలో కేంద్ర నాడీ వ్యవస్థకు సంబంధించిన పార్కిన్సన్స్ రుగ్మత బారిన పడే ప్రమాదం ఉందని తాజా అధ్యయనాల్లో తేలింది. ఇందుకోసం పరిశోధక బృందం, స్లీప్ ఆప్నియాను కలిగిన ఉన్న 15 లక్షల మందికి చెందిన వైద్య నివేదికలను, ఆ సమస్య లేని వ్యక్తుల వైద్య నివేదికలతో సరిపోల్చినప్పుడు, స్లీప్ ఆప్నియాతో బాధపడుతూ సిపాప్ పరికరాన్ని ఉపయోగించని వ్యక్తులు అంతిమంగా పార్కిన్సన్స్ రుగ్మతకు గురవుతున్నట్టు తేలింది.

# క్షయ వల్ల పిల్లలు పుట్టరా?



క్షయవ్యాధితో దెబ్బ తినేది ఊపిరితిత్తులే కావచ్చు. కానీ, సత్వరమే చికిత్స తీసుకోకపోతే, ఆ బ్యాక్టీరియా రక్తం ద్వారా శరీరమంతా వ్యాపించి, మూత్రపిండాలు, గర్భసంచి, మెదడు కూడ దెబ్బ తినవచ్చు. వ్యాధి కారణంగా స్త్రీ, పురుషులు ఇద్దర్లోనూ సంతాన శక్తి తగ్గిపోవచ్చు. స్త్రీలల్లో క్షయ వ్యాధి గర్భసంచికి సోకినప్పుడు పిండం సరిగా ఏర్పడదు. మగవారిలో వీర్యకణం అండంలోకి ప్రవేశించేంత శక్తివంతంగా ఉండదు. ఈ వ్యాధి లక్షణాలు అంత త్వరగా బయటపడకపోయినా దాని ప్రభావం మాత్రం సంతానోత్పత్తి పైన పడుతుంది.

ఎంతో నిదానంగా వ్యాపించే ఈ వ్యాధితో స్త్రీలల్లో రుతుక్రమం తప్పడం, కలయిక సమయంలో నొప్పి కలగడం వంటి ఇబ్బందులు మొదలవుతాయి. మగవారిలో వీర్యకణాల కదలికలు తగ్గడం, హార్మోన్లు సరిగా విడుదల కాకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. కొందరిలో మంట, దురద ఏర్పడి, అంగస్తంభనకు అంతరాయం ఏర్పడుతుంది.

ఒకసారి క్షయ వ్యాధి సోకిన చాలా మంది స్త్రీలు ఇక తల్లిని కాగలనో లేదోనని ఆందోళనపడుతుంటారు. కానీ, లక్షణాలు బయల్పడిన వెంటనే వైద్యులను కలిసి, సరైన చికిత్స తీసుకుంటే గర్భధారణ సాధ్యపడుతుంది. ప్రసవంతో క్షయవ్యాధి బిడ్డకు సంక్రమిస్తుందేమోనని భయపడి, కొందరు తల్లులు బిడ్డకు పాలివ్వడం మానేస్తారు. నిజానికి, క్షయ అనేది తల్లిపాల వల్ల కాదు, తల్లి శ్వాస వ ల్ల వస్తుంది. అందువల్ల ముఖానికి మాస్క్ వేసుకుని, నిస్సంకోచంగా బిడ్డకు పాలివ్వవచ్చు.

సాధారణంగా సరైన పోషకాహారం తీసుకోనివాళ్లు, వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోయి క్షయ వ్యా?ధికి గురవుతుంటారు. అందువల్ల చికిత్స సమయంలో మందులే సమస్తం అనుకోకుండా, మద్యం, మాంసం, తీపి పదార్థాలు మానేసి, ఐరన్, విటమిన్- డి అధికంగా ఉండే ఆహార పదార్థాలు విరివిగా తీసుకోవాలి. సరైన పోషకాలు శరీరానికి అందకపోతే, మందులేవీ పనిచేయక శరీరం మరికొన్ని ఇతర ఇన్‌ఫెక్షన్ల బారిన పడవచ్చు. దానివల్ల వ్యాధి నుంచి పూర్తిగా కోలుకోడానికి మరింత సమయం పట్టవచ్చు.

# సేవే పరమావధి



సమాజానికి మొదటి గురువు... మహిళ. వారికి ఉన్న గొప్ప బలం... మాతృత్వం. సృష్టిని కొనసాగించడం కోసం, భావి తరాలను తీర్చిదిద్దడం కోసం భగవంతుడు అది వారికి ఇచ్చిన వరం, బాధ్యత కూడా. తల్లులు ప్రయత్నించినట్టయితే, తమ పిల్లల్లో మన ఘనమైన సంప్రదాయం గురించి ఆలోచనలు నాటుకొనేలా చేయగలరు. ఆడపిల్లలను, మహిళలను గౌరవించడం ఎంత ముఖ్యమనే పాఠాలు నేర్పగలరు. వారు సరైన పరిస్థితులు సృష్టించినప్పుడు... పిల్లలు ఆదర్శవంతులైన పౌరులుగా ఎదుగుతారు. మన సంస్కృతిపట్ల ఆపేక్షను వారిలో కలిగించగలం. వారి వ్యక్తిత్వాలను సమున్నతంగా రూపుదిద్దగలం. మనిషికి సంబంధించిన చాలా అంశాలను అతనిలోని జన్యువులు నిర్ధారిస్తాయని సైన్స్ చెబుతోంది. కానీ పెరుగుతున్న పిల్లలపై తల్లి, ఇల్లు, పరిసరాలు, పరిస్థితులు చూపే ప్రభావం చాలా పెద్దది.

ఈ రోజు మహిళలు జీవితాల్లో ఎలా పురోభివృద్ధి సాధించాలా అనేది మాత్రమే ఆలోచిస్తున్నారు. అది మంచిదే. మహిళలు అన్ని రంగాల్లో కచ్చితంగా ముందుకు సాగాల్సిందే. కానీ, అప్పుడప్పుడు ఆగి, వెనక్కి తిరిగి చూసుకోవడం కూడా మంచిది. ఎందుకంటే వారి వెనుక వారిని అనుసరించే, అనుకరించే పిల్లలు ఉంటారు. రేపటి సమాజం శక్తి, సౌందర్యం, పరిమళం... వీటన్నిటినీ నిర్ణయించేది నేటి తల్లులే. తల్లి పాలు పిల్లల శరీరానికి పోషకాలు అందించడమే కాదు, వారి మెదడు, తెలివితేటలు, హృదయం అభివృద్ధి చెందడానికి కూడా దోహదం చేస్తాయి. అదేవిధంగా, ఒక ఆదర్శమూర్తిగా తల్లి నేర్పే జీవిత పాఠాలు, విలువలు పిల్లలకు వారు భవిష్యత్తులో ఉపయోగించుకోగలిగే బలాన్నీ, ధైర్యాన్ని అందిస్తాయి. కేవలం తల్లి పాత్ర గురించి ఇంతగా చెప్పడానికి కారణం ఏమిటంటే... మహిళ బలం ఆమె మాతృత్వంలోనే ఉంది. మాతృత్వం అనేది లోకాన్ని రూపాంతరీకరించే ఒక శక్తి. ఇతరుల హృదయాలను అర్థం చేసుకోవడం ద్వారా ఆ శక్తి పని చేస్తుంది. మహిళలో స్వతస్సిద్ధంగా ఉండే ఈ మమకారం చాలా విలువైనది.మహిళలు నిస్సహాయులో, వేరేవారిపై ఆధారపడేవారో కాదు. వారికి సింహాల్లా గర్జించే ధైర్యం, శక్తి ఉన్నాయి. వారు వేరొకరు వెలిగించే కొవ్వొత్తులలాంటివారు కాదు. స్వయంప్రకాశకత్వం కలిగిన సూర్యుడులాంటివారు. సరైన అవకాశాలు, స్వేచ్ఛ లభిస్తే వారు అద్భుతాలు చెయ్యగలరు. తెలివితేటల్లో కానీ, సామర్థ్యంలో కానీ మహిళలు పురుషులకు ఏమాత్రం తక్కువ కాదు. ఎలాంటి పనినైనా చక్కగా నిర్వర్తించగలిగే సంకల్పబలం, సృజనాత్మక శక్తి వారికి ఉన్నాయి. ఏ రంగంలోనైనా వారు అత్యుత్తమ శిఖరాలు సాగించగలరు. ఆధ్యాత్మిక రంగానికి కూడా ఇది వర్తిస్తుంది. దీన్ని సాధించడానికి స్వచ్ఛమైన హృదయం, మేథోపరమైన సామర్థ్యం ఉండాలి. ఏ పనినైనా సానుకూల దృక్పథంతో ప్రారంభించాలి. ఆరంభం మంచిగా ఉంటే... అది మంచిగా కొనసాగుతుంది, ముగింపు సైతం మంచిగానే ఉంటుంది. దీనికి సాధన కావాలి. అలా సాధన చేసే క్రమంలో సహనం కలుగుతుంది, తమ పట్ల విశ్వాసం, తోటివారి పట్ల ప్రేమ బలపడతాయి. అయితే ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఏ రంగంలోనైనా నాయకత్వం అంటే ఆధిపత్యం కోసమో, నియంత్రణ కోసమో కాకూడదు. ఇతరులకు ప్రేమతో, ఆప్యాయతతో సేవ చెయ్యడమే మనకు పరమావధి కావాలి.

# అధిక చక్కెర చేటు



చక్కెరలో పోషకాలు ఉండవు. అయినా అందరం తీపిని ఇష్టంగా తింటాం. అయితే కొందరు తీపి పదార్థాలను విపరీతంగా తింటూ ఉంటారు. ఇలాంటి అలవాటుతో ఒరిగే నష్టాల గురించి తెలుసుకుందాం!

**ఆకలి పెరుగుతుంది**

చక్కెర ద్వారా శరీరంలోకి ఎక్కువ క్యాలరీలు చేరడం వల్ల ఆకలి పెరుగుతుంది. తీపితో రుచి మొగ్గలు సంతృప్తి పడినా పొట్ట నిండదు. ప్రాథమిక పోషకాలు లోపించే శుద్ధి చేసిన పదార్థాలు ఎక్కువగా తినడం వల్ల శరీరం చక్కెరను ఖర్చు చేసుకుని వెంటనే ఆకలిని పెంచుతుంది. దాంతో అదనపు ఆహారంతో అదనపు క్యాలరీలు శరీరంలోకి చేరుకుంటాయి.

చికాకు పెరుగుతుంది

అదనపు చక్కెరతో చికాకు, ఆందోళనలు పెరుగుతాయి. అలాగే అదనపు చక్కెరలు జోడించిన పదార్థాలు తినడం వల్ల ఇన్‌ఫ్లమేషన్ పెరుగుతుంది. భావోద్వేగాలు అదుపు తప్పుతాయి. మానసిక కుంగుబాటు కూడా వేధిస్తుంది

నిస్సత్తువ ఆవరిస్తుంది

శరీరం చక్కెరను సులభంగా శోషించుకుంటుంది. త్వరగా జీర్ణమైపోతుంది. దాంతో సులభంగా నిస్సత్తువ ఆవరిస్తుంది. త్వరిత శక్తిని అందిస్తుంది కాబట్టే ఎంత తీపి తిన్నా తిన్న అరగంటకే నిస్సత్తువం వేధిస్తుంది.

తీపి మీద యావ

మనసు చక్కెర వైపే లాగుతోందంటే మనం చక్కెరకు బానిసలమయ్యామని అర్థం. చక్కెర మెదడులో ఉత్పత్తయ్యే హ్యాపీ హార్మోన్‌ను ప్రేరేపిస్తుంది. కాబట్టి చక్కెర తిన్న వెంటనే కలిగే సంతృప్తికి వ్యసనపరులుగా మారిపోతాం! పదే పదే ఆ సంతృప్తిని పొందడం కోసం మళ్లీ మళ్లీ తీపి కోసం ఆరాటపడతాం!

అధిక రక్తపోటు

అధిక చక్కెర అ?ధిక రక్తపోటుకు దారి తీస్తుంది. చక్కెర వల్ల, కొలెస్ట్రాల్ లాంటి కొవ్వులు రక్తనాళాల్లోని లోపలి గోడలకు అతుక్కుపోయి, రక్తనాళాలను గట్టిపరుస్తాయి. దాంతో రక్తపోటు పెరుగుతుంది.

కీళ్ల నొప్పులు

చక్కెర కీళ్ల నొప్పులను పెంచుతుంది. వాపు, నొప్పులకు దారి తీస్తుంది. తీపి పదార్థాల వల్ల కీళ్ల నొప్పుల సమస్య మరింత పెరిగినట్టు, రుమటాయిడ్ ఆర్థ్రయిటిసతో బాధపడే వారు పేర్కొన్నట్టు అధ్యయనాలు చెప్తున్నాయి.

# దిండు లేకుండా పడుకోవడమే మేలు..!



రాత్రిపూట తల కింద దిండు పెట్టుకోకుండా పడుకోవడమే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. దీనివల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు తీరుతాయని చెబుతున్నారు.

దిండు మీద తల పెట్టి నిద్రించడం వల్ల మెడపై ఒత్తిడి పెరుగుతుంది. మెడనొప్పి, మెడ పట్టేయడం లాంటివి ఎదురవుతూ ఉంటాయి. అదే దిండు లేకుండా పడుకుంటే మెడ సరైన స్థితిలో ఉండి విశ్రాంతి పొందుతుంది.

దిండు వేసుకోకుండా పడుకుంటే వెన్నెముక సరైన ఆకృతిలో ఉంటుంది. వీపు నొప్పి, నడుము నొప్పి తగ్గుతాయి.

దిండు లేకుండా పడుకోవడం వల్ల తల నుంచి పాదాల వరకూ రక్తప్రసరణ ఒక క్రమ పద్దతిలో వేగంగా జరుగుతుంది. దీనివల్ల శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. గుండె పని తీరు మెరుగుపడుతుంది.

దిండు వేసుకుని పడుకుంటే మఖభాగాలన్నీ రాపిడీకి గురై నుదుటి మీద చెంపలపై ముడుతలు వస్తాయి. మొటిమలు, గుల్లల సమస్య కూడా పెరుగుతుంది.

దిండు వల్ల కురుల సమస్యలు ఏర్పడతాయి. తలలో చుండ్రు పెరుగుతుంది. సమతలంగా లేని దిండు వేసుకోవడం వల్ల శిరోజాలకు రాపిడీ పెరిగి అవి చిక్కు పడడమే కాకుండా రాలిపోతాయి.

దిండు లేకుండా పడుకుంటే మానసిక ఒత్తిడి, అలసట తగ్గుతాయి. ప్రశాంతమైన నిద్ర లభిస్తుంది. ఉదయం లేవగానే ఉత్సాహంగా ఉంటుంది.

# నవభూమి

www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

10 హైదరాబాద్ శనివారం 22 మార్చి 2025


## బిజినెస్



## వరుసగా ఐదో రోజూ లాభాలే.. 77 వేలు దాటిన సెన్సెక్స్..



**న్యూఢిల్లీ-నవభూమి:** భారీ నష్టాల నుంచి దేశీయ స్టాక్ మార్కెట్లు రికవరీ బాట పట్టాయి. ఇటీవల వరుస నష్టాలతో కునారిల్లిన దేశీయ సూచీలు లాభాలను ఆర్జిస్తున్నాయి. వరుసగా ఐదో రోజు కూడా లాభాలతోనే ముగిశాయి. ఆకర్షణీయంగా ఉన్న హెవీ వెయిట్ షేర్లతో పాటు మిడ్, స్మాల్ క్యాప్ విభాగాల్లో కొనుగోళ్లు మార్కెట్లను పరుగులు తీయిస్తున్నాయి. అంతర్జాతీయంగా బలహీన సంకేతాలు ఉన్నప్పటికీ, చాలా స్టాక్స్ ఆకర్షణీయంగా ఉండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో పయనించాయి. గురువారం ముగింపు (76, 348)తో పోల్చుకుంటే శుక్రవారం ఉదయం 200 పాయింట్ల నష్టంతో ప్రారంభమైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల బాట పట్టింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ముఖ్యంగా ఎనర్జీ, ఫైనాన్సియల్, ఆటో స్టాక్స్ బాగా లాభపడ్డాయి. దీంతో సెన్సెక్స్ చాలా రోజుల తర్వాత 77 వేలను కూడా దాటింది. చివరకు సెన్సెక్స్ 557 పాయింట్ల లాభంతో 76, 905 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 159 పాయింట్ల లాభంతో 23, 350 వద్ద స్థిరపడింది.సెన్సెక్స్‌లో మనప్పురం ఫైనాన్స్, బీఎస్ఈ లిమిటెడ్, హింద్ పెట్రో, టిటాగర్ షేర్లు లాభాలను ఆర్జించాయి. జిందాల్ స్టెయిన్‌లెస్, వోల్టాస్, నాల్కో, సీజీ పవర్ షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 706 పాయింట్లు ఎగబాకింది. బ్యాంక్ నిఫ్టీ 530 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.97 గా ఉంది.

## గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం యూజర్లకు బిగ్ అలర్ట్..




**న్యూఢిల్లీ-నవభూమి:** ఈ రోజుల్లో చిన్న మొత్తాలకు ఆన్‌లైన్ చెల్లింపు చాలా సాధారణ విషయంగా మారింది. వెంట క్యాష్ తీసుకెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రజల జీవితాలను సులభతరం చేశాయి డిజిటల్ పేమెంట్స్. దేశంలో చాలా మంది ఇప్పుడు UPI ద్వారానే చెల్లింపులు చేస్తున్నారు. కానీ, దీంతో పాటు సైబర్ నేరాల కేసులు కూడా రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రజల ఫోన్ల నుంచి ఏదొక మార్గంలో సొమ్ము కాజేస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏప్రిల్ 1, 2025 నుండి కొత్త నియమాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. దాని ప్రకారం ఈ మొబైల్ నెంబర్లలో యూపీఐ సేవలు నిలిపివేస్తోంది. అయితే, యూజర్లు వెంటనే ఈ పనిచేస్తే డిజిటల్ పేమెంట్స్ ఆగిపోవు.యూపీఐ కొత్త రూల్స్ ఏంటి..ఏప్రిల్ 1 నుంచి గూగుల్ పే, ఫోన్ పే పేటీఎం ఇలా ఏ యాప్‌ల ద్వారా ఈ యూజర్లు డిజిటల్ చెల్లింపులు చేయలేరు. కొత్త నిబంధనల ప్రకారం సర్వీసెస్ వాడే ప్రతి ఒక్కరూ తమ ఫోన్ నెంబర్ బ్యాంక్ ఖాతాతో తప్పక లింక్ చేసుకోవాలి. బ్యాంకు ఖాతాలకు లింక్ చేయబడిన మొబైల్ నంబర్లు యాక్టివ్‌గా లేకపోతే అలాంటి నెంబర్లు వెంటనే తొలగించాలని బ్యాంకులు, UPI ఆధారిత యాప్‌లను నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆదేశించింది. ఒకవేళ మీ బ్యాంకు అకౌంట్‌కు వాడుకలో లేని మొబైల్ నెంబర్ ఇచ్చి ఉన్నట్లయితే యూపీఐ ఏప్రిల్ 1, 2025 నుంచి సేవలు ఆగిపోవచ్చు.

**ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారు?**

సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో NPCI ఈ నిర్ణయం తీసుకుంది. పనిచేయని మొబైల్ నంబర్లు బ్యాంకింగ్, వ్యవస్థలతో లింక్ చేయడం వల్ల సైబర్ నేరగాళ్లు సాంకేతిక లోపాలను వాడుకుని యూజర్లను దోపిడి చేస్తున్నారని వెల్లడించింది. టెలికాం ప్రొవైడర్లు గతంలో వినియోగదారులు వాడిన నంబర్లను వేరొకరికి తిరిగి కేటాయించినప్పుడు సైబర్ మోసానికి గురయ్యే ఆస్కారం ఉంది. పౌరుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అదీగాక, UPI లావాదేవీలను సులభతరం చేయడానికి మీ బ్యాంక్ ఖాతాకు యాక్టివ్ మొబైల్ నంబర్‌ను లింక్ చేయడం చాలా ముఖ్యం. చెల్లింపుల సమయంలో ఈ నంబర్ కీలకమైన ఐడెంటిఫైయర్‌గా పనిచేస్తుంది. మనం ఎవరికి చెల్లింపులు చేస్తున్నామో నిర్ధారిస్తుంది. అదే ఇన్ యాక్టివ్‌లో ఉన్న నెంబర్ మరొక వ్యక్తికి కేటాయిస్తే చెల్లింపుల్లో వైఫల్యాలు తలెత్తవచ్చు. లేదా సైబర్ నేరగాళ్లు మన చెల్లింపులు తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయవచ్చు.

మీరు ఏమి చేయాలి?..మీ బ్యాంక్ ఖాతాకు లింక్ చేసిన మొబైల్ నంబర్ యాక్టివ్‌గా లేకపోయినా లేదా చాలాకాలంగా రీఛార్జ్ చేయకపోయినా ముందుగా ఆ నంబర్ ఇప్పటికీ మీ పేరుతో యాక్టివ్‌గా ఉందో లేదో నిర్ధారించుకోండి. మీ టెలికాం ప్రొవైడర్ (జియో, ఎయిర్‌టెల్, విఐ, లేదా బిఎస్ఎన్ఎల్ వంటివి)ను కలిసి తనిఖీ చేసుకోండి. యాక్టివ్‌గా ఉంటే సరి. లేకపోతే వెంటనే రీ-యాక్టివేట్ చేయండి. మీ పేరుతో లేకపోతే వెంటనే కొత్త మొబైల్ నెంబర్‌ని మీ బ్యాంక్ ఖాతాకు లింక్ చేసుకోండి.

## పసిడి ప్రియులకు షాక్..



**న్యూఢిల్లీ-నవభూమి:** బిజినెస్ న్యూస్: బంగారం ధర శుక్రవారం స్వల్పంగా పెరిగింది గోల్డ్ ధరలు ప్రపంచ బంగారం ధరలపై ఆధారపడి ఉంటాయి, ద్రవ్యోల్బణం, ప్రపంచ ధరలలో మార్పు, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాల ద్వారా ఇవి ప్రభావితమవుతాయి. గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ నగరంలో బంగారం ధరలు స్థిరంగా ఉండటం లేదు. గతేడాదితో పోలిస్తే భారీగానే పెరుగుతూ వస్తోంది. అయితే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ (%తీబఎజూ%) రెండోసారి పగ్గాలు చేపట్టిన తర్వాత పసిడి ధర పెరిగింది. ఆయన తీసుకుంటున్న వరస సంచలన నిర్ణయాలతో అంతర్జాతీయ మార్కెట్లు బెంబేలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మదుపరులంతా గోల్డ్‌ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నారు. దిగుమతి సుంకాలను ట్రంప్ భారీగా పెంచారు. దీంతో పెట్టుబడుదారులంతా ఒక్కసారిగా పసిడి వైపు మ్నొగ్గు చూపడంతో గోల్డ్ ధర రోజు రోజుకు పెరుగుతోంది.హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం గ్రాముకు రూపాయి పెరిగి 10 గ్రాముల ధర రూ. 83,110గా ఉంది. అలాగే 24 క్యారెట్ల బంగారం గ్రాముకు రూపాయి పెరిగి 10 గ్రాముల ధర రూ. 90,670గా ఉంది.

దేశవ్యాప్తంగా బంగారం (22, 24 క్యారెట్ల) ధరలు ఎలా ఉన్నాయంటే..

కోల్‌కతా- రూ.83,110, రూ.90,670
చెన్నై- రూ.83,110, రూ.90,670
బెంగళూరు- రూ.83,110, రూ.90,670
పుణె- రూ.రూ.83,110, రూ.90,720
అహ్మదాబాద్- రూ.83,160, రూ.90,720
భోపాల్- రూ.83,160, రూ.90,720
కోయంబత్తూర్- రూ.83,110, రూ.90,670
పట్నా- రూ.83,160, రూ.90,720
సూరత్- రూ.83,160, రూ.90,720
పుదుచ్చేరి- రూ.83,110, రూ.90,670

వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

హైదరాబాద్‌లో కేజీ వెండి దర రూ. 1,14,200గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ.1,05,200కు చేరింది. ఆర్థిక రాజధాని ముంబైలో కేజీ రేటు రూ.1,05,200గా ఉంది. ఇక విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో కిలో వెండి ధర రూ. 1,14,200 వద్ద కొనసాగుతోంది.

## భారతదేశంలోని "మిస్సింగ్ మిడిల్" కోసం నివా బుపా 'రైజ్' ప్రారంభం




**న్యూఢిల్లీ-నవభూమి:** భారతదేశంలోని ప్రముఖ ఆరోగ్య బీమా సంస్థలలో ఒకటైన నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (గతంలో మాక్స్ బుపా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ అని వ్యవహరించేవారు) 'రైజ్'ను అందుబాటులోకి తీసుకువచ్చింది- ఇది భారతదేశపు "మిస్సింగ్ మిడిల్" కోసం నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను మరింత అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ఆరోగ్య బీమా పథకం. విలువ, ఫ్లెక్సిబిలిటీని వశ్యతను అందించే పరిశ్రమలోని పలు మొదటి లక్షణాలతో, 'రైజ్' ఆరోగ్య బీమాలో స్థోమతను, అందుబాటును పునర్నిర్వచించనుంది.భారతదేశంలోని పెద్ద, చిన్న నగరాల్లో నివసించే మధ్యతరగతి విభాగానికి చెందిన వినియోగదారులతో వారి జీవనశైలి, అవసరాలను, ప్రాధాన్యతలను అర్థం చేసుకునేందుకు సమగ్ర వినియోగదారుల అవసరాలను పరిగణనలోకి తీసుకున్న అనంతరం "రైజ్"ను రూపొందించారు. ఈ బృందంలోని వ్యక్తులు కాలానుగుణ ఆదాయాన్ని కలిగి ఉన్నారని, చక్కని ప్రాథమిక ప్రైవేట్ ఆరోగ్య సంరక్షణ లేకపోవడం వల్ల వారి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు స్పష్టమైన ప్రయోజనాల కోసం చూస్తున్నారని వారితో మాట్లాడినప్పుడు వారి అభిప్రాయాలు ఈ అంశాలను వెల్లడించాయి. ఈ ఇన్‌సైట్ల ఆధారంగా, నివా బుపా ఒక సరసమైన, అనుకూలకరమైన ఆరోగ్య బీమా ఉత్పత్తిని సృష్టించింది. ఇది వినియోగదారులకు సమగ్ర కవరేజీని అందించడమే కాకుండా ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రిలో లేదా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందాలనుకుంటున్నారా అని ఎంచుకునే అవకాశాన్ని కూడా అందిస్తుంది. ఇది, అపరిమిత డిజిటల్ కన్సల్టేషన్లు, వారి సౌలభ్యానికి అనుగుణంగా ప్రీమియం చెల్లించే ఎంపికతో కలిపి 'రైజ్' ఈ వినియోగదారుల విభాగానికి సరిగ్గా సరిపోయే ఆరోగ్య బీమా పథకంగా ఉంటుంది. భారతదేశంలో, అక్టోబర్ 2021లో ప్రచురించిన నీతి ఆయోగ్ నివేదిక ద్వారా నిర్వచించబడిన "మిస్సింగ్ మిడిల్" జనాభా, ప్రభుత్వ ప్రాయోజిత ఆరోగ్య పథకాలకు అర్హత సాధించడానికి ఎక్కువ సంపాదించే వ్యక్తులను సూచిస్తుంది. కానీ, ప్రైవేట్ ఆరోగ్య బీమా ప్రీమియంను భరించగలిగే వారి సంఖ్య చాలా తక్కువ. దాదాపు 40 కోట్ల మంది భారతీయులను కలిగి ఉన్న ఈ విభాగం, మధ్యతరగతి ప్రజలలో గణనీయమైన భాగాన్ని కలిగి ఉంది. వైద్య అత్యవసర సమయాల్లో వారు అధిక ఆరోగ్య సంరక్షణ ఖర్చుల ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్నప్పటికీ తగినంత కవరేజ్ లేకపోవడంతో తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారు. సరసమైన ఆరోగ్య బీమా అందుబాటులో లేకుండా, ఈ సమూహంలోని చాలా మంది వ్యక్తులు తమ పొదుపులను తగ్గించడం లేదా వైద్య ఖర్చులను కవర్ చేసుకునేందుకు రుణాలు తీసుకుంటున్నారు. ఇది దీర్ఘకాలిక ఆర్థిక అస్థిరతకు దారితీస్తుంది. భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ ఫలితాలను మెరుగుపరచడానికి, వైద్య రుణాన్ని నివారించడానికి మరియు ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడానికి "మిస్సింగ్ మిడిల్" వారికి సరసమైన ఆరోగ్య బీమాను విస్తరించడం చాలా అవసరం. 'రైజ్' అనేది భారతదేశంలోని "మిస్సింగ్ మిడిల్" కోసం సరిపోని కవరేజ్ అంతరాన్ని తగ్గించేందుకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఈ కస్టమర్ విభాగాన్ని ఆకర్షించేందుకు ప్రత్యేకమైన అనుకూలీకరించిన ప్రయోజనాలను ఇది అందిస్తుంది. రైజ్ ముఖ్య లక్షణాలు:

ఫ్లెక్సీ-పే బెనిఫిట్: భారతదేశ జనాభాలో గణనీయమైన భాగం అనధికారిక రంగంలో పనిచేస్తున్నారుబీ స్వయం ఉపాధి పొందేవారు, చిన్న వ్యాపారాలు కలిగి ఉంటారు, రోజువారీ వేతనాలు సంపాదించేవారు మరియు గిగ్ వర్కర్లుబీ వీరు అస్థిరమైన నెలవారీ ఆదాయాన్ని కలిగి ఉంటారు. ఈ సమూహానికి భరించగలిగే సామర్థ్యాన్ని అందించేందుకు, మొట్టమొదటిసారిగా ఆరోగ్య బీమా కవర్ కొనుగోలుకు కోసం ఫ్లెక్సీ-పేమెంట్ అందుబాటులోకి వచ్చింది. దీనిలో వినియోగదారులు ప్రీమియం మొత్తంలో కేవలం 20% టోకెన్ చెల్లించడం ద్వారా తమ పాలసీని ప్రారంభించవచ్చు. పాలసీ వ్యవధిలో ఎప్పుడైనా మిగిలిన మొత్తాన్ని చెల్లించవచ్చు. వారు చెల్లింపులను ఎంత త్వరగా పూర్తి చేస్తే, వారికి అంత ఎక్కువ తగ్గింపు లభిస్తుంది.

ఉదాహరణ- మొత్తం రూ.10,000 ప్రీమియం కోసం, కస్టమర్ పాలసీని ప్రారంభించేందుకు, మరియు పాలసీ వ్యవధిలో ఎప్పుడైనా బ్యాలెన్స్ ప్రీమియం చెల్లించడానికి రూ.2000 (రూ.10,000లో 20%) టోకెన్ మొత్తాన్ని చెల్లించాలి. పాలసీని యాక్టివ్‌గా ఉంచడానికి, వినియోగదారుడు నెలవారీ సబ్‌స్క్రిప్షన్‌గా రూ.400 (రూ.8000 బ్యాలెన్స్ ప్రీమియంలో 5%) చెల్లించాలి.

## ఎంజీ మోటార్ ఇండియా వారి మొత్తం ఈవీ అమ్మకాలలో దాదాపు సగం కొనుగోలు చేసిన దక్షిణ భారతదేశం




**న్యూఢిల్లీ-నవభూమి:** CY 2024లో తమ EVలలో దాదాపు సగం యూనిట్లను దక్షిణ భారతదేశం మార్కెట్ కొనుగోలు చేసిందని JSW MG మోటార్ ఇండియా, దేశంలో ప్రముఖ ఎలక్ట్రిక్ కారు తయారీదారు ప్రకటించింది. VAHANAతెలియచేసిన వివరాల ప్రకారం, భారతదేశం అంతటా మొత్తం 22,646 యూనిట్లను కంపెనీ విక్రయించగా వాటిలో 10,698 యూనిట్లు దక్షిణ భారతదేశంలో మాత్రమే విక్రయించబడ్డాయి.JSW MG మోటార్ ఇండియా వారి EVని అత్యధికంగా కొనుగోలు చేసిన రాష్ట్రాలలో కర్ణాటక ప్రథమ స్థానంలో ఉండగా ఈ సమయంలో తదుపరి స్థానాలలో తెలంగాణ, కేరళ రాష్ట్రాలు ఉన్నాయి. అలాంటి ప్రభావితపరిచే అమ్మకాల సంఖ్యలు, ఈ రాష్ట్రాలలో MG EVల పై కస్టమర్లకు పెరుగుతున్న నమ్మకాన్ని మరియు శక్తివంతమైన మార్కెట్ ఉనికిని సూచిస్తున్నాయి. JSW MG మోటార్ ఇండియా వారి %జుఎ% పోర్ట్ ఫోలియో కస్టమర్ల విస్తృత శ్రేణి అవసరాలను తీర్చడాన్ని కొనసాగిస్తోంది.

మోటార్ ఇండియా సేల్స్ సమాచారం 2024

యావత్ భారతదేశంలో మొత్తం EV అమ్మకాలు 22,646

దక్షిణ భారతదేశంలో మొత్తం అమ్మకాలు 10,698

దక్షిణాది తోడ్పాటు47.2%

MG Windsor రూ.9.99 లక్షలకి ం బ్యాటరీ యాజ్-ఏ-సర్వీస్ ఏ రూ. 3.9/కిమీతో ప్రారంభమైంది మరియు తమ మొత్తం ధరలు మరియు ప్యాకేజింగ్ తో భారతదేశంలోని కారు బయ్యర్లను ఆకర్షించింది. ఫలితంగా, భారతదేశంలో ఇది ఉత్తమంగా విక్రయించబడే EVగా అభివృద్ధి చెందింది. MG Comet ఆకర్షణీయమైన రూ. 4.99లక్షల ధరకి ం బ్యాటరీ-యాజ్-ఏ సర్వీస్ ఏ 2.5/కిమీకి ప్రారంభమైంది మరియు భారతదేశంలో స్ట్రీట్-స్మార్ట్ కారుగా నిలిచింది, కస్టమర్లు ట్రాఫిక్ ను స్టైల్ గా దాటడానికి వీలు కల్పించింది. ఈ స్టైలిష్ గా రూపకల్పన చేయబడిన కారు ఆధునిక డిజైన్ ను కలిగి ఉంది మరియు మెరుగుపరచబడిన సౌకర్యం మరియు ఆధునిక టెక్ ఫీచర్లను కలిగి ఉంది.

MG ZS EV భారతదేశపు మొదటి స్వచ్ఛమైన ఎలక్ట్రిక్ ఇంటర్నెట్ SUV, ఇది రూ.13.99 లక్షలకు ప్రారంభమవుతోందిం బ్యాటరీ-యాజ్-ఏ-సర్వీస్ గా రూ. 4.5/కిమీకి లభిస్తోంది. 50.3kWH ఆధునిక బ్యాటరీ ప్యాక్ తో MG ZS EV లభిస్తోంది. దీనిని ఒక్కసారి ఛార్జీ చేస్తే 461 కిమీ ప్రయాణిం చగలదు. శ్రేణిలో ఉత్తమమైన 176 PS పవర్ ను అందించే శక్తివంతమైన మోటార్ ను కలిగి ఉంది మరియు కేవలం 8.5 సెకండ్లలో 100 గంటకు/ కిమీ వేగంతో ప్రయాణిస్తుంది. ఫ్లాగ్ షిప్ ఎలక్ట్రిక్ SUV ప్రిస్మాటిక్ సెల్ బ్యాటరీతో లభిస్తోంది. ఇది మెరుగైన రేంజ్ మరియు జీవిత కాలాన్ని అందించే ఉన్నతమైన ఎనర్జీ డెన్సిటీని కలిగి ఉంది.

## 10 లగ్జరీ అపార్ట్‌మెంట్స్ కొనుగోలు చేసిన లిక్కర్ కంపెనీ..



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రముఖ పానీయాల ఉత్పత్తి సంస్థ (బేవరేజెస్ కంపెనీ) హెర్మెస్ డిస్టిలరీ ముంబైలో భారీ పెట్టుబడి పెట్టింది. దక్షిణ ముంబైలోని మెరైన్ లైన్స్‌లో రూ. 200 కోట్లతో 10 లగ్జరీ అపార్ట్‌మెంట్లను కొనుగోలు చేసింది. నిర్మాణంలో ఉన్న ప్రెస్టైజ్ ఓషియన్ టవర్‌లో 37 నుండి 41 అంతస్తుల మధ్య ఈ అపార్ట్‌మెంట్లు ఉన్నాయి. వీటి మొత్తం విస్తీర్ణం 25,650 చదరపు అడుగులు. ఒక్కో అపార్ట్‌మెంట్ విలువ రూ. 19.39 కోట్ల నుండి రూ. 20.54 కోట్ల వరకు ఉంది. ఈ కొనుగోలుకు సంబంధించిన స్టాంప్ డ్యూటీ కింద రూ. 11.96 కోట్లు చెల్లించినట్లు సమాచారం. హెర్మెస్ డిస్టిలరీ కొనుగోలు చేసిన ప్రతి అపార్ట్‌మెంట్ 2,482 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో ఉంది. దీంట్లో యూనిట్లు అందుబాటులో ఉన్నాయి. రెరా డేటా ప్రకారం.. ఇది కొత్తగా ప్రారంభించిన ప్రాజెక్ట్ అని తెలుస్తోంది.ఈ ఒప్పందంలో భాగంగా, హెర్మెస్ డిస్టిలరీకి 30 కార్ పార్కింగ్ స్థలాలు లభిస్తాయి. ఈ లగ్జరీ రెసిడెన్షియల్ టవర్ 2.3 ఎకరాల విస్తీర్ణంలో సముద్ర తీరానికి దగ్గరగా ఉంది. స్క్వేర్ యార్డ్స్ ద్వారా లభించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను బట్టి ఈ వివరాలు వెల్లడయ్యాయి. 2025, జనవరి 2నే ఈ ట్రాన్సాక్షన్‌కు సంబంధించి రిజిస్ట్రేషన్ జరిగినట్లు తెలిసింది. ఈ విషయానికి సంబంధించి ఎకనామిక్ టైమ్స్.. హెర్మెస్ డిస్టిలరీని, ప్రాజెక్ట్ డెవలపర్ ప్రెస్టైజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్‌ను సంప్రదించింది. కానీ వారి నుంచి ఎలాంటి సమాధానం రాలేదు.

ఇక హెర్మెస్ డిస్టిలరీ ప్రైవేట్ లిమిటెడ్ 2008లో స్థాపించారు. ఇది కర్ణాటక బెల్గాంలోని ప్రముఖ ఆల్కహాలిక్ బేవరేజెస్ తయారీ సంస్థ. ఇది విస్కీ, వోడ్కా, రమ్, బ్రాండీ వంటి పానీయాలను ఉత్పత్తి చేస్తుంది. సంస్థ అంక్లీ-రాయభాగ్ రోడ్, రాయభాగ్, బెల్గాంలోని తయారీ కేంద్రం నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తోంది.అధిక ఆదాయం ఉన్న వ్యక్తులకు రియల్ ఎస్టేట్.. పెట్టుబడులకు మంచి ఎంపికగా కొనసాగుతోంది. సంపన్నులు, పారిశ్రామికవేత్తలు, సినీ ప్రముఖులు, క్రీడాకారులు ఆస్తులను కొనుగోలు చేస్తున్నారు. వీటిని వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించడంతో పాటు, తమ సంపదను పెంచుకునేందుకు పెట్టుబడులుగా భావిస్తున్నారు. ముంబైలోని మెరైన్ లైన్స్‌లో హెర్మెస్ డిస్టిలరీ చేసిన ఈ పెట్టుబడి రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు ఊతమిస్తుందని.. ఇది ఇతర పెట్టుబడిదారులను ఆకర్షిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. దక్షిణ ముంబైలోని అత్యంత ఖరీదైన రెసిడెన్షియల్ ప్రాంతాలలో ఒకటి. ఈ ప్రాంతం.. కర్ఫ్గేట్, ఫోర్ట్ వంటి కీలక వ్యాపార హబ్స్‌కు సమీపంలో ఉంది.

## మ్యూచువల్ ఫండ్స్‌లో.. నెలకు రూ.11 వేలు పొదుపు చేస్తే 20 ఏళ్లలో ఎంతొస్తుంది?



**న్యూఢిల్లీ-**మ్యూచువల్ ఫండ్స్‌లో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌కి మంచి ఆదరణ లభిస్తోంది. దీర్ఘకాలంలో హైరిటర్న్స్ కోరుకునేవారు సిప్ ద్వారా పొదుపు చేస్తున్నారు. ఇందులో కాంపౌండింగ్ మ్యాజిక్ పని చేస్తుంది. అంటే వడ్డీపైన వడ్డీ జనరేట్ అవుతూ పెద్ద మొత్తంలో కార్పస్ ఏర్పడుతుంది. లాంగ్ టర్మ్‌లో ఎక్కువ సంపద సృష్టించేందుకు సిప్ పెట్టుబడి సాయపడుతుంది. అయితే సిప్‌లో స్ట్రాటజీలు మారుతుంటాయి. కొంత మంది మంత్లీ సిప్ పెద్ద మొత్తంలో పెడుతుంటారు. మరికొందరి తక్కువ మొత్తంలో సిప్ చేస్తుంటారు. టెన్యూర్ ఎక్కువ కాలం ఎంచుకుంటారు. వీటిలో ఏ స్ట్రాటజీతో ఎక్కువ ప్రయోజనం ఉంటుందో తెలుసుకుందాం.

నెలకు రూ. 11,000 సిప్‌తో 20 ఏళ్లకు ఎంతొస్తుంది?

ప్రతి నెలా రూ. 11 వేల చొప్పున సిప్ పెట్టుబడి పెట్టారు అనుకుందాం. 20 ఏళ్ల పాటు పెట్టుబడిని కొనసాగించి వార్షిక రాబడి 12 శాతం మేర అంచనా వేయొచ్చు. 20 ఏళ్ల తర్వాత కార్పస్ విలువ రూ. 1.0 కోట్లు అవుతుంది. ఇందులో పెట్టుబడి మొత్తం విలువ రూ. 26.40 లక్షలు మాత్రమే. లాభం రూ. 83.51 లక్షలుగా అందుతుంది. నెలకు రూ. 11 వేల పొదుపుతో 20 ఏళ్ల కోటీశ్వరులు కావాలన్న కలను మ్యూచువల్ ఫండ్స్ ద్వారా నెరవేర్చుకోవచ్చు. అయితే వార్షిక రాబడి కనీసం 12 శాతం వస్తేనే ఇది సాధ్యమవుతుందని గమనించాలి. తక్కువ రాబడి ఉంటే వచ్చే ఆదాయం తగ్గుతుంది. కానీ, కొన్ని సార్లు 12 శాతం కంటే ఎక్కువ రిటర్నులు రావచ్చు. దీంతో వచ్చే ఆదాయం సైతం పెరుగుతుంది.

**రూ. 8800 సిప్‌తో 25 ఏళ్లు ఇన్వెస్ట్ చేస్తే..**

నెల నెలా ఇన్వెస్ట్ చేసే సిప్ మొత్తం తగ్గినప్పటికీ టెన్యూర్ ఎక్కువగా ఉంటే వచ్చే రాబడి అధికంగా ఉంటుంది. మీరు నెలకు రూ. 8,800 చొప్పున సిప్ ద్వారా 25 ఏళ్ల పాటు పెట్టుడి పెట్టారు అనుకుందాం. మీకు సగటున వార్షిక ఆదాయం 12 శాతం వచ్చినట్లయితే మొత్తం కార్పస్ రూ. 1.67 కోట్లు అవుతుంది. ఇందులో పెట్టుబడి రూ. 26.40 లక్షలు మాత్రమే. దానిపై లాభం రూ. 1.41 కోట్లు అవుతుంది.

పైన పేర్కొన్న రెండు వ్యూహాల్లో పెట్టుబడి రూ. 26.40 లక్షలు మాత్రమే కానీ వచ్చే రిటర్నుల్లో చాలా తేడా కనిపిస్తుంది. రూ. 11 వేల సిప్ 20 ఏళ్లు కొనసాగిస్తే రూ. 83.51 లక్షలు లాభం రాగా రూ. 8,800 సిప్ 25 ఏళ్లు కొనసాగిస్తే రూ. 1.41 కోట్ల లాభం వచ్చింది. అంటే ఇక్కడ సమయం అనేది కీలకంగా మారుతుంది. చక్రవడ్డీలో మ్యాజికే ఇదే. ప్రతి సంవత్సరం వచ్చే వడ్డీపైనా మళ్లీ వడ్డీ వస్తుంది. టెన్యూర్ పెరిగే కొద్దీ లాభాలూ పెరుగుతాయి.

## ఒప్పో ఎఫ్29 సిరీస్ స్మార్ట్‌ఫోన్స్



**హైదరాబాద్-నవభూమి:** స్మార్ట్ ఫోన్స్ తయారీ సంస్థ ఒప్పో ఇండియా.. మార్కెట్లోకి సరికొత్త మిడ్-రేంజ్ ఫోన్లను తీసుకువచ్చింది. ఒప్పో ఎఫ్29 5జీ, ఒప్పో ఎఫ్29 ప్రో 5జీ పేరుతో ఈ స్మార్ట్‌ఫోన్స్‌ను విడుదల చేసింది. దేశంలోని అన్ని రకాలైన వాతావరణ పరిస్థితులను తట్టుకునే విధంగా ఈ ఫోన్ల ను ఐపీ66, ఐపీ68, ఐపీ69 ప్రమాణాలతో తీసుకువచ్చినట్లు ఒప్పో ఇండియా ప్రొడక్ట్ కమ్యూనికేషన్స్ హెడ్ సావియో డిసౌజా వెల్లడించారు. బెంగళూరులోని ఎస్‌జీఎస్ (సొసైటీ జనరల్ డి సర్వియలెన్స్)లో ఈ ఎఫ్29 సిరీస్ స్మార్ట్‌ఫోన్ల ఐపీ ప్రమాణాలను పరీక్షించినట్లు పేర్కొన్నారు. దుమ్ము ధూళి, అధిక ఉష్ణోగ్రతలను తట్టుకోవటంతో పాటు వర్షంలో తడిచినా, నీటిలో పడినా రక్షణ కల్పించేలా ఈ స్టాండర్డ్స్ ఉంటాయని ఆయన తెలిపారు. ఉత్తరప్రదేశ్, గ్రేటర్ నోయిడాలోని ప్లాంట్‌లో ఈ స్మార్ట్‌ఫోన్స్ ఉత్పత్తి చేస్తున్నట్లు డిసౌజా పేర్కొన్నారు. ఒప్పో ఎఫ్27 సిరీస్ తీసుకువచ్చిన సమయంలో అమ్మకాలు 30 శాతం మేర పెరిగాయని, ఎఫ్29 సిరీసకు అదే స్థాయిలో స్పందన వస్తుందని అంచనా వేస్తున్నట్లు డిసౌజా తెలిపారు.

ఈ నెల 27 నుంచి ఎఫ్29 5జీ మోడల్, ప్రో మోడల్ ఏప్రిల్ 1 నుంచి మార్కెట్లో అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఫీచర్లు: ఈ రెండు స్మార్ట్‌ఫోన్స్‌ను 6.7 అంగుళాల ఫుల్ హెచ్‌డీ-అమోలెడ్ స్క్రీన్‌తో ఒప్పో తీసుకువచ్చింది. ఇందులో ఎఫ్29 ప్రో 5జీ.. మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ఎనర్జీ చిప్ ప్రాసెసర్‌తో తీసుకురాగా ఎఫ్29 5జీని క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 6 జెనరేషన్ 1 ప్రాసెసర్‌తో తీసుకువచ్చింది. 50ఎంపీ ప్రైమరీ కెమెరా, 16 ఎంపీ సెల్ఫీ కెమెరా ఈ ఫోన్ల ప్రత్యేకతలు. వేరియంట్స్: ఒప్పో ఎఫ్29 5జీ.. 8జీబీ రామ్ం128జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ.23,999గా ఉండగా 8జీబీం256 జీబీతో కూడిన ఫోన్ ధర రూ.25,999గా ఉంది. కాగా ఎఫ్29 ప్రో 5జీ రూ.27,999 (8జీబీం128జీబీ), రూ.29,999 (8జీబీం256జీబీ), రూ.31,999 (12 జీబీం256జీబీ)ధరతో అందుబాటులో ఉండనుంది.

## ఓలా ఎలక్ట్రిక్‌కు మరో షాక్





**న్యూఢిల్లీ-నవభూమి:** ఓలా ఎలక్ట్రిక్ ప్రకటించిన విక్రయ గణాంకాలు, వాస్తవ రిజిస్ట్రేషన్లలో భారీ వ్యత్యాసంతో పాటు కంపెనీపై పెరుగుతున్న ఫిర్యాదులపై దర్యాప్తు జరిపి, 15 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఏఆర్ఏఐ)ను కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ కోరినట్లు తెలిసింది. ఈ ఏడాది ఫిబ్రవరి నెలకు వాహన్ పోర్టల్‌లో కేవలం 8,652 ఓలా ఎలక్ట్రిక్ స్కూటర్ల రిజిస్ట్రేషన్లు నమోదు కాగా.. కంపెనీ మాత్రం ఆ నెలలో 25,000కు పైగా వాహనాలను విక్రయించినట్లు ప్రకటించింది. ఈ నెలలోనూ 20వ తేదీవరకు కంపెనీ రిజిస్ట్రేషన్లు 11,781 యూనిట్లుగా నమోదయ్యాయి. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్రం ప్రకటించిన ఫేమ్ రెండో విడత పథకంతో పాటు పీఎం ఈ-డ్రైవ్ స్కీమ్ లబ్ధిదారుల్లో ఓలా ఎలక్ట్రిక్ ఒకటి. భారీ పరిశ్రమల శాఖ పర్యవేక్షణ పరిధిలోని సర్టిఫికేషన్, టెస్టింగ్ ఏజెన్సీ అయిన ఏఆర్ఏఐనే ఓలా ఎలక్ట్రిక్‌కు ఈ పథకాలకు సంబంధించిన అర్హత పత్రం జారీ చేసింది.

అందుకే కంపెనీపై దర్యాప్తు చేపట్టాలని కేంద్రం ఏఆర్ఏఐని నిర్దేశించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. వాహనాల్లో తయారీ లోపాలు, వాహన సర్వీసింగ్ సేవలు అందుబాటులో లేకపోవడంపై కస్టమర్ల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఏజెన్సీ సీసీపీఏ ఇప్పటికే ఓలా ఎలక్ట్రిక్‌పై దర్యాప్తునకు ఆదేశించింది.

## జీనోమ్ వ్యాలీలో సీజీటీ కేంద్రం

**హైదరాబాద్ -నవభూమి:** హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో సెల్, జీన్ థెరపీ (సీజీటీ), వైరల్ వెక్టార్ తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (బీబీఐఎల్) ప్రకటించింది. దీంతో సరసమైన ధరల్లో వ్యాక్సిన్ల అభివృద్ధి, తయారీ నుంచి రీజెనరేటివ్, పర్సనలైజ్డ్ థెరపీల విభాగంలోకి తమ నైపుణ్యాలను విస్తరించినట్టయిందని తెలిపింది. సుమారు రూ.650 కోట్ల (7.5 కోట్ల డాలర్లు)తో ఈ ప్లాంట్‌ను నెలకొల్పినట్లు బీబీఐఎల్ వెల్లడించింది. జీన్, సెల్ థెరపీలకు శాస్త్రీయంగా ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి క్యాన్సర్ రోగులకు రక్షణ కల్పించేందుకు ఇది సహాయకారి అవుతుందని పేర్కొంది. 50,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ అత్యాధునిక సీజీటీ కేంద్రం బీబీఐఎల్ ప్రయాణంలో ఒక మైలురాయి అని భారత్ బయోటెక్ చైర్మన్ కృష్ణ ఎల్లా అన్నారు.



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11 | హైదరాబాద్ శనివారం 22 । మార్చి । 2025

## అంతా బాగుంది కానీ.. అదొక్కటే సమస్య.. భారత్‌తో సత్సంబంధాలపై ట్రంప్



**న్యూయార్క్/వాషింగ్టన్-నవభూమి:** 'భారత్‌తో అమెరికాకు మంచి సంబంధాలే ఉన్నాయి. కానీ ఆ దేశంతో నాకున్నది ఒక్కటే సమస్య. అది ప్రపంచంలో అత్యధికంగా టారిఫ్‌లు విధిస్తున్న దేశాల్లో ఒకటి అవడమే' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. వచ్చే నెల ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై ప్రతీకార సుంకాలుంటాయని ట్రంప్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా వస్తూత్పత్తులపై ఎంత సుంకాలు వేస్తున్నారో.. అంతే సుంకాలు ఆయా దేశాల వస్తూత్పత్తులపై వేస్తామంటున్నారు ట్రంప్. ఈ నేపథ్యంలో స్థానిక బ్రిట్‌బర్ట్ న్యూస్‌కు తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో భారత్‌తో అమెరికాకున్న సంబంధాలపై ట్రంప్ మాట్లాడారు. ఈ క్రమంలోనే గత నెల ప్రధాని నరేంద్ర మోదీతో వైట్‌హౌజ్‌లో జరిగిన సమావేశం గురించి అడిగిన ప్రశ్నకు పైవిధంగా బదులిచ్చారు. ఇక ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ ఎకనామిక్ కారిడర్ (ఐఎంఈసీ)పై మాట్లాడుతూ.. 'అదో అద్భుతమైన దేశాల కూటమి. వాణిజ్యంలో మనకు హాని కలిగిస్తున్న దేశాలకు ధీటైన జవాబివ్వాలని అవి కలిసి పనిచేస్తున్నాయి.మాకూ వాణిజ్యంలో శక్తివంతమైన భాగస్వామ్య దేశాలున్నాయి' అన్నారు. కానీ ఇకపై అమెరికాకు ఏ భాగస్వాములూ చెడు చేయనివ్వమన్నారు. ఇందులోభాగంగానే భారత్, ఐరోపా దేశాలు అమెరికా నుంచి తమ దేశాల్లోకి దిగుమతి అవుతున్న వస్తూత్పత్తులపై అధికంగా టారిఫ్‌లు వేస్తున్నాయని దుయ్యబట్టారు. గతంలోనూ 'ఇండియా టారిఫ్ కింగ్' అని ట్రంప్ మండిపడ్డ విషయం తెలిసిందే.

## జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో నోట్ల కట్టలు.. సుప్రీం కీలక ఆదేశాలు






**న్యూఢిల్లీ-నవభూమి:** ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై అంతర్గత దర్యాప్తునకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ యశ్వంత్ వర్మపై ఢిల్లీ హైకోర్టు సీజే నుంచి నివేదిక కోరింది సుప్రీంకోర్టు. కాగా.. వర్మ నివాసంలో అగ్నిప్రమాదం చోటు చేసుకోగా.. మంటలార్పేందుకు వెళ్లిన అగ్నిమాపక సిబ్బందిక వర్మ నివాసంలో కోట్ల కొద్దీ డబ్బుల కట్టలు బయటపడ్డాయి. సుమారు 50 కోట్ల వరకూ నోట్ల కట్టలు బయటపడ్డాయని ఐటీ వర్గాలు చెబుతున్నాయి. ఇంత మొత్తం ఎవరివన్న దానిపై కూడా దర్యాప్తు జరపాలని సుప్రీం ధర్మాసనం నిర్ణయించింది.ఈ నెల 14న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ బంగ్లాలో అగ్నిప్రమాదం సంభవించింది. ఇంట్లో మంటలు వ్యాపించాయంటూ ఆయన కుటుంబసభ్యులు అగ్నిమాపక సిబ్బంది సమాచారం అందించారు. వెంటనే ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పుతున్న సమయంలో ఒక రూంలో మొత్తం డబ్బుల కట్టలు ఉండటాన్ని సిబ్బంది గుర్తించారు. మంటల్లో దాదాపు ఐదారు కోట్లు కూడా దగ్ధమైనట్లు తెలుస్తోంది. అయితే మిగిలిన మొత్తం డబ్బుల కట్టలను ఫైర్ సిబ్బంది ఫోటోలు తీసి ఇన్‌చార్జికు పంపించగా.. ఆయన ఢిల్లీ కమిషనర్‌కు పంపినట్లు సమాచారం. వెంటనే ఢిల్లీ కమిషనర్ ఈ ఫోటోలను కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షాకు పంపించారని.. ప్రధాని దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లగా ఆ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్న మోదీ దీనిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. దీంతో ఐటీ అధికారులు రంగంలోకి దిగి ఎఫ్ఐఆర్‌ను నమోదు అయినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. ఈ డబ్బులు తనవి కాదంటూ జస్టిస్ వర్మ కూడా బుకాయించినట్లు తెలుస్తోంది.

మరోవైపు ఈ విషయంపై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆగ్రహం వ్యక్తం చేశారు. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం స్పందించి ఆయన్ను మరో హైకోర్టుకు బదిలీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే ఇంత పెద్ద వ్యవహారంలో బదిలీ మాత్రమే సరిపోదని, ఆయనను వెంటనే రాజీనామా చేయాలని ఆదేశించాలని కొలీజియంలోని కొంతమంది సభ్యులు పట్టుబట్టినట్లు తెలుస్తోంది. అయితే రాజీనామా చేసేందుకు యశ్వంత్ వర్మ నిరాకరించినట్లు సమాచారం. ఓ న్యాయమూర్తి వద్ద ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు దొరకడం న్యాయచరిత్రలో, న్యాయవర్గాల్లో సంచలనంగా మారింది. ఈ క్రమంలో ఈ వ్యవహారంపై అంతర్గత విచారణకు సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.

## కొడనాడు వ్యవహారంలో ఇంటర్ పోల్ నివేదిక



**చెన్నై- నవభూమి:** తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలితకు చెందిన కొడనాడు ఎస్టేట్ హత్యకు సంబంధించి 'ఇంటర్‌పోల్' విచారణ నివేదిక కోసం వేచి ఉన్నామని ప్రభుత్వం తరపున న్యాయవాది తెలియజేశారు. జయలలితకు ఊటీ సమీపంలో కొడనాడు ఎస్టేట్ పేరుతో పెద్దపెద్ద భవనాలున్నాయి.

**కొడనాడు వ్యవహారంలో ఇంటర్ పోల్ నివేదిక**

చెన్నై: కొడనాడుహత్యకు సంబంధించి 'ఇంటర్‌పోల్' విచారణ నివేదిక కోసం వేచి ఉన్నామని ప్రభుత్వం తరపున న్యాయవాది తెలియజేశారు. ఊటీ సెషన్స్ కోర్టులో కొడనాడు హత్య, దోపిడీ కేసు విచారణ సాగుతోంది. ఏడేళ్లుగా కొనసాగుతున్న ఈ కేసు విచారణ సీబీసీఐడీకి అప్పగించారు. ఈ కేసు బుధవారం న్యాయమూర్తి మురళిధరన్ విచారించారు. ఈ కేసులో నేరారోపణ ఎదుర్కొంటున్న జితిన్‌జాయ్ విచారణకు హాజరయ్యాడు.హత్య, దోపిడీ కేసు విచారణ కొనసాగుతోందని, ఇంటర్‌పోల్ విచారణ నివేదిక ఇంకా లభించలేదని, అందువల్ల అదనపు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం తరపున హాజరైన న్యాయవాదులు షాజహాన్, కనకరాజ్ న్యాయమూర్తిని అభ్యర్థించారు. ప్రభుత్వ విజ్ఞప్తి పరిగణలోకి తీసుకున్న న్యాయమూర్తి, కేసు తదుపరి విచారణ ఏప్రిల్ 23వ తేదీకి వాయిదావేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

## మళ్లీ.. చిరుత సంచారం..



**బెంగళూరు-నవభూమి:** నగర సమీపంలోని మలియాబాద్ అటవీ పరిసరాల్లో మరోసారి చిరుత కలకలం చెలరేగింది. గురువారం తెల్లవారు జామున గ్రామానికి చెందిన గేదె దూడను చిరుత చంపి వేయడంతో ఒక్కసారిగా గ్రామంలో భయానక వాతావరణం నెలకొంది. కొన్నాళ్ల క్రితం చిరుత సంచరిస్తున్నట్లు గ్రామస్థులు చేసిన ఫిర్యాదుపై నిఘా ఏర్పాటు చేసి బోను అమర్చిన అటవీ శాఖ అధికారులు నెల రోజుల క్రితం ఒక చిరుతను బంధించారు.చిరుత బంధించిన వెంటనే ఊపిరి పీల్చుకున్న ప్రజలు ఆ సంగతే మరిచిపోయి ఉన్న తరుణంలో మరో సారి గేదెను చిరుత బలిగొనడం కలకలం రేపింది. ఈ సందర్భంగా కొంతమంది గ్రామస్థులు బుధవారం సాయంత్రం తాము పొలాల నుంచి తిరిగి ఉస్తుండగా చిరుత జాడలు కనిపించాయంటూ చెప్పడం ఒక్క సారిగా గ్రామంలో కలకల రేగింది. దీంతో ప్రజలు రాత్రి వేళ బయటికెళ్లాలంటే భయం పడే పరిస్థితి తలెత్తింది. కొన్ని పెంపుడు జంతువులను సైతం ప్రజలు ఇళ్లల్లో కట్టివేసుకోవడం గమనార్హం.ఇప్పటికే అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన గ్రామస్థులు నిఘా ఏర్పాటు చేసి తమకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. గ్రామ పరిసరాలు పూర్తిగా దట్టమైన అడువులు ఉండడం వల్లే తమకు ఈ ప్రమాదం ఉందంటూ గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. దీని పై స్పందించిన జిల్లా అటవీ శాఖ అధికారి గ్రామస్థులు రాత్రివేళ బయటికి వెళ్లవద్దని ఇప్పటికే ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసి పెట్రోలింగ్ సిబ్బందిని కూడా పెంచామన్నారు. తప్పనిసరిగా చిరుతను బంధిస్తామని ఈ విషయంలో గ్రామస్థులు ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు.

# నడిరోడ్డుపై మహిళ వింత ప్రవర్తన.. అందరూ చూస్తుండగా..



**న్యూఢిల్లీ-నవభూమి:**ఇంటర్ నెట్ వాడకం పెరిగిపోయిన తర్వాత జనాల ఎంటర్‌టైన్‌మెంట్‌కు కొదువ లేకుండా పోయింది. ఎక్కడో అమెరికాలోని పల్లెటూళ్లో జరిగే సంఘటనను.. ఇక్కడ అమలాపురంలో కూర్చుని చూసేస్తున్నారు. జెట్ స్పీడులో సమాచారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది. మరీ ముఖ్యంగా వీడియో కంటెంట్ ఇంటర్ నెట్‌ను షేక్ చేసేస్తోంది. ప్రతీ రోజు ఏదో ఒక వింత సంఘటన వైరల్‌గా మారి, జనాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. తాజాగా, ఓ మహిళకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో రచ్చ చేస్తోంది. ఆ వీడియోను చూస్తున్న జనం ఆశ్చర్యంతో పాటు షాక్ కూడా అవుతున్నారు. రోడ్డుపై కూర్చున్న ఆ మహిళ అందరినీ ఆశ్చర్యపరిచేలా చాలా వింతగా ప్రవర్తించింది. ఇంతకీ ఏం జరిగిందంటే..

ఉత్తర ప్రదేశ్‌లోని లక్నోలో.. లోహియా అనే హాస్పిటల్ ఉంది. బుధవారం రాత్రి 11 గంటల సమయంలో ఓ మహిళ హాస్పిటల్‌ముందున్న రోడ్డుపై కూర్చుంది. నడిరోడ్డుపై కూర్చుని వింతగా ప్రవర్తించటం మొదలెట్టింది. తలను గిరగిరా తిప్పుతూ ఉంది. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 20 నిమిషాల పాటు అలా తల తిప్పుతూనే ఉంది. కొన్నిసార్లు చేతుల్ని కూడా తిప్పుతూ ఉంది. ఆ మహిళ రోడ్డు మీద కూర్చుండిపోవటంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. రోడ్డు పక్కన వెళుతున్న జనం పెద్ద ఎత్తున పోగయ్యారు. ఆమె ఎందుకలా చేస్తోందో తెలీక అక్కడున్న జనమంతా ఆశ్చర్యంతో చూస్తూ ఉండిపోయారు. కొద్దిసేపటి తర్వాత పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న పోలీసులు చాలా కష్టపడి ఆమెను పక్కకు తీసుకువచ్చారు.

ఆమె అడ్రస్ కనుక్కునే పడ్డారు. ఇక, ఓ వ్యక్తి ఆ మహిళ వింత ప్రవర్తనకు సంబంధించిన దృశ్యాలను వీడియో తీశాడు. ఆ వీడియోను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశాడు. ఆ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక, ఆ వీడియోపై స్పందిస్తున్న నెటిజన్లు.. ' ఆమె ఏదైనా మానసిక రోగంతో బాధపడుతూ ఉన్నట్లు ఉంది'.. ' పాపం.. ఇలాంటి వారిని చూస్తే జాలేస్తుంది'..' ఆమె మానసికస్థితి బాలేదు. వెంటనే డాక్టర్‌కు చూపించండి' అంటూ కామెంట్లు చేస్తున్నారు.

## అసమానత్వం, వివక్షపై నిజం నిగ్గుతేలాలి..
### కులగణనపై మళ్లీ రాహుల్ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ-నవభూమి:**'ప్రముఖ విద్యావేత్త, ఆర్థికవేత్త, దళిత అంశాలపై నిపుణుడు, తెలంగాణలో కులగణనపై అధ్యయన కమిటీ సభ్యుడు ప్రొఫెసర్ థోరట్‌తో సమగ్రమైన చర్చ జరిపాను. మహద్ సత్యాగహ పైన, అడ్మినిస్ట్రేషన్, విద్య, బ్యూరోక్రసీ, వనరుల విషయంలో దళితులు జరుపుతున్న పోరాటంపైన చర్చించడం జరిగింది" అని రాహుల్ తెలిపారు. ఇది సమానత్వం, గౌరవానికి సంబంధించిన పోరాటమని, 98 ఏళ్ల క్రితం మొదలైన ఈ పోరాటం ఇప్పటికీ కొనసాగుతోందని అన్నారు. అసమానత్వం, వివక్షపై నిజానిజాలు బయటపడాలంటే కులగణన అనేది కీలకమైన అడుగు అవుతుందని, దీనిని వ్యతిరేకిస్తున్నా వారు మాత్రం నిజాలు బయటపడరాదని కోరుకుంటున్నారని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కల ఇప్పటికీ అసంపూర్తిగానే మిలిగిపోయిందని, ఇది గతానికి చెందిన పోరాటం మాత్రమే కాదని, ఇప్పటికీ పోరాటం సాగుతోందని, పూర్తి శక్తియుక్తులతో అంతా కలిసి పోరాడాలని రాహుల్ అన్నారు.రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ మండిపాటురాహుల్ వ్యాఖ్యలను బీజేపీ తప్పికొట్టింది. రాహుల్ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ ఆశ్రితపక్షపాతం, ఫ్యూడల్ మనస్తత్వాన్ని చాటుతోందని ఆ పార్టీ నేత సీఆర్ కేశవన్ అన్నారు. ప్రజాజీవితంలో కఠోర శ్రమతో ఎంతో పేరు తెచ్చుకున్న ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ నేతలను నిరంతరం అవమానపరచే చరిత్ర కాంగ్రెస్‌దని విమర్శించారు.

## తెలుగులో మాట్లాడినా మావైపు కన్నెత్తి చూడరు..



**చెన్నై- నవభూమి:** తమిళంతోపాటు తెలుగులో మాట్లాడినా మాజీ స్పీకర్ పొల్లాచ్చి జయరామన్ తనవైపు కన్నెత్తి చూడలేదని నగర పాలక శాఖ మంత్రి కేఎన్ నెహ్రూ యెద్దేవా చేశారు. శాసనసభలో గురువారం ఉదయం పొల్లాచ్చి జయరామన్ మాట్లాడుతూ.. పొల్లాచ్చి నగరంలో భూగర్భ డ్రైనేజీ పథకంలో 22వేల ఇళ్ళకు కనెక్షన్లు ఇవ్వాల్సి ఉండగా ఏడువేల ఇళ్ళకు మాత్రమే ఇచ్చారని, తక్కిన ఇళ్ళకు కూడా కనెక్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మంత్రి కేఎన్ నెహ్రూ సమాధానమిస్తూ తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పొల్లాచ్చి జయరామన్ డిప్యూటీ స్పీకర్‌గా తమ వైపు కన్నెత్తి కూడా చూడలేదని, చివరకు ఆయనకు బాగా తెలిసిన తెలుగులో మాట్లాడినా ప్రయోజనం లేదని యెద్దేవా చేయడంతో సభలో అటు పాలకపక్షం, ఇటు ప్రతిపక్ష సభ్యులు గొల్లుమన్నారు. ఆ తర్వాత మంత్రి నెహ్రూ మాట్లాడుతూ పొల్లాచ్చిలో పెండింగ్‌లో ఉన్న 15 వేల మందికి త్వరలోనే భూగర్భ డ్రైనేజీ కనెక్షన్లు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.

### ఎంపీల సంఖ్యతో పాటు రాష్ట్ర హక్కులకు భంగం..
# డీలిమిటేషన్‌పై స్టాలిన్



**చెన్నై-నవభూమి:**కేంద్రం చేపట్టనున్న నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియపై ఆందోళన వ్యక్తం చేస్తున్న తమిళనాడు ప్రభుత్వం అమీతుమీకి సిద్ధమవుతోంది. దీనిపై చర్చించేందుకు ఈనెల 22న పలు రాష్ట్రాల నాయకులతో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఒక వీడియోను ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో విడుదల చేశారు. 2026 జనాభా స్థాయి ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియ మొదలైతే పార్లమెంటులో మన ప్రాతినిధ్యం దెబ్బతింటుందని, ఇది కేవలం ఎంపీల సంఖ్య గురించే మాత్రమే కాదని, అన్ని రాష్ట్ర హక్కుల భంగం గురించని స్టాలిన్ అందులో పేర్కొన్నారు. అందువల్లే దీనిపై తాము తొలిసారి గళం వినిపించినట్టు చెప్పారు. 'ప్రతిపాదిత డీలిమిటేషన్ అనేది భారతదేశ సమాఖ్య వ్యవస్థ పునాదులను కదిలించేస్తుంది. ప్రజాస్వామ్య స్ఫూర్తికి గండికొడుతుంది. ఇది ఉద్దేశపూర్వకంగా కొన్ని రాష్ట్రాలను బలహీనపరిచే ప్రయత్నం. జనాభా వృద్ధిని అరికట్టి జాతీయ ప్రగతికి పాటుపడిన రాష్ట్రాలను దెబ్బతీసే యత్నం" అని స్టాలిన్ అన్నారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజనను తమిళనాడు ప్రభుత్వం తొలుత వ్యతిరేకించిందని, రాష్ట్రంలోని 58 పార్టీలు అన్ని విభేదాలను పక్కనపెట్టి ఒక్కటయ్యాయని చెప్పారు. ఇది ప్రస్తుతం ఒక జాతీయ ఉద్యమంగా మారిందని అన్నారు. దేశ భవిష్యత్తును రూపొందించే ఉద్యమానికి ఇది నాంది అని అన్నారు.

కాగా, పునర్విభజన అంటూ జరిగితే 1971 జనాభా లెక్కల ప్రకారం జరగాలని డీఎంకే మార్చి 5న చెన్నైలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో తీర్మానించింది. అవసరమైన రాజ్యాంగ సవరణలు చేపట్టాలని కేంద్రాన్ని కోరింది. పునర్విజన నష్టాలపై చర్చించేందుకు కలిసి రావాలని ఏడు రాష్ట్రాల సీఎంలకు లేఖలు రాసింది. ఈ నేపథ్యంలో 22న చెన్నైలో జరిగే సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.

## హైకోర్టు జడ్జి ఇంట్లో నోట్ల కట్టలు.. అవాక్కైన ఫైర్ సిబ్బంది.. ఏం జరిగిందంటే



**న్యూఢిల్లీ-నవభూమి:** ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. విషయం తెలిసిన అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పేందుకు న్యాయమూర్తి ఇంటి వద్దకు వెళ్లారు. అయితే మంటాలర్పే సమయంలో ఫైర్ సిబ్బంది ఆ ఇంట్లో కనించిన దృశ్యాలు చూసి షాక్‌కు గురయ్యారు. విషయం తెలిసిన సుప్రీం చీఫ్ జస్టిస్ కూడా తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకీ హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో అగ్నిమాపక సిబ్బంది ఏం చూశారు.. సుప్రీం చీఫ్ జస్టిస్ ఎందుకు ఫైర్ అయ్యారో ఇప్పుడు చూద్దాం.ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ బంగ్లాలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. అయితే మంటలను ఆర్పేందుకు వెళ్లిన ఫైర్ సిబ్బందికి ఆ ఇంట్లో భారీ ఎత్తున డబ్బులు లభ్యమవడంతో ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. అయితే ప్రమాదం జరిగిన సమయంలో జస్టిస్ వర్మ నగరంలో లేరని తెలుస్తోంది. ఆయన కుటుంబసభ్యులే అగ్నిమాపక సిబ్బందికి, పోలీసులకు ఫోన్ చేసి పిలిపించినట్లు తెలుస్తోంది. అగ్నికీలలను ఆర్పేశాక.. అగ్నిమాపక సిబ్బందికి అక్కడ భారీఎత్తున నోట్ల కట్టలు దర్శనమిచ్చాయి. దీంతో ఈ విషయాన్ని వారు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే డబ్బును స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. పట్టుబడిన నగదు మొత్తం లెక్కల్లో చూపని నగదుగా ఐటీ అధికారులు గుర్తించారు.మరోవైపు ఓ హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో ఇంత భారీ ఎత్తున నగదు ప్రత్యక్షమవడం న్యాయవర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది. ఈ ఘటనపై సుప్రీం కోర్టు జస్టిస్ సంజీవ్ కన్నా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం అత్యవసరంగా సమావేశమై యశ్వంత్ వర్మపై చర్యలు తీసుకున్నారు. ఆయన్ను ఢిల్లీ హైకోర్టు నుంచి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసినట్లు తెలుస్తోంది. అయితే న్యాయవ్యవస్థ విశ్వసనీయతను కాపాడేందుకు యశ్వంత్ వర్మను బదిలీ చేస్తే సరిపోదని.. ఆయన రాజీనామా చేయాలని కొందరు కొలీజియం సభ్యులు పట్టుబట్టినట్లు సమాచారం. ఓ న్యాయమూర్తి అయ్యుండి ఆయన ఇంట్లో ఇంతలా నోట్ల కట్టలు లభ్యమవడం చర్చనీయాంశంగా మారింది. ఇంత డబ్బును న్యాయమూర్తి ఎలా సంపాదించాడనే దానిపై ఐటీ అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.చర్యలు ఎలా ఉంటాయి...అలహాబాద్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఏఎన్ వర్మ కుమారుడు అయిన జస్టిస్ యశ్వంత్ వర్మ.. ఢిల్లీ హైకోర్టు కొలీజియంలో సీనియర్ సభ్యులు. 2014లో ఆయన అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనంతరం 2021లో ఢిల్లీ హైకోర్టుకు బదిలీ అయ్యారు వర్మ. కాగా.. ఓ న్యాయమూర్తిపై అవినీతి ఆరోపణలు వస్తే ముందు ఆయన నుంచి వివరణ తీసుకోవడం జరుగుతుంది. ఆపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులతో కూడిన అంతర్గత విచారణ కమిటీని ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీలో న్యాయమూర్తి దోషిగా తేలితే.. ఆయనపై తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.

## మొగుడు పెళ్లాం మధ్యలో గొడవ.. మధ్యలో వెళ్లిన అత్తను..



**బెల్గాం-నవభూమి:**మొగుడు పెళ్లాల మధ్య జరిగే గొడవల్లో తల దూర్చకూడదని పెద్దలు అంటూ ఉంటారు. పెద్దరికం కొద్దీ మధ్యలో పోయి ఏదైనా చెబితే.. అది బ్యాక్ ఫైర్ అవుతుందని వారి ఉద్దేశం. ఒకరకంగా చెప్పాలంటే.. మంచి చేయడానికి పోతే చెడు ఎదురవుతుంది. ఈ రోజు కొట్లాడుకున్న వాళ్లు తర్వాత కలిసిపోతారు. అప్పుడు మధ్యలో వెళ్లిన వాళ్లు ఎర్రిపప్పలు అవుతారు. కొన్ని సార్లు భార్యాభర్తల మధ్య పెద్ద పెద్ద గొడవలు అవుతున్నపుడు.. ఆ చుట్టపక్కల ప్రాంతాల్లోకి కూడా వెళ్లకూడదు. అలా వెళితే ఈ పెద్దామెకు పట్టిన గతే మనకూ పడుతుంది. కొడుకు కోడలు గొడవ పడుతుంటే ఆ పెద్దామె చూల్లేక పోయింది. వారికి సర్ది చెప్పడానికి మధ్యలోకి దూరింది. అదే ఆమె చేసిన తప్పయింది. కోడలు.. అత్త మీద దాడి చేసింది.కోడలి దాడిలో అత్త చావు తప్పి కన్ను లొట్ట పోయింది. తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయింది. ఈ సంఘటన కర్ణాటకలోని బెల్గాం తాలూకాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బెల్గాం తాలూకా మావినకట్టి గ్రామానికి చెందిన నాగరాజు, శిల్పా భార్యా భర్తలు. నాగరాజు తల్లి 80 ఏళ్ల జనవ్వ హుడలి కొడుకుతో కాకుండా వేరే ఇంట్లో కూతురు నందినితో కలిసి ఉంటోంది. నాగరాజు బుధవారం రాత్రి తల్లి ఇంట్లో భోజనం చేయడానికి వెళ్లాడు. ఈ విషయం తెలుసుకున్న శిల్పకు కోపం వచ్చింది. వెంటనే అత్తింటికి పరుగులు తీసింది. అక్కడ భర్తతో గొడవ పెట్టుకుంది. పరిస్థితి ఇద్దరూ కలబడి కొట్టుకునే వరకు వచ్చింది. ఇది చూల్లేకపోయిన జనవ్వ వారిని విడిపించడానికి ప్రయత్నించింది.

అంతే.. శిల్ప అత్తపైకి దూకింది. తీవ్రంగా కొట్టింది. వేలిని కూడా కొరికేసింది. తల్లిని కొడుతుండటంతో నందిని ఆపటానికి వెళ్లింది. నందినిపై కూడా శిల్ప దాడి చేసింది. ఈ దాడిలో నందిని చెవికి గాయం అయింది. గొడవ పెద్దదవుతుండటతో పొరిగిళ్ల వాళ్లు కల్పించుకున్నారు.

గొడవను ఆపి, జనవ్వ, నందినిని దగ్గరలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు వారికి చికిత్స అందించారు. ఆస్పత్రిలో ఉన్నపుడు కూడా జనవ్వ తన కొడుకు గురించే ఆలోచించింది. తన చెయ్యికి గాయం అయిందని, కొడుక్కి తిండిపెట్టలేకపోతున్నాని బాధపడింది. ఇక,ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కుటుంబసభ్యులను, పొరిగిళ్ల వారిని విచారిస్తున్నారు.

## ఢిల్లీ ఓటమి నేపథ్యం.. ఆప్ కీలక నియామకాలు

**న్యూఢిల్లీ-నవభూమి:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిని చవిచూసిన ఆమ్ ఆద్మీ పార్టీ కీలక పదవుల్లో మార్పులు చేర్పులు చేపట్టింది. ఢిల్లీ మాజీ ఎమ్మెల్యే సౌరవ్ భరద్వాజ్‌ను ఢిల్లీ రాష్ట్ర కన్వీనర్‌గా నియమించింది. గోపాల్ రాయ్ స్థానంలో ఆయనకు బాధ్యతలు అప్పగించింది. ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను ఆప్ పంజాబ్ ఇన్‌చార్జిగా నియమించింది. శుక్రవారంనాడు పార్టీ పీఏసీ సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు.%ప్రజావాణి వినిపిస్తాం: సౌరభ్ భదర్వాజ్..ఢిల్లీ ఆప్ అధ్యక్షుడిగా నియమితులైన సౌరభ్ భరద్వాజ్ మాట్లాడుతూ, తమకు ఓటు వేసిన ప్రజల తరఫున, నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, గ్యాస్ సిలిండర్ హామీలతో బీజేపీకి ఓటు వేసిన ప్రజల తరఫున వారి హక్కులు కాపాండేందుకు తమ గళం వినిపిస్తామని చెప్పారు. ఢిల్లీలో పార్టీని బలోపేతం చేస్తామన్నారు. బీజేపీ ఇచ్చిన వాగ్దానాలకు బడ్జెట్‌లో కేటాయింపులు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.కాగా, ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన సౌరభ్ భరద్వాజ్‌కు ఆప్ ఎమ్మెల్యే, అసెంబ్లీలో ప్రతిపక్ష నేత అతిషి అభినందనలు తెలిపారు. పార్టీ పొలిటికల్ అఫైర్స్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను ఆప్ తీసుకున్నట్టు ఆప్ ఎంపీ సందీప్ పాఠక్ చెప్పారు. గుజరాత్, గోవా, పంజాబ్, ఛత్తీస్‌గఢ్‌కు ఇన్‌చార్జులను నియమించారని, పార్టీ ఢిల్లీ విభాగం అధ్యక్షుడిగా భరద్వాజ్, పార్టీ జమ్మూకశ్మీర్ విభాగం చీఫ్‌గా మహరాజ్ మాలిక్‌లను నియమించినట్టు చెప్పారు.కొత్త నియామకాలివే..గుజరాత్ ఇన్‌చార్జిగా గోపాల్ రాయ్, కో-ఇన్‌చార్జిగా దుర్గేష్ పాఠక్‌కు ఆప్ అధిష్ఠానం నియమించింది. గోవా ఇన్‌చార్జిగా పంకజ్ గుప్తా వ్యవహరిస్తారు. పంజాబ్ ఇన్‌చార్జిగా మనీష్ సిసోడియా, కో-ఇన్‌చార్జిగా సత్యేంద్ర జైన్ నియమితులయ్యారు.

## ఎమ్మెల్యే దురుసు ప్రవర్తన.. సీఎం ఆగ్రహం

**చెన్నై- నవభూమి:** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో దురుసుగా ప్రవర్తించిన తమిళగ వాల్వురుమై కట్చి అధ్యక్షుడు, ఎమ్మెల్యే వేల్ మురుగన్‌పై సీఎం స్టాలిన్( ఆగ్రహం వ్యక్తం చేశారు. వేల్‌మురుగన్ ఈ బడ్జెట్ సమావేశాల్లో తన నియోజకవర్గానికి సంబంధంలేని అంశాలను కూడా ప్రస్తావించడం సరికాదని ముఖ్యమంత్రి మందలించారు. రాష్ట్రప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లపై నాలుగో రోజైన గురువారం కూడా చర్చ జరిగింది. ఇందులో పాల్గొన్న సభ్యులు తమ నియోజకవర్గాల్లో తిష్టవేసిన సమస్యల గురించి ప్రస్థావించగా, సంబంధిత శాఖల మంత్రులు సమాధానం చెప్పారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్ | శనివారం | 22 । మార్చి । 2025

# పవన్ కళ్యాణ్ సినిమా చేయాలని కోరుకూడదు.. నిర్మాత కీలక వ్యాఖ్యలు



టాలీవుడ్ హీరో పవన్ కళ్యాణ్ సినిమాలలో ఉన్నప్పుడు కూడా ప్రజల కోసం ఎంతో కొంత చేయాలని తపన పడ్డాడు. రాజకీయాలలోకి వచ్చిన పదేళ్ల తర్వాత అఖండ మెజారిటీతో గెలిచి ఉప ముఖ్యమంత్రి అయ్యారు. ఎన్నికల ముందు ఓవైపు సినిమా షూటింగులు, మరోవైపు రాజకీయాలతో బిజీ బిజీగా గడిపిన పవన్ ఇప్పుడు సినిమాలు చేసే పరిస్థితి లేదు. ప్రభుత్వ కార్యక్రమాలతోనే బిజీగా ఉన్నారు. అయితే ముందు కమిటైన సినిమాలని పూర్తి చేసేందుకు చాలా కష్టపడుతున్నాడు. ఒప్పుకున్న సినిమాలు పూర్తి చేస్తారా లేదా అనే సందేహం కూడా ఉంది. అయితే ఆయన రానున్న రోజులలో సినిమాలు చేస్తారా, లేదా అనే దానిపై అందరిలో అనేక అనుమానాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పవన్ కెరీర్ పై నిర్మాత నాగవంశీ ఇంట్రెస్టింగ్ కామెంట్లు చేశారు. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ నిర్మించిన తాజా చిత్రం 'మ్యాడ్ స్క్వేర్ మార్చి 28న రిలీజ్ కాబోతున్ననేపథ్యంలో ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే నాగవంశీతో చిత్ర యూనిట్ ఓ ఇంటర్వ్యూ నిర్వహించింది. ఈ సందర్భంగా సితార బ్యానర్ లో 50వ సినిమా పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీఆర్ లలో ఎవరితో చేస్తారని వంశీని హీరో సంగీత్ శోభన్ ప్రశ్నించడంతో దానికి నాగ వంశీ ఆసక్తికర సమాధానం చెప్పారు. పవన్ ఈ రాష్ట్రానికి దేశానికి ఏం చేస్తాడనేది కోరుకోవాలి కానీ, సినిమా చేయాలని కోరుకోకూడదని అన్నారు.



# సితారతో మహేష్.. అన్నా చెల్లిలా..



గత కొంతకాలంగా సూపర్‌స్టార్ మహేష్ బాబు కెరీర్ అదిరిపోయే ట్రాక్ లో వెళుతోంది. సినిమా ప్రాజెక్ట్స్ విషయమై ఎప్పటికప్పుడు తన స్థాయిని పెంచుకుంటూనే ఉన్న మహేష్, ప్రస్తుతం దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం SSMB29తో బిజీగా ఉన్నాడు. ఇప్పటికే ఒడిశాలో జరిగిన భారీ యాక్షన్ షెడ్యూల్‌ను పూర్తి చేసుకొని, తదుపరి షెడ్యూల్‌కు సిద్ధమవుతున్నారు. ఈ సినిమా గురించి ఒక్క చిన్న అప్డేట్ వచ్చినా, అభిమానుల్లో పండుగ వాతావరణమే. కానీ జక్కన్న మాత్రం అప్డేట్స్ విషయంలో సస్పెన్స్ క్రియేట్ చేస్తున్నాడు. ఈ ప్రాజెక్ట్ పాన్ వరల్డ్ స్థాయిలో తెరకెక్కుతుండటంతో, ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రేక్షకులే కాదు, హాలీవుడ్ వర్గాలు కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. RRRతో హాలీవుడ్ దిగ్గజాలను కూడా ఎట్రాక్ట్ చేసిన జక్కన్న ఈసారి మరింత బలంగా షేక్ చేసే అవకాశం ఉంది. కథ నేరుగా అమెజాన్ అడవుల్లో జరగే అడ్వెంచర్ నేపథ్యంలో సాగనుంది. ఇందులో మహేష్ సాహసయాత్రికుడిగా, ప్రియాంక చోప్రా కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇక మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాతో కీలక పాత్రలో తెలుగు ప్రేక్షకులకు మరోసారి కనెక్ట్ అవుతున్నారు. బడ్జెట్ పరంగా ఈ సినిమా ఇప్పటికే ఇండియన్ సినిమా రికార్డులను బద్దలు కొడుతోంది. ఇక ఈ మధ్యలో విడుదలైన ఓ అడ్వర్టైజ్‌మెంట్ వీడియో అభిమానులను ఆశ్చర్యపరిచింది. ఓ ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ కోసం మహేష్ బాబు తన కుమార్తె సితారతో కలిసి తొలిసారి స్క్రీన్ షేర్ చేశారు. మరోసారి అన్న కోసం రానున్న ఎన్టీఆర్ తండ్రి కూతుళ్ల మధ్య ఉన్న క్యూట్ ఎమోషన్ ఆ వీడియోలో స్పష్టంగా కనిపించింది. ట్రెండ్స్ కు సంబంధించిన యాడ్ లో సితార తన నాన్నతో అల్లరిగా క్యూట్ గా హైలెట్ అయ్యింది. ఆయనపై క్యూట్ గా పైచేయి సాధించడం అభిమానులను ఆకట్టుకుంది. మహేష్ స్టైల్, సితార చక్కనైన లుక్స్.. చూసిన ప్రతి ఒక్కరినీ ఫిదా అయ్యేలా చేశాయి. సోషల్ మీడియాలో "తండ్రి కూతుళ్ళలాగా లేరు.. అన్నా, చెల్లెలి తరహాలో ఉన్నారు" అనే కామెంట్ల వర్షం కురుస్తోంది. మహేష్ బాబు ఫ్యామిలీ ఎప్పుడూ పబ్లిక్ అపియర్‌న్సుల్లో మినిమల్‌గా కనిపించేది. కానీ సితార మాత్రం సోషల్ మీడియాలో తనేంటో నిరూపించుకుంటోంది. యూట్యూబ్‌లో డాన్స్ వీడియోలు, బ్రాండ్ షూట్లు, ఇన్‌స్టాలో రీల్స్ ద్వారా ఇప్పటికే స్టార్డమ్ తెచ్చుకుంది. ఇప్పుడు తన తండ్రితో కలిసి స్క్రీన్‌పై మెరిసిన ఈ అడ్వర్టైజ్‌మెంట్ ఆమెకు మరో మెరుగైన గుర్తింపును తీసుకురానుంది. మహేష్ అభిమానులు అయితే సితారను "ఫ్యూచర్ స్టార్"గా ఇప్పుడే హైలెట్ చేస్తున్నారు. ఇకపోతే, %యూవీదీ%29 షూటింగ్ సమయాల్లో మధ్య మధ్యలో ఇలాంటి బ్రాండ్ షూట్‌లకు టైమ్ కేటాయిస్తున్న మహేష్ సినిమా పైన ప్రభావం చూపకుండా, తన ప్రమోషనల్ కమిట్‌మెంట్స్‌ను కూడా పూర్తి చేస్తున్నాడు. ఈ ఏడాది చివర్లో లేదా వచ్చే ఏడాది ప్రారంభంలో SSMB29 నుంచి టీజర్ వచ్చేందుకు అవకాశాలున్నాయి.



# హిట్ ప్రాంచైజీలో ప్లాప్ బ్యూటీ అయితే ఒప్పుకోం!



బాలీవుడ్ బ్లాక్ బస్టర్ రేస్ ప్రాంచైజీ నుంచి 'రేస్-4' రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయి. సైఫ్ అలీఖాన్, సిద్దార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రలకు దాదాపు ఖాయమైంది. ఇక హీరోయిన్ గా మెయిన్ లీడ్‌కు రకుల్ ప్రీత్ సింగ్‌ను కూడా ఖరారు చేసినట్లు వార్త లొస్తున్నాయి. అయితే ఈ ప్రచారం సోషల్ మీడియాలో పెద్ద దుమారాన్నే రేపుతుంది. హిట్ ప్రాంచైజీకి ప్లాప్ బ్యూటీ దేని కంటూ రేస్ అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొత్త పరిశ్రమ కావాలి.. నంది అవార్డుల్ని పునరుద్ధరించాలి! రేస్ రెండు భాగాల్లో నటించిన హీరోయిన్లు దీపికా పదుకొణే, కత్రినా కైఫ్ , డైసీ షా , జాక్వెలిన్ కంటే రకుల్ ఉత్తమమా అంటూ అభిప్రాయ పడుతున్నారు. రకుల్ స్థానంలో కృతిసనన్ తీసుకుంటే బాగుంటుందంటున్నారు. హీరోయిన్ విషయంలో మేకర్స్ నిర్ణయాన్ని మార్చుకుని ఫాంలో ఉన్న బ్యూటీలను పరిశీలించాలని రిక్వెస్ట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కియారా అద్వాణీ, అలియాభట్ లాంటి భామల పేర్లు కూడా సజెస్ట్ చేస్తున్నారు. సైఫ్ అలీఖాన్, అనిల్ కపూర్ లాంటి స్టార్ నటుల మధ్య ఆ రేంజ్ ఉన్న భామలైతేనే బాగుంటుందని నెటిజనుల అభిప్రాయంగా తెలుస్తుంది. మరి ఈ విషయంలో మేకర్స్ పునరాలోచిస్తారా? లేదా? అన్నది చూడాలి. ఇప్పటికే ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న రమేష్ తౌరానీ ప్రాజెక్ట్ కి సంబంధించిన కొన్ని విషయాలు కూడా పంచుకున్నారు. సైఫ్ అలీఖాన్ ఎంట్రీ పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసారు. రెండు భాగాల్ని మించి 'రేస్ -4'ని మరింత ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తున్నట్లు వెల్లడించారు. అయితే ఈ ప్రాజెక్ట్ ని టేకప్ చేస్తున్న దర్శకుడి వివరాలు మాత్రం గోప్యంగా ఉంచారు. దర్శకుడు ఎవరు? అన్నది ఇంకా ఎక్కడా ఎలాంటి లీక్ ఇవ్వలేదు. కానీ ఈ ఏడాది మాత్రం రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని సన్నాహాలు చేస్తున్నారు.

# బాబోయ్ కియారా... ఆలియా కంటే ఎక్కువ!



సౌత్ హీరోయిన్స్ పారితోషికంతో పోల్చితే నార్త్ హీరోయిన్స్ ముఖ్యంగా బాలీవుడ్ సినిమాల హీరోయిన్స్ పారితోషికం చాలా ఎక్కువగా ఉంటుంది. గత దశాబ్ద కాలంగా బాలీవుడ్ హీరోయిన్స్ పారితోషికం భారీగా పెరుగుతూనే వస్తోంది. సౌత్‌లో హీరోల పారితోషికం వందల కోట్లు ఉంటుంది. కానీ హీరోయిన్స్ పారితోషికం రూ.5 కోట్లు ఉంటే చాలా పెద్ద విషయం అన్నట్లు ఉండేది. కానీ ఇప్పుడు సౌత్ ఇండస్ట్రీలో ఉత్తరాది ముద్దుగుమ్మలు నటిస్తున్న కారణంగా వారికి భారీ పారితోషికం ఇవ్వాల్సి వస్తుంది. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలో ఆలియా భట్ చిన్న పాత్రలో నటించినప్పటికీ ఏకంగా రూ.9 కోట్ల పారితోషికంతో పాటు, ఇతర అలవెన్స్‌లు అన్ని కలిపి మరో కోటి రూపాయలు ఇచ్చారని టాక్. ఇప్పటి వరకు సౌత్‌లో ఆలియా పారితోషికం గురించి చర్చ జరుగుతూ ఉండేది. ఇక మీదట కియారా అద్వానీ పారితోషికం గురించి చర్చ జరగనుంది. బాలీవుడ్ ముద్దుగుమ్మ కియారా అద్వానీ హిందీ సినిమాలతో పాటు వరుసగా సౌత్ సినిమాలను చేస్తుంది. ఇటీవల రామ్ చరణ్‌తో కలిసి శంకర్ దర్శకత్వంలో రూపొందిన గేమ్ ఛేంజర్ సినిమాతో కియారా అద్వానీ వచ్చిన విషయం తెల్సిందే. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడింది. గేమ్ ఛేంజర్ సినిమాలో నటించేందుకు గాను కియారా అద్వానీ దాదాపుగా రూ.5 కోట్ల పారితోషికం తీసుకుంది అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్. అంతకు ముందు టాలీవుడ్‌లో కియారా అద్వానీ భరత్ అనే నేను, వినయ విధేయ రామ సినిమాల్లో నటించిన విషయం తెల్సిందే. ఆ సినిమాలకు భారీ పారితోషికం అందుకుంది. ఇప్పుడు కన్నడ మూవీ టాక్సిక్‌లో యశ్‌కి జోడీగా నటిస్తుంది. గోవా డ్రగ్స్ మాఫియా నేపథ్యంలో పాన్ వరల్డ్ మూవీగా రూపొందుతున్న యశ్ 'టాక్సిక్' మూవీలో కియారా అద్వానీ నటిస్తోంది. గీతు మోహన్ దాస్ దర్శకత్వంలో కేవిన్ ప్రొడక్షన్స్‌తో కలిసి యశ్ నిర్మిస్తున్న ఈ సినిమాలో నటి న్తున్నం దుకు గాను కియారా అద్వానీ ఏకంగా రూ.15 కోట్ల పారితోషికం అందుకుంటున్నట్లు సమాచారం అందుతోంది. సౌత్ సినిమాల్లో నటించిన హీరోయిన్ ఈ స్థాయి పారితోషికం అందుకోవడం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. టాక్సిక్ సినిమాలో కియారా అద్వానీ పాత్రకు ఉన్న ప్రాముఖ్యతతో పాటు, ఆమె ఎక్కువ డేట్లు ఇవ్వాల్సి ఉన్న కారణంగా నిర్మాతలు ఆ స్థాయి పారితోషికం ఇచ్చేందుకు ఓకే చెప్పి ఉంటారు అనేది కన్నడ సినీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్. ఇటీవల కన్నడ మీడియా వర్గాల్లో కియారా అద్వానీ రెమ్యూనరేషన్ గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. మరోసారి అన్న కోసం రానున్న ఎన్టీఆర్ టాక్సిక్ సినిమాతో పాటు కియారా అద్వానీ బాలీవుడ్ 'వార్ 2' సినిమాలోనూ నటిస్తున్న విషయం తెల్సిందే. ఈ ఏడాదిలోనే ఈ రెండు భారీ చిత్రాలతో కియారా అద్వానీ రాబోతుంది. గత ఏడాదిలో కియారా అద్వానీ గర్భవతి కావడంతో కొన్ని నెలల పాటు విశ్రాంతి తీసుకుంది. గత నెలలో కియారా అద్వానీ తన మొదటి బేబీకి జన్మనిచ్చింది. అతి త్వరలోనే కియారా అద్వానీ కెమెరా ముందుకు రానుంది. ఇప్పటికే కమిట్ అయి మధ్యలో ఉన్న సినిమాల షూటింగ్‌ను పూర్తి చేయడం కోసం ఏప్రిల్ లేదా మే నెలలో షూటింగ్స్‌కు హాజరు అయ్యేందుకు కియారా అద్వానీ నిర్మాతలకు ఓకే చెప్పిందని సమాచారం అందుతోంది. టాక్సిక్ సినిమా షూటింగ్‌లో కియారా అద్వానీ పాల్గొనాల్సి ఉంది. త్వరలోనే ఆమె కాంబో సీన్స్‌ను చిత్రీకరించేందుకు గాను దర్శకురాలు గీతూ మోహన్ దాస్ వెయిట్ చేస్తున్నారు. టాక్సిక్ సినిమా హిట్ అయితే కియారా అద్వానీ పారితోషికం మరింత పెరిగిన ఆశ్చర్యం లేదు.

# సిటాడెల్ హనీ బన్నీ కోసం సమంతకు అవార్డ్





సమంత ఓవైపు మయోసైటిస్ కి చికిత్స పొందుతూనే, సిటాడెల్ సిరీస్ లో నటించిన సంగతి తెలిసిందే. సిటాడెల్- హనీ బన్నీలో క్లిష్టమైన స్టంట్స్ తో అదరగొట్టేసింది. అయితే ఈ శ్రమ వృధా పోలేదు. సామ్ నటన, యాక్షన్ సీన్స్ కి ప్రజల నుంచి అద్భుత స్పందన వచ్చింది. మాతృకలో ప్రియాంక చోప్రా నటన కంటే, భారతీయ వెర్షన్ రీమేక్ లో సమంత నటనకు ఎక్కువ గుర్తింపు దక్కింది. ఇప్పుడు సిటాడెల్: హనీ బన్నీలో తన నటనకు సమంత రూత్ ప్రభు ఉత్తమ నటిగా ఓటీటీ అవార్డును గెలుచుకుంది. రాజ్ డికె దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో వరుణ్ ధావన్ కూడా ప్రధాన పాత్రలో నటించిన సంగతి తెలిసిందే. న్యూస్18 షోషా రీల్ అవార్డ్స్ 2025 ఉత్సవాల్లో పాల్గొన్న సమంత ఆనందానికి అవధుల్లేవ్. అవార్డ్ అందుకున్న సమంత కళ్లలో మెరుపులు కనిపించాయి. తన హార్డ్ వర్క్ కి తగిన గుర్తింపు లభించిందనే ఆనందం తన కళ్లలో కనిపించింది. హీరామండి లో నటించిన మనీషా కొయిరాలా, సోనాక్షి సిన్హా, అదితీరావ్ కూడా ఉత్తమ నటి అవార్డ్ కోసం పోటీపడ్డారు. కానీ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డ్ సమంతను వరించింది. కిల్లర్ సూప్‌లో నటనకు గాను కొంకణా సేన్ శర్మ కూడా నామినేషన్లలో ఉన్నారు. ప్రైమ్ వీడియో సిరీస్ భారతీయ వెర్షన్ అయిన -సిటాడెల్: హనీ బన్నీ- సమంతను పవర్ ఫుల్ యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో ఆవిష్కరించింది. వెబ్ సిరీస్ లో సామ్ ప్రమాదకరమైన, రహస్య మిషన్‌లో ఏజెంట్‌గా నటించింది. ఆమె భర్తగా వరుణ్ ధావన్ నటించాడు. ఈ ఏడాదంతా సమంత బిజీగా ఉంది. ప్రస్తుతం నిర్మాతగా మా ఇంటి బంగారం చిత్రీకరణపైనా సామ్ దృష్టి సారించింది. రాజ్ - డికే నిర్మిస్తున్న రక్త్ బ్రహ్మాండ్‌లోను కీలక పాత్రలో నటిస్తోంది. సినిమా , డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ రెండింటిలోనూ షోషా రీల్ అవార్డ్స్ ని అందిస్తున్న సంగతి తెలిసిందే.

# ఐపీఎల్‌లో తిరుగులేని రికార్డులు.. ఆరో టైటిల్‌పై గురి



**న్యూఢిల్లీ-నవభూమి:** శనివారం నుంచి ప్రారంభం కాబోయే ఐపీఎల్‌లో ఇది 18వ సీజన్. గడిచిన 17 సీజన్లలో తాము ఆడిన 15 సీజన్ల (2016, 2017లో రెండేండ్లు నిషేధం)లో ఐదు ట్రోఫీలు గెలవడం ఒకెత్తు అయితే ఈ టోర్నీలో ఏకంగా పదిసార్లు ఫైనల్ ఆడిన జట్టు ఏదైనా ఉందా? అంటే అది చెన్నై సూపర్ కింగ్స్ మాత్రమే. 2010, 2011, 2018, 2021, 2023లో టైటిళ్లు సాధించిన సీఎస్‌కే.. 2008, 2012, 2013, 2015, 2019లో రన్నరప్‌గా నిలిచింది. ఆడిన 15 సీజన్లలో 2020, 2022, 2024లో మినహాయిస్తే ఆ జట్టు ప్లేఆఫ్స్‌కు వెళ్లకుండా సీజన్‌ను ముగించలేదంటే ఆ జట్టు ఎంత నిలకడగా ఆడుతుందో అర్థం చేసుకోవచ్చు. భారత జట్టుకు మూడు ఐసీసీ ట్రోఫీలు అందించిన దిగ్గజ సారథి మహేంద్రసింగ్ ధోనీ సారథ్యంలో టోర్నీలోనే అత్యంత విజయవంతమైన జట్టుగా రికార్డులకెక్కిన చెన్నై.. గత సీజన్‌లో కొత్త సారథి రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీలో విఫలమైంది. నిరుటి సీజన్‌లో విఫలమైనప్పటికీ 2025లో మాత్రం సత్తా చాటి ఆరో టైటిల్‌ను దక్కించుకోవాలని సీఎస్‌కే పట్టుదలతో ఉంది. ఈ సీజన్‌లో మరే జట్టుకూ లేని పటిష్టమైన బ్యాటింగ్ లైనప్ మాత్రమే గాక ఉన్నవారిలో అధికంగా ఆల్‌రౌండర్లు ఉండటం చెన్నై సొంతం. రచిన్ రవీంద్ర, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, డెవాన్ కాన్వేకు రాహుల్ త్రిపాఠి జతకలవడం ఆ జట్టు బ్యాటింగ్ బలాన్ని మరింత పెంచింది. మిడిలార్డర్‌లో సిక్సర్ల వీరుడు శివమ్ దూబే, పేస్ ఆల్‌రౌండర్ సామ్ కరన్‌తో పాటు ఫినిషర్లుగా ధోనీ, జడ్డూ ఉండనే ఉన్నారు. దీపక్ హుడా, విజయ్ శంకర్ వంటి నాణ్యమైన ఆల్‌రౌండర్లతో చెన్నై బెంచ్ బలంగా ఉంది. చాలాకాలం తర్వాత అశ్విన్ కూడా సీఎస్‌కేతో చేరడంతో ఆ జట్టు బలం మరింత పెరిగింది. బంతి గింగిరాలు తిరిగే చిదంబరం స్టేడియంలో అశ్విన్‌ను ఎదుర్కోవడం ప్రత్యర్థులకు శక్తికి మించిన పనే. అశ్విన్‌కు అండగా 20 ఏండ్ల అఫ్గాన్ స్పిన్నర్ నూర్ అహ్మద్ మిడిల్ ఓవర్లలో చెన్నైకి కీలకం కానున్నాడు. జెమీ ఓవర్టన్, ఖలీల్ అహ్మద్, మతీశ పతిరాన, ముకేశ్ చౌదరి వంటి పేసర్లతో చెన్నై పేస్ విభాగం సైతం సమతుల్యంగానే ఉంది.

# సచిన్‌తో కలిసి వడాపావ్ తిన్న బిల్‌గేట్స్..



**న్యూఢిల్లీ-నవభూమి:** మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ భారత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పలువురు కేంద్ర మంత్రులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలిశారు. తాజాగా మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తో బిల్‌గేట్స్ భేటీ అయ్యారు. ఈ సందర్భం గా ముంబై ఫేమస్ స్నాన్ వడాపావ్ ను ఎంజాయ్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోను బిల్‌గేట్స్ ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. 'పని చేయడానికి ముందు ఓ స్నాక్ బ్రేక్' అంటూ వీడియోకి క్యాప్షన్ ఇచ్చారు. ఈ వీడియోలో సచిన్, బిల్‌గేట్స్ ఇద్దరూ ఓ బెంచ్‌పై కూర్చొని వడాపావ్‌ను ఎంజాయ్‌చేస్తూ కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇది చూసిన అభిమానులు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం ఆ వీడియోపై మీరూ ఓ లుక్కేయండి.

# ఐవోసీ చీఫ్‌గా క్రిస్టీ.. తొలి మహిళా అధ్యక్షురాలిగా రికార్డు



**న్యూఢిల్లీ-నవభూమి:** కోస్టా నవారీనో(గ్రీస్): అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐవోసీ) కొత్త శకం ఆరంభం కాబోతున్నది. జింబాబ్వేకు చెందిన రెండు సార్లు ఒలింపిక్స్ స్వర్ణ విజేత క్రిస్టీ కోవెంట్రీ ఐవోసీ నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైంది. గురువారం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో క్రిస్టీ విజయానికి అవసరమైన 49 ఓట్లు దక్కించుకుని విజేతగా నిలిచింది. దీంతో 131 ఏండ్ల సుదీర్ఘ చరిత్ర కల్గిన ఐవోసీలో తొలి మహిళా అధ్యక్షురాలిగా క్రిస్టీ కోవెంట్రీ అరుదైన ఘనత సొంతం చేసుకుంది. మొత్తం 97 మంది ఐవోసీ సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనగా, జువాన్ అంటానియో సమరంచ్‌కు 28 ఓట్లు, సెబాస్టియన్ కో 8 ఓట్లతో రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. 12 ఏండ్ల పాటు ఐవోసీ బాస్‌గా వ్యవహరించిన థామస్ బాచ్ స్థానంలో క్రిస్టీ కోవెంట్రీ బాధ్యతలు స్వీకరించనుంది. లాస్‌ఎంజిల్(2028) ఒలింపిక్స్ నిర్వహణతో పాటు 2036 ఒలింపిక్స్ ఆతిథ్య హక్కుల కోసం భారత్, మిడిల్‌ఈస్ట్ పోటీపడుతున్న నేపథ్యంలో క్రిస్టీ కీలక సవాళ్లు ఎదుర్కొనే అవకాశముంది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**